22 . 01. 2026

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

గురువారం | రంగారెడ్డి, నల్లగొండ
సంపుటి :07 సంచిక : 228 , పేజీలు : 12 వెల:రూ.5/-
SRI SHANTHI PUBLICATIONS PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక
www.velthuru.com
velthuru Newspaper

## మున్సిపల్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేయాలి

- ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరికలు



# దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు





- వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో సిఎం రేవంత్ ప్రతిపాదన
- వివిధ సంస్థలతో చర్చలు..ఎంవోయూలు
- వేయికోట్ల పెట్టుబడులకు సర్గడ్ సంస్థతో ఎంవోయు
- హైదరాబాద్‌లో రీసెర్చ్ సంస్థ ఏర్పాటుకు బ్లైజ్ అంగీకారం
- రష్మీ గ్రూప్ 12500 కోట్లతో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు

**హైదరాబాద్, జనవరి21 వెలుతురు:**
వరల్డ్ ఎనమిక్ ఫోరం ఫాలోఅప్ సదస్సును ఏటా నిర్వహించాలని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ప్రతిపాదించారు. దావోస్‌లో జరుగుతున్న సదస్సులో ఆయన ఈ అంశాన్ని ప్రస్తావించారు. ప్రతి సంవత్సరం జులైలో హైదరాబాద్‌లో దీన్ని నిర్వహించాలని కోరారు. సీఎం ప్రతిపాదనకు గ్లోబల్ బిజినెస్ లీడర్లు, పాలసీ నిర్ణేతలు మద్దతు తెలిపారు. ఇదిలావుంటే వివిధ కంపెనీల ప్రతినిధులతో భేటీ అయిన సిఎం రేవంత్ పలు రంగాల్లో పెట్టుబడులకు సంబంధించి ఒప్పందాలు కుదుర్చుకున్నారు. స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ 2026 సదస్సు సందర్భంగా అమెరికాకు చెందిన సర్గడ్ సంస్థతో తెలంగాణ ప్రభుత్వం కీలక అవగా హన ఒప్పందం కుదుర్చుకుంది. ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం రేవంత్ రెడ్డితో ఆ సంస్థ సీఈఓ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణలో



మెయింటెనెన్స్, రిపేర్ అండ్ ఓవర్‌హాల్ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు ఆ సంస్థ ముందుకు వచ్చింది. రాబోయే 3 నుంచి 5 సంవత్సరాల్లో రూ. 1,000 కోట్ల పెట్టుబడులకు రాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఎమ్ఆర్ఓ కేంద్రాన్ని వరంగల్ లేదా ఆదిలాబాద్‌లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి.

## టాటా ఛైర్మన్‌తో సిఎం రేవంత్ భేటీ

స్టేడియా అభివృద్ధికి సహకరించాలని వినతి

తెలంగాణలో ఏబీ ఇన్‌బెవ్ యూనిట్ విస్తరణకు సిద్ధం




దీంతో రాష్ట్రం.. విమానయాన, ఏరోస్పేస్ రంగాల్లో మరింత బలోపేతమయ్యే అవకాశం ఉంది. అలాగే.. కాలిఫోర్నియా కేంద్రంగా ఉన్న బ్లైజ్ కంపెనీతో మరో ఎంవోయూ కుదిరింది. వరల్డ్ ఎకనమిక్

## హైదరాబాద్‌లో తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

సిఎం రేవంత్‌తో లోరియల్ సంస్థసిఇవో భేటీ




ఫోరమ్ వేదికపై సీఎం రేవంత్ రెడ్డితో సీఈఓ దినాకర్ మునగాలా సమావేశమయ్యారు. హెల్త్‌కేర్, మాన్యుఫ్యాక్చరింగ్, ఎఐ ఎనర్జీ రంగాల్లో పైలట్ ప్రాజెక్టులపై చర్చలు జరిగాయి. తక్కువ విద్యుత్ వినియోగంతో ఎఐహార్డ్‌వేర్, ఫుల్-స్టాక్ సాఫ్ట్‌వేర్ అభివృద్ధిలో బ్లైజ్ సంస్థ అగ్రగామి. ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో రీసెర్చ్ అండ్ డెవెలప్మెంట్ సెంటర్ విస్తరణకు బ్లైజ్ నిర్ణయం



## నాకేదైనా జరిగితే .. ఇరాన్ ఔట్

అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు

**వాషింగ్టన్,జనవరి21 వెలుతురు:**
ఇరాన్‌ను ఉద్దేశించి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన వ్యాఖ్యలు చేశారు.



## తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

అన్ని వర్గాల సంక్షేమమే మా లక్ష్యం

డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క

**జగిత్యాల జనవరి21 వెలుతురు:**
తెలంగాణ రాష్ట్రంలో విద్య, వైద్యం,అన్ని వర్గాల సంక్షేమంతో పాటుగా అన్ని వర్గాల అభివృద్ధికి మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు వెల్లడించారు. జగిత్యాల జిల్లాలోని పుణ్యక్షేత్రమైన ధర్మపురి నియోజకవర్గ కేంద్రంలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లతో కలిసి శ్రీకారం చుట్టారు. వీరితో పాటు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,ట్రైకార్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ లు బెల్లయ్య నాయక్, తిరుపతి జగిత్యాల, పెద్దపల్లి, రామగుండం, ఎమ్మెల్యే లు సంజయ్ కుమార్, విజయ రమణ రావు, మక్కాన్ సింగ్ ఠాగూర్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, టి.ఎస్.ఎన్.పి.సి.డి. ఎల్, సి.ఎం.డి వరుణ్ రెడ్డి,

## సింగరేణిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం

కవిత ప్రశ్నలకు సమాధానం చెప్పండి: పొన్నం



## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా

- నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగరేస్తాం
- టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్



**నిజామాబాద్,జనవరి21 వెలుతురు:**
శ్రీరాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడే దమ్ము బీజేపీకి ఉందా అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు. నిజామాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో

# మున్సిపల్ ఎన్నికలకు మేం సిద్ధం



- స్థానిక సమస్యల ఆధారంగానే ప్రజల తీర్పు
- కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తేయడం ఖాయం
- మీడియాతో బిఆర్ఎస్ నేత కెటిఆర్

**హైదరాబాద్,జనవరి21 వెలుతురు:**
మున్సిపల్ ఎన్నికలకు బీఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌కు ఓటేస్తే జిల్లాలు ఎత్తివేయటం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. స్థానిక సమస్యల ఆధారంగానే మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేస్తారని.. ఫార్ములా ఈ, ఫోన్ ట్యాపింగ్ జరిగినట్లు ఆధారాలు చూపలేకపోయారని అన్నారు. ఫార్ములా ఈ కేసులో దోషులుగా చెప్తోన్న గ్రీన్ కోతో దావోస్‌లో రేవంత్ చర్చలు జరుపుతున్నారని అన్నారు . మున్సిపల్ ఎన్నికల్లో కేసీఆర్, నేను ప్రచారం చేసేదేమీ ఉండదని.. సర్పంచ్ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ప్రచారం చేసినా కాంగ్రెస్ సాధించింది ఏమీ లేదని అన్నారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్‌చాట్‌లో కేటీఆర్ మాట్లాడుతూ.. పంచాయతీ ఎన్నికల్లో 40 శాతం సర్పంచులను గెలిచామని.. మున్సిపల్ ఎన్నికల్లో కూడా మెజారిటీ సీట్లు గెలుస్తామని కేటీఆర్ ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత జీహెచ్ఎంసీ ఎన్నికలు జరుగుతాయి. జిల్లా పరిషత్ ఎన్నికలు పెట్టే

# రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి



- బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం
- అన్ని రకాలుగా సింగరేణి విధ్వంసం
- ప్రభుత్వం కోరితే సిబిఐ విచారణకు సిద్ధం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**న్యూఢిల్లీ,జనవరి21 వెలుతురు:**
సింగరేణిని రాజకీయ ప్రయోగశాలగా మార్చారని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్, ఇప్పుడు కాంగ్రెస్ విధ్వంసం చేస్తున్నాయని ÷ర అయ్యారు. నైనీ కోలి విషయంలో కేంద్రం సహకారం అందిస్తోందన్నారు. ఢిల్లీలో కిషన్ రెడ్డి మాట్లాడుతూ 'సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశారు. బీఆర్ఎస్ ఎలా పనిచేసిందో కాంగ్రెస్ అలానే పనిచేస్తుందన్నారు. దేశ బొగ్గు ఉత్పత్తిలో సింగరేణి కీలకపాత్ర పోషిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. అయితే, తెలంగాణ వచ్చాక సింగరేణికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెప్పారు. సింగరేణి విషయంలో వివాదం నెలకొన్న నేపథ్యంలో ఆయన మీడియాతో

## మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

- ఎవరు కోరినా మద్దతు ఇస్తాం
- ఫోన్ ట్యాపింగ్ తుదిదశకు చేరుతుందన్న నమ్మకం లేదు
- మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,జనవరి21 వెలుతురు:**
జాగృతి ఇంకా పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా మారలేదని.. అందుకే ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత స్పష్టం చేశారు. త్వరలో

# అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

- కూటమి పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి
- వైకాపా ఉండగా రోజుకో బటన్ నొక్కే వాడిని
- ఇక ఏడాదిన్నర తరవాత పాదయాత్రతో ప్రజల్లో ఉంటా
- ఎప్పుడు ఎన్నికలు జరిగినా కూటమికి పరాభవం తప్పదు
- ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో భేటీలో జగన్ వెల్లడి



**అమరావతి,జనవరి21( వెలుతురు):**
వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తన పాదయాత్రపై కీలక ప్రకటన చేశారు. ఏడాదిన్నర తర్వాత

# ఏపీలో క్లీన్ - టెక్ పెట్టుబడులకు నూతన అవకాశాలు

భారత్ - ఇజ్రాయెల్ ఆర్థిక సహకారానికి దావోస్ వేదిక

ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి నిర్ బార్కాట్‌తో సీఎం చంద్రబాబు భేటీ

**అమరావతి,జనవరి21 వెలుతురు:**
భారత్ - ఇజ్రాయెల్ ఆర్థిక సహకారానికి దావోస్ వేదికని ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. ఏపీలో క్లీన్ - టెక్ పెట్టుబడులకు నూతన అవకాశాలున్నాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. బుధవారం దావోస్‌లో ఇజ్రాయెల్ ఆర్థిక మంత్రి నిర్ బార్కాట్‌తో సీఎం సమావేశమయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై ఇజ్రాయెల్‌తో విస్తృతంగా చర్చించామని చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వెల్లడించారు. రక్షణ, ఏరోస్పేస్, యూఏవీ రంగాల్లో భారత్ -



# దావోస్ సదస్సుకు ఫాలో అప్ హైదరాబాద్ సదస్సు

తీసుకుంది. ఈ ఒప్పందంతో తెలంగాణలో ఎలక్ట్రానిక్స్, సెమీ కండక్టర్, ఎఐ రంగాలకు ఊపిరి లభించనుంది. తెలంగాణను ఎఐ డేటా సెంటర్ హబ్‌గా మార్చడమే లక్ష్యమని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ఎఐ ఇన్నోవేషన్ హబ్ ప్రారంభంకానుందని మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. అంతేకాకుండా.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' బృందం రష్మి గ్రూప్‌తో స్టీల్ ప్లాంట్ ఏర్పాటుకు సంబంధించిన భారీ ఎంవోయూ కుదుర్చుకుంది. తెలంగాణలో రష్మి గ్రూప్ ఆధునిక స్టీల్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చింది. దీనికి సుమారు 12,500 కోట్ల రూపాయల పెట్టుబడి పెట్టనుంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలో 12 వేల మందికి ప్రత్యక్షంగా, పరోక్ష ఉద్యోగాలు కల్పించే అవకాశం ఉంది. డక్టైల్ ఐరన్ పైపుల తయారీలో అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన రష్మి గ్రూప్... ఆసియా, యూరప్, ఆఫ్రికా, అమెరికా దేశాల్లో విస్తృత కార్యకలాపాలు నిర్వహిస్తోంది. తెలంగాణ ప్రభుత్వం ఈ ప్రాజెక్టుకు అవసరమైన అన్ని అనుమతులు, బొగ్గు లింకేజీలు అందిస్తామని హామీ ఇచ్చింది. గ్రీన్ మాన్యుఫ్యాక్చరింగ్, సర్క్యులర్ ఎకానమీ విధానాలపై కూడా భాగస్వామ్య చర్చలు జరిగాయి. కాగా.. సీఎం రేవంత్.. జనవరి 20 నుంచి 23 వరకు దావోస్‌లోని డబ్ల్యూఈఎఫ్ 2026 సదస్సులో పాల్గొననున్నారు. పర్యటనలో సీఎంతో పాటు ఐటీ, పరిశ్రమల మంత్రులు డి.శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, స్పెషల్ చీఫ్ సెక్రెటరీలు జయేశ్ రంజన్, సంజయ్ కుమార్, సీఎం స్పెషల్ సెక్రెటరీ అజిత్ రెడ్డి తదితరులు ఉన్నారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌ను ప్రపంచ నాయకులు, సీఈఓల ముందు ప్రదర్శించడమే ప్రధాన లక్ష్యంగా రేవంత్ దావోస్ పర్యటన కొనసాగుతోంది. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి దావోస్ పర్యటన కొనసాగుతోంది. బుధవారం ఆయన టాటా గ్రూప్ ఛైర్మన్ నటరాజన్ చంద్రశేఖరన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి సహకరించాలని ఆయన్ను సీఎం కోరారు. విజన్-2047 లక్ష్యాలు, పెట్టుబడులకు ఉన్న అనుకూల విధానాలను వివరించారు. హైదరాబాద్‌లో స్టేడియాల అభివృద్ధికి టాటా గ్రూప్ సంసిద్ధత వ్యక్తం చేసింది. మూసీ నది పునరుజ్జీవంలో భాగస్వామ్యానికి, రాష్ట్రంలో హోటళ్లు, రిసార్ట్స్ ఏర్పాటుపై చంద్రశేఖరన్ ఆసక్తి చూపారు. రాష్ట్రంలో కొత్త మ్యానుఫాక్చరింగ్ యూనిట్ల ఏర్పాటుపై కూడా ఇరువురి మధ్య చర్చ జరిగింది. ఇదిలావుంటే ప్రపంచంలో అతిపెద్ద బీరు తయారీ సంస్థగా పేరుగాంచిన ఏబీ ఇన్‌బెవ్ , తెలంగాణలో ఇప్పటికే ఉన్న తన తయారీ యూనిట్‌ను విస్తరించేందుకు భారీగా పెట్టుబడి పెట్టనున్నట్లు వెల్లడించింది. ఈ కంపెనీ ప్రపంచవ్యాప్తంగా 50కుపైగా దేశాల్లో సంస్థ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. ప్రపంచ ఆర్థిక వేదికసదస్సులో భాగంగా దావోస్‌లో.. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం ఏబీ ఇన్‌బెవ్ చీఫ్ లీగల్ అండ్ కార్పొరేట్ అ÷ర్స్ ఆఫీసర్ జాన్ బ్లడ్తో సమావేశమయ్యారు. తెలంగాణలో ప్రస్తుతం రెండు తయారీ యూనిట్లు నిర్వహిస్తున్న ఏబీ ఇన్‌బెవ్, సుమారు 600 మందికి ఉపాధి కల్పిస్తోంది. రాష్ట్రానికి కొత్త పెట్టుబడి లభించినందుకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. 'తెలంగాణ రైజింగ్ 2047' విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే దిశగా ఆదాయ వృద్ధి, సామర్థ్య నిర్మాణమే కీలకమని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. విధాన స్థిరత్వం, ప్రపంచ స్థాయి మౌలిక వసతులు, వ్యాపార సౌలభ్యంతో తెలంగాణలో పెట్టుబడిదారుల్లో దీర్ఘకాలికంగా విశ్వాసం పెరుగుతోందని తెలిపారు. ఈ సమావేశంలో సర్క్యులర్ వాటర్ వినియోగం, మహిళా సాధికారత, విద్య, నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించిన సీఎస్ఆర్ వ్యయాలు వంటి అంశాల్లో తెలంగాణతో కలిసి పనిచేసే అవకాశాలపై కూడా చర్చించారు.

## హైదరాబాద్‌లో తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్

ప్రపంచంలోనే తొలి బ్యూటీ టెక్ గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్ ను హైదరాబాద్లో ఏర్పాటు చేస్తున్నట్లు లోరియల్ సంస్థ ప్రకటించింది. ఈ అత్యాధునిక కేంద్రాన్ని ఈ ఏడాది నవంబర్లో ప్రారంభించనుంది. దావోస్ లో వరల్డ్ ఎకనమిక్ ఫోరమ్‌లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి లోరియల్ సీఈవో నికోలస్ హియెరోనిమస్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన చర్చల్లో లో హైదరాబాద్‌లో భారీ పెట్టుబడులతో బ్యూటీ?టెక్ జీసీసీ ఏర్పాటు చేసే నిర్ణయాన్ని వెల్లడించారు. ఈ జీసీసీ ఏర్పాటుతో లోరియల్‌కు గ్లోబల్ ఇన్నోవేషన్, టెక్నాలజీ, డేటా, సప్లై చైన్ కార్యకలాపాలకు హైదరాబాద్ కీలక కేంద్రంగా నిలవనుంది. డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్, ఏఐ, అనలిటిక్స్ రంగాల్లో రూపొందించే సాంకేతిక పరిష్కారాలను ప్రపంచవ్యాప్తంగా ఉన్న లోరియల్ యూనిట్లకు అందిస్తామని హియెరోనిమస్ తెలిపారు. దీంతో గ్లోబల్ ఎంటర్‌ప్రైజ్ కార్యకలాపాలకు హైదరాబాద్ ప్రాముఖ్యత మరింత పెరుగనుంది. నవంబర్‌లో జీసీసీ ప్రారంభోత్సవానికి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు లను లోరియల్ ఆహ్వానించింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. లోరియల్ జీసీసీని హైదరాబాద్‌కు తీసుకురావాలన్న ఆలోచనపై ముఖ్యమంత్రి ప్రత్యేక ఆసక్తి చూపారని, ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. హైదరాబాద్ పెట్టుబడులకు అనువైన ప్రదేశమని చెప్పారు. మెడ్‌టెక్, హెల్త్‌టెక్ మాత్రమే కాకుండా బ్యూటీ?టెక్ వంటి కొత్త విభాగాల్లోనూ తెలంగాణ ముందుంటోందని మంత్రి అన్నారు. ఇప్పటికే మారియెట్, వ్యాన్ గార్డ్, నెట్ ఫ్లిక్స్, మెక్ డోనాల్డ్స్, హినెకెన్ , జాగర్ , కోస్ట్కో వంటి గ్లోబల్ కంపెనీలు హైదరాబాద్‌లో జీసీసీలను ఏర్పాటు చేశాయన్నారు. తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ (÷ంఎఊ) గురించి ప్రతినిధి బృందం ఈ సందర్భంగా వివరించింది. జీసీసీతో పాటు మాన్యుఫాక్షరింగ్ యూనిట్ ఏర్పాటుకు తెలంగాణలో ఉన్న అవకాశాలను పరిశీలించాలని లోరియల్ను ఆహ్వానించారు. రాష్ట్రంలో ఉన్న మౌలిక వసతులు, పరిశ్రమల ఎకోసిస్టమ్‌ను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్తులో తయారీ రంగంలోనూ పెట్టుబడులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నట్లు హియెరోనిమస్ సానుకూలంగా స్పందించారు.

## మున్సిపల్ ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేయాలి



**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 21:** ఎన్నికలు వస్తున్నాయంటేనే అన్ని రాజకీయ పార్టీలకు కే.ఆర్.కే కాలనీ గుర్తుకు వస్తుందని, కానీ ఇప్పటివరకు పాలించిన కాంగ్రెస్, బీ.ఆర్.ఎస్ ఎమ్మెల్యే లు ఎన్నడూ ఇక్కడి ప్రజల గురించి పట్టించుకోలేదని ఆదిలాబాద్ బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు, బుధవారం కాలనీకి చెందిన పలువురు యువకులు ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీ లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... కే.ఆర్.కే కాలనీలో రోడ్లపై నడవలేని పరిస్థితుల్లో ఉన్నప్పుడు తాను సొంతగా తాత్కాలికంగా రోడ్ల సౌకర్యం కల్పించనని గుర్తు చేశారు. వేసవి కాలంలో తాగడానికి నీళ్లు లేక ఇబ్బంది పడుతున్న ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకొని తమ పాయల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్ లను పంపించడం జరిగిందన్నారు. మీ ఆశీర్వాదంతో బీజేపీ ఎంపీ, ఎమ్మెల్యే లు గెలిచిన తర్వాతనే కేఆర్కే కాలనీలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, అందుచేతనే రానున్న మున్సిపల్ ఎన్నికల్లో సైతం బీజేపీ కి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పలువురు బీజేపీ నాయకులు రాహుల్ . రాము. రత్నాకర్ రెడ్డి దయాకర్ సాయి రాము పద్మ రేఖ కాలనీ వాసులు పాల్గొన్నారుద

## నాకేదైనా జరిగితే ..ఇరాన్ ఔట్

తనపై ఇరాన్ హత్యకు పాల్పడితే.. ఆ దేశాన్ని అమెరికా భూస్థాపితం చేస్తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇరుదేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న సమయంలో ఓ మీడియా సంస్థ ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. తనపై ఏదైనా హత్యాయత్నం జరిగి, దాని వెనక ఇరాన్ హస్తం ఉందని తేలితే.. ఆ దేశాన్ని తుడిచిపెట్టేయాలని తన సలహాదారులను ఆదేశించినట్లు ట్రంప్ ఇప్పటికే ఓసారి వ్యాఖ్యలు చేశారు. తాజాగా మరోసారి అదేతరహా హెచ్చరికలు చేశారు. కాగా.. డిసెంబర్ నుంచి పాలకులకు వ్యతిరేకంగా ఇరాన్ ప్రజలు నిరసనలు చేపడుతున్నారు. దీంతో తమ దేశంలో నెలకొన్న ఆందోళనలకు అమెరికా అధ్యక్షుడే కారణమని ఆయతుల్లా అలీ ఖమేనీ ఆరోపించగా.. ఇరాన్‌లో కొత్త నాయకత్వం రావాల్సిన అవసరం ఉందని ఆ నిరసనకారులకు ట్రంప్ మద్దతు పలుకుతున్న సంగతి తెలిసిందే. సుదీర్ఘకాలంగా కొనసాగుతున్న ఖమేనీ పాలన అంతం కావాలని పిలుపునిచ్చారు. ఈ వ్యాఖ్యలపై ఇరాన్ (ఎసజీని) తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ నాయకుడే లక్ష్యంగా ఏదైనా దురాక్రమణ జరిగితే.. దానిని తాము దీటుగా ఎదుర్కొంటామని హెచ్చరించింది. ఇక ఈ నిరసనల్లో 5వేల మంది మృతి చెందినట్లు వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. 26వేల మంది వరకు అరెస్టయినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. ఈ మరణాలకు అమెరికానే కారణమని ఖమేనీ నిందించారు.

## సింగరేణిపై బిఆర్ఎస్ దుష్ప్రచారం

హైదరాబాద్,జనవరి21 **వెలుతురు**: సింగరేణిపై బీఆర్ఎస్ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. గత ప్రభుత్వం 30 శాతం అధిక కేటాయింపులతో టెండర్లు అప్పగించిందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కాంట్రాక్టులు పొందిన వాళు ౣ.. ఇప్పుడు చెడ్డవాళ్లయ్యారా అని మంత్రి ప్రశ్నించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో పొన్నం మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలో ఉండగా ఎంతో అవినీతి జరిగినట్లు కవిత చెప్పారని.. ఆమె ప్రశ్నలకు ఆ పార్టీ నేతలు సమాధానం ఇవ్వలేదన్నారు. హిల్ట్ పాలసీలపైనా ఇలాగే ఆరోపణలు చేశారని.. అసెంబ్లీలో చర్చ పెడితే బహిష్కరించి పారిపోయారని చెప్పారు.

## రాముడి పేరు చెప్పకుండా ఎన్నికల్లో నిలబడగలరా

కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని.. కాంగ్రెస్ తోనే నిజామాబాద్ అభివృద్ధి సాధ్యమని అన్నారు బుధవారం నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో నిర్వహించిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బీజేపీపై ఘాటైన వ్యాఖ్యలు చేశారు. పదేళ్ల కాలంలో బీఆర్ఎస్ నాయకుల తప్పిదాలు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని.. వాటిపై నోటీసులు ఇస్తే బాధ ఎందుకని అన్నారు.సింగరేణి విషయంలో పస లేని ఆరోపణలు చేస్తున్నారని.. సింగరేణి కాంట్రాక్టులు బీఆర్ఎస్ హయాంలో జరిగినవి అని అన్నారు. ఆరోపణలపై ఆధారాలు ఉంటే చర్చకు సిద్ధంగా ఉన్నామని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. బీఆర్ఎస్ హయాంలో 20 శాతం ఎక్సెస్ టెండర్లు జరిగాయని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినాక అన్ని శాఖలను ప్రక్షాళన చేశామని.. పదేళ్ల బీఆర్ఎస్ హయాంలో జరిగిన లోపాలను సరిదిద్దుతున్నామని అన్నారు. కేటిఆర్, హరీష్ రావులు బట్ట గాల్చి మీద వేసే ప్రయత్నం చేస్తున్నారని.. ఎన్నికల లబ్ధికోసం నోటీసులు ఇస్తున్నారనేది సమంజసం కాదని అన్నారు.ఫోన్ ట్యాపింగ్ అనేది అత్యంత నేరం..అలాంటి నేరం బీఆర్ఎస్ నాయకులు చేసారని.. సినీ నిర్మాత తారలు,స్వంత పార్టీ ఎమ్మెల్యేల ఫోన్ లు కూడా ట్యాప్ చేసారని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిట్ విచారణలో రాజకీయ కక్ష కోణం ఎక్కడా లేదని.. నిజంగా తప్పు చేయకుంటే వివరణ ఇచ్చే ప్రయత్నం చేయాలని అన్నారు. రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో కాంగ్రెస్ ఇచ్చిన సింగరేణి కాంట్రాక్టులు, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో జరిగిన టెండర్లపై చర్చకు రావాలని అన్నారు మహేష్ కుమార్ గౌడ్. సిఎం బంధువు సృజన్ రెడ్డిపై ఆరోపణలు చేసి దెబ్బ తీయాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.

## సరూర్ నగర్ చెరువు పునరుద్ధరణ

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడి**



**హైదరాబాద్,జనవరి21( వెలుతురు):** సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో సరూర్‌నగర్ చెరువును పునరుద్ధరిస్తామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. సరూర్‌నగర్ మినీ ట్యాంక్‌బండ్‌ను ప్రభుత్వ అనుమతితో హైడ్రా టేక్ ఓవర్ చేసిందని చెప్పారు. మార్చి నాటికి పూర్తిస్థాయిలో చెరువును అభివృద్ధి చేస్తామన్నారు. బుధవారం ఆయన సరూర్‌నగర్ చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. సుమారు 150 ఎకరాల్లో ఉండే చెరువు ప్రస్తుతం 90 ఎకరాలే ఉందన్నారు. గతంలో జరిగిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా 90 ఎకరాలను అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. చెరువులోకి మురుగు రాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

## అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం విఫలం

పాదయాత్ర మొదలుపెడతానని వైఎస్ జగన్ స్పష్టం చేశారు. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కూటమి పాలన ఏంటో ప్రజలకు పూర్తిగా అర్థమైంది. ప్రజలందరూ వైఎస్సార్‌సీపీ వైపే చూస్తున్నారు. కేడర్ అంతా.. తప్పనిసరిగా ప్రజల్లో ఉండాలని పిలుపునిచ్చారు. ఏలూరుతోనే పాదయాత్ర మొదలవుతుందని అన్నారు. ఏలూరు నియోజకవర్గ కేడర్‌తో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో వైఎస్ జగన్ భేటీ అయ్యారు. ఈ సమావేశానికి జయ ప్రకాశ్, కారుమూరి సునీల్, కార్యకర్తలు హాజరయ్యారు. నియోజకవర్గంలోని సమస్యలు తెలుసుకోవడంతో పాటు తాజా రాజకీయ పరిణామాలపై ఆయన చర్చించి కేడర్‌కు దిశానిర్దేశర చేశారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ..'కూటమి ప్రభుత్వంలో అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయ్యాయి. ఏ ఒక్క వర్గానికి ఏ మేలు చేయని ప్రభుత్వం ఇది. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు తోడుగా వైఎస్సార్‌సీపీ ఉంటుంది. విద్యార్థులు, రైతులు, యువత, అక్కచె÷-లలెమ్మలు ఏ వర్గానికి కష్టం వచ్చినా నిలబడుతున్నాం. జెండా పట్టుకుని వారి తరపున పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగించాలి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. ప్రతి ఇంట్లో ఇప్పుడు అదే చర్చ జరుగుతోంది. జగన్ ఉంటే, ఎలా మేలు జరిగేదన్నది ఆలోచిస్తున్నారు. ప్రభుత్వానికి మిగిలింది ఇంకా మూడేళ్లు మాత్రమే. ఏడాదిన్నర తర్వాత పాదయాత్ర మొదలుపెడతాను. అలా దాదాపు ఏడాదిన్నరపాటు ప్రజల్లోనే ఉంటానని అన్నారు. ఇక ప్రతి వారం ఒక్కో నియోజకవర్గ కార్యకర్తలతో భేటీ అవుతాను. అందులో ఏడాదిన్నర తర్వాత నా పాదయాత్ర మొదలుపెడతాను. దాదాపు ఏడాదిన్నర పాటు నేను ప్రజల్లోనే, ప్రజలతోనే ఉంటాను. ఈరోజు పరిపాలన చాలా అన్యాయంగా జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో ఎక్కడైనా, ఎవరినైనా, ఏమైనా చేయొచ్చు అన్న కండకావరంతో వ్యవహరిస్తున్నారు. చంద్రబాబు పాలనంతా అబద్ధాలు మోసాలే.. ప్రశ్నిస్తే కేసులు పెట్టి వేధిస్తున్నారు. పోలీస్ వ్యవస్థను కూడా దారుణంగా దుర్వినియోగం చేస్తున్నారు. అందుకే ప్రభుత్వంపై చాలా వ్యతిరేకత వచ్చిందన్నారు. జగన్ ఉన్నప్పుడే బాగుండేది, ఆయన ప్రతి నెలా బటన్ నొక్కేవాడు. చెప్పింది చేసే వాడు. మాట నిలబెట్టుకునేవాడు. అన్నీ ఇచ్చేవాడు అని ప్రజలంతా, ప్రతి ఇంట్లో అనుకుంటున్నారు. మన ప్రభుత్వ హయాంలో రెండేళ్లు కోవిడ్ కష్టాలున్నా ప్రజలను ఇబ్బందిపెట్టలేదు. ఏ ఒక్క పథకం ఆపలేదు. ప్రజలకు చెప్పింది ప్రతిదీ చేసి చూపాం. మాట నిలబెట్టుకున్నాం. ప్రజలంతా అన్ని వాస్తవాలు గుర్తించారు. చంద్రబాబు మాదిరిగా అబద్దాలు చెప్పడం, మోసాలు చేసే వారు ఉండరని అంతా గుర్తించారు. మరోవైపు వ్యవస్థలన్నీ నిర్వీర్యం చేశారు. గవర్నమెంటు స్కూల్స్ పూర్తిగా కళ తప్పాయి. మన హయాంలో గవర్నమెంటు స్కూల్స్, ప్రైవేటు పాఠశాలతో పోటీ పడే స్థితి ఉంటే.. ఇప్పుడు అంతా రివర్స్ అయింది. నాడు మన హయాంలో గవర్నమెంట్ స్కూల్లో దాదాపు 43 లక్షల మంది పిల్లలు చదివితే, ఈరోజు కేవలం 33 లక్షల మంది మాత్రమే చదువుతున్నారు. ఇక, ఫీజు రీయింబర్స్‌మెంట్ ఎనిమిది క్వార్టర్లు పెండింగ్‌లో పెట్టారు. రూ.5600 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం రూ.700 కోట్లు ఇచ్చారు. వసతి దీవెన కింద రూ.2200 కోట్లు బకాయి పెట్టారు. ఆరోగ్య శ్రీ కనుమరుగు చేశారు. 108, 104 సర్వీసులు నిర్వీర్యం చేశారు. కోవిడ్ టైమ్‌లో కూడా అన్ని సదుపాయాలతో మనం కొత్త వాహనాలు ప్రవేశపెడితే.. వాటిని ఇవాళ పడకేయించారు. ఇప్పుడు టీడీపీకి, డాక్టర్ల వింగ్‌కు చెందిన వారికి సర్వీసులు అప్పగించారు. ఇప్పుడు ఆ సర్వీసుల కోసం ఫోన్ చేస్తే, మూడు గంటలైనా రావడం లేదన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ పేరుతో పెద్ద కుంభకోణానికి తెరతీశారు. మన ప్రభుత్వ హయాంలో ఒకేసారి 17 మెడికల్ కాలేజీల పనులు మొదలుపెట్టాం. పూర్తైన 10 మెడికల్ కాలేజీలను ఈ ప్రభుత్వం అచ్చంగా ప్రైవేటీకరిస్తోంది. అంతే కాకుండా ఆ మెడికల్ కాలేజీల్లో రెండేళ్ల పాటు ప్రభుత్వమే జీతాలు చెల్లిస్తుందట. ఒక మెడికల్ కాలేజీలో జీతాలకు ఏటా రూ.60 కోట్లు కావాలి. అలా రెండేళ్లకు రూ.120 కోట్లు ఖర్చవుతాయి. ఈ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటు వారికి ఇవ్వడమే కాకుండా, రెండేళ్ల పాటు జీతం కూడా చెల్లిస్తారట. అంటే కాలేజీ ప్రభుత్వానిది. అలాగే ప్రభుత్వ స్టాఫ్. ఇంకా నిర్వహణ ఖర్చు ప్రభుత్వానిది. కానీ, లాభాలు మాత్రం ప్రైవేటువారికి వెళ్తాయి. ఇలాంటి స్కామ్‌కు పాల్పడిన వారిని, మేము రాగానే రెండు నెలల్లోనే చర్య తీసుకుంటామనగానే.. ఆ కాలేజీలు తీసుకోవడానికి ఎవరూ ముందుకు రావడం లేదన్నారు. వ్యవసాయ రంగాన్ని కూడా నాశనం చేశారు. చివరకు ఎరువులు కూడా బ్లాక్‌లో కొనాల్సి వస్తోంది. అత్యంత కీలకమైన విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నాశనం కాగా, తాజాగా నాలుగో వ్యవస్థ శాంతి భద్రతలను కూడా నాశనం చేశారు. రాష్ట్రంలో ఎవరికీ భద్రత లేకుండా పోయింది. ఎక్కడా పోలీసింగ్ వ్యవస్థ కనిపించడం లేదు. ఇంకా మొత్తం ప్రైవేటీకరణ.. అదే అనుకుంటే చివరకు సీఎం పదవిని కూడా ప్రైవేటుకు ఇవ్వొచ్చు కదా?. అన్నింటా విఫలమైన ప్రభుత్వం.. ప్రశ్నించే గొంతు నొక్కుతోంది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే, కేసులతో వేధిస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో వైఎస్సార్‌సీపీ ప్రజలకు తోడుగా నిలబడుతోంది. విద్యార్థులు, యువత, రైతులు, అక్క చె÷-లలెమ్మలు.. ఎవరికి ఏ కష్టం వచ్చినా, వారందరి తరపున జెండా పట్టుకుని నిలబడుతున్నాం. గట్టిగా పోరాడుతున్నాం. ఇదే స్ఫూర్తి ఇక ముందు కూడా కొనసాగాలి. ఆ దిశలో మీరంతా కలిసికట్టుగా పని చేయాలి' అని అన్నారు.

# మున్సిపల్ ఎననికలకు మేం సిద్ధం

అలోచనలో ప్రభుత్వం లేదు. జీహెచ్‌ఎంసీ ఎన్నికల తర్వాత అసెంబ్లీ ఎన్నికలేనన్నారు. మున్సిపల్ ఎన్నికలకు అన్ని రకాల ఏర్పాట్లు చేసుకున్నామని.. శివరాత్రి లోపలే మున్సిపల్ ఎన్నికలు ముగిస్తారని కేటీఆర్ పేర్కొన్నారు. బస్తీబాట కార్యక్రమంతో క్షేత్రస్థాయిలో సమస్యలు తెలుసుకుంటున్నాం. పదేళ్లలో మేము చేసినవి.. కాంగ్రెస్ రెండేళ్లుగా చేయనివి గుర్తు చేస్తున్నామని కేటీఆర్ తెలిపారు. సర్వేలు, అభ్యర్థి బలాలు ఆధారంగా అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు. ఎన్నికల్లో జనసేన సహా ఎవరైనా పోటీ చేయొచ్చు. క్షేత్రస్థాయిలో బలముంటే తప్ప.. స్థానిక ఎన్నికల్లో గెలవటం ఈజీ కాదు. జిల్లాలను ఎత్తేసే ప్రయత్నం జరుగుతుంది. జనగాం, నారాయణ పేట, వనపర్తి, సిద్దిపేట, సిరిసిల్ల, నిర్మల్, మంచిర్యాల జిల్లాలను ఎత్తేస్తారనే ఆందోళన ఉంది .జిల్లాలు ఉండాలా.. పోవాలా..? అనేది మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలే నిర్ణయిస్తారు. బొగ్గు కుంభకోణంపై సీబీఐ విచారణ కోరే దమ్ముందా..? రేవంత్ రెడ్డి చేస్తోన్న తుగ్లగ్ పనులతో జంట నగరాల అస్థిత్వం దెబ్బ తింటుంది . సినిమా టిక్కెట్లు పెంచేది లేదని యూ టర్న్ తీసుకున్నారు. మున్సిపాలిటీల వారీగా బీఆర్ఎస్ ఇంచార్జ్‌లు నియమిస్తున్నాం. మున్సిపల్ ఎన్నికల కోసం ప్రతీ ఉమ్మడి జిల్లాకు ఇంచార్జ్ నియమించామని.. 8 ఉమ్మడి జిల్లాల సన్నాహక సమావేశాలు పూర్తి చేశామని పేర్కొన్నారు. జిల్లాల తొలగిస్తారని ప్రచారం జరుగుతుంది. దీనితో చాలా చోట్ల ప్రజల్లో ఆందోళన ఉన్నదని కేటీఆర్ అన్నారు. కొత్త జిల్లాలు చేసిన పట్టణాల్లో జిల్లాలు ఎత్తేసారు అనే భావనలో ఉన్నారు. ప్రజలు అంతా కూడా ఆందోళనలో ఉన్నారు. జిల్లాల అంశాన్ని ప్రధాన అస్త్రంగా మున్సిపల్ ఎన్నికలలో ప్రచారం చేస్తామన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కో ఆర్డినేటర్లను పెడుతున్నాం.స్థానిక నాయకులు ఎవరికి టికెట్ ఇవ్వాలని డిసైడ్ చేస్తారు.ఎన్నికలు లేని నాయకులు, ఎమ్మెల్యేలను మున్సిపల్ ఎన్నికల దగ్గర ఇంచార్జ్ లుగా నియమిస్తాం.లోకల్ ఎన్నికలు కాబట్టి లోకల్ వాళ్లే ప్రచారం చేస్తారు.స్థానికత ఆధారంగా ప్రచారం నిర్వహించనున్నట్టు కేటీఆర్ వెల్లడించారు.స్థానిక సమస్యలను ఎజెండాగా ముందుకు తీసుకొని ముందుకు వెళ్తాం. ముఖ్యమంత్రి హార్వర్డ్ వెళ్లి మంచిగా తిరిగి వస్తారు అనుకుంటున్నా. పఠాన్ చెరువు ఎమ్మెల్యే కూడా మా బీఆర్ఎస్ పార్టీనే గెలిపించాలి అంటున్నారు. మేము కూడా అదే అంటున్నామని కేటీఆర్ స్పష్టం చేశారు.పార్టీ మారిన తర్వాత ఆయా నియోజకవర్గాలలో వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాటం చేస్తున్నారు.సింగరేణిపై మంత్రులు మాట్లాడడం లేదు. సింగరేణిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి.ఒక్క వైపు ఫార్ములా ఈ అంటాడు. అందులో ప్రూవ్ చెయ్యి.ఇక్కడ ఫార్ములా ఈపై విచారణ అంటాడు. అక్కడ దావోస్‌లో గ్రీన్ కోతో చర్చలు జరుపుతున్నారు.ఒక్క దగ్గర మంచోళ్ళు అవుతారు. మరో దగ్గర చెడ్డోళ్లు అవుతారు ఎలా..? హైద్రాబాద్ కార్పొరేషన్ ఒక్కటే ఉండే మేమేం మార్చలేదు. రేవంత్ రెడ్డి జవాబు చెప్పాలి. రేవంత్ రెడ్డి తుగ్లక్, సమాధానం చెప్పే వరకు ఆయన వెంబడి పడుతాం అన్నారు. రేవంత్‌లో రాము ఉన్నాడు.. రెమో ఉన్నాడని కేటీఆర్ అన్నారు. ఉదాహరణకు సినిమా టికెట్లు పెంచం అంటాడు , మరోవైపు సినిమా టికెట్లు పెంచుతూ జీవో ఇస్తారు. సర్వాయి పాపన్న పేరు మీద జనగామ జిల్లా చేస్తాం అన్నారు కానీ ఇప్పుడు మళ్ళీ అదే జిల్లాను తొలగిస్తాం అన్నారు. అందుకే ఆయన రాము రెమో అని అన్నానని చెప్పుకొచ్చారు కేటీఆర్.

## పెట్టుబడులపై దావోస్‌లో లోకేశ్ దృష్టి

**- జపాన్‌కు చెందిన జెరా సంస్థ సిఇవోతో భేటీ**

అమరావతి,జనవరి21 : దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో వివిధ దేశాలకు చెందిన వ్యాపార వేత్తలు, సీఈఓలతో ఏపీ మంత్రి నారా లోకేశ్ భేటీ అవుతూ బిజీ బిజీగా గడుపుతున్నారు. తాజాగా.. జపాన్‌కు చెందిన ప్రముఖ రెన్యువబుల్ ఎనర్జీ సంస్థ జెరా గ్లోబల్ సీఈవో అండ్ ఛైర్మన్ యుకియో కానితో మంత్రి లోకేశ్ దావోస్‌లో భేటీ అయ్యారు. ఏపీలోని గ్రీన్ అమ్మోనియా తయారీ కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని లోకేశ్ కోరారు. పాన్, ఇతర ఆసియా మార్కెట్లకు లో-కార్బన్ అమ్మోనియాను సరఫరా చేయడానికి మూలపేట, కృష్ణపట్నం, కాకినాడ పోర్టుల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉపయోగించుకుని సమీపంలోని గ్రీన్ అమ్మోనియా ఉత్పత్తి కేంద్రాల్లో పెట్టుబడులు పెట్టాలని వారికి విజ్ఞప్తి చేశారు లోకేశ్. పారిశ్రామిక వినియోగదారులకు దృఢమైన క్లీన్ ఎనర్జీ సరఫరా చేయడానికి రాయలసీమలో సౌర-పవన హైబ్రిడ్ ప్రాజెక్టులను అభివృద్ధి చేయాలని వెల్లడించారు. పాన్ భవిష్యత్తు క్లీన్ ఇంధన దిగుమతులకు మద్దతు ఇవ్వడానికి భారత్‌లో గ్రీన్ హైడ్రోజన్, గ్రీన్ అమ్మోనియా వాల్యూ చైన్లను ఏర్పాటు చేయాలని జెరా సంస్థ నిర్ణయించుకుంది. రెన్యూ ఎనర్జీ గ్లోబల్‌తో భాగస్వామ్యం ద్వారా యుటిలిటీ-స్కేల్ పునరుత్పాదక శక్తి తయారీలో భాగస్వామ్యం వహిస్తున్నట్లు జెరా సీఈవో యుకియో వెల్లడించారు. పునరుత్పాదక శక్తితో పాటు ఎల్ఎన్‌జీ ఆధారిత విద్యుత్ పరివర్తన, గ్రిడ్-బ్యాలెన్సింగ్ పరిష్కారాలపై దృష్టిసారిస్తున్నట్లు తెలిపారు.

## కుక్కల గురించి కాదు... భర్తలను చంపుతున్న వారి సంగతేంటి

- రేణూదేశాయ్‌కు విహెచ్ చురకలు

**హైదరాబాద్,జనవరి21 వెలుతురు:** రేణు దేశాయ్.. అమల లాంటి వాళ్ళు కుక్కలను చంపొద్దని అంటున్నారని.. మూగ జీవుల గురించి బాగానే మాట్లాడుతున్నారు.. భర్తలను చంపుతున్న భార్యల సంఖ్య పెరుగుతుందని కాంగ్రెస్ సీనియర్ నేత హనుమంతరావు అన్నారు. ఒకప్పుడు భర్త కోసం సతిసావిత్రి యముడితో పోరాడింది.. నేడు భర్తలను భార్య.. భార్యలను భర్తలు చంపుకునేది పెరిగిందన్నారు. ఇలా చేస్తుకుంటూపోతే పిల్లల సంగతి ఏంటి..? అని ప్రశ్నించారు. తాజాగా బుధవారం మీడియాతో మాట్లాడిన వీహెచ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ అంశాలపై విద్యావంతులు.. మేధావులు ఆలోచించాలని సూచించారు. ఈ తరహా హత్యలను ఆపేందుకు ప్రయత్నం చేయాలన్నారు. మహిళా సంఘాలు కూడా సమావేశాలు పెట్టి ఆలోచించాలని సూచించారు.ఇదిలా ఉండగా.. జంతు ప్రేమికురాలిగా, సామాజిక అంశాలపై స్పందించే వ్యక్తిగా



గుర్తింపు పొందిన సినీ నటి రేణు దేశాయ్ మరోసారి వార్తల్లో నిలిచారు. ఈసారి ఆమె ఏకంగా దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పునే సవాల్ చేస్తూ, వీధి కుక్కల హత్యలపై తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. కుక్కలను వ్యతిరేకిస్తూ వాటిని చంపాలని చూస్తున్న వారికి 'పిచ్చి పట్టింది' అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో ప్రకంపనలు సృష్టిస్తున్నాయి. వీధి కుక్కల విషయంలో సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుపై రేణు దేశాయ్ కఠినంగా స్పందించారు. 'మొత్తం న్యాయం అనేది ఒక జోక్ అయిపోయింది. దానికి నేనే సాక్ష్యం' అంటూ ఆమె తీవ్రమైన విమర్శలు చేశారు. ఈ తీర్పు ఇచ్చిన జడ్జికి కుక్కల మీద ఏదైనా వ్యక్తిగత ద్వేషం ఉండి ఉండవచ్చని, ఇది మానవత్వంతో ఇచ్చిన తీర్పు కాదని ఆమె సంచలన ఆరోపణలు చేశారు. ఈ అంశంపై తాజాగా వీహెచ్ స్పందిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు.

జనరల్ వార్తలు

వెలుతురు

# భారత్-పాక్ సరిహద్దులో కాల్పుల కలకలం



**నార్త్ కశ్మీర్ వెలుతురు జనవరి 21, 2026:**
భారత్–పాక్ సరిహద్దులో కాల్పుల కలకలం నార్త్ కశ్మీర్‌లోని కేరన్ సెక్టార్‌లో పాకిస్థాన్ సైన్యం మంగళవారం రాత్రి కాల్పులు జరిపింది. ఆధునాతన సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్న రాష్ట్రీయ రైఫిల్స్ బలగాలను అడ్డుకునేందుకు ఈ కాల్పులు జరిగినట్లు అధికారులు తెలిపారు. అయితే, భారత భద్రతా బలగాలు సమర్థవంతంగా ప్రతిస్పందించి, కాల్పులను తిప్పికొట్టాయి. ఈ ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదు. కఠినమైన చలికాలంలో ఉగ్రవాదుల చొరబాటును అడ్డుకునేందుకు సరిహద్దు వెంబడి నిఘాను కట్టుదిట్టం చేశారు.

# తెలంగాణ రాష్ట్రంలో భారీగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలు

మున్సిపల్ ఎన్నికల ముందు కొనసాగుతున్న బదిలీల పర్వం
దాదాపు 47 మందిని బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు
రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికల నేపథ్యంలో భారీగా గ్రేడ్ 3 మున్సిపల్ కమిషనర్ల బదిలీలు
రామగుండం గ్రేడ్ 3మున్సిపల్ కమిషనర్ సీవీఎన్ రాజు
రాయికల్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా కీర్తి నాగరాజు
హాలియా గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి
అమరచింత గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా నురుల్ నజీబ్
వేములవాడ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా సంపత్ కుమార్
ములుగు గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా రమేష్
తిరుమలగిరి గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా రామ చంద్ర రావు
ఆదిలాబాద్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా జీ రాజు
ఎదులపురం గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా మునవార్
బెల్లంపల్లి గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా సంపత్
భూత్పూర్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా చంద్ర శేఖర్ రావు
నడికొండ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా మురళి
అచ్చంపేట గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా సీహెచ్ వేణు
కల్లూరు గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా రామదుర్గ రెడ్డి
హుజూర్ నగర్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా బీ శ్రీనివాస్
చొప్పదండి గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా టీ మనోహర్
హుజురాబాద్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా ముసబ్ అహ్మద్
మంచిర్యాల గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా జి అన్వేష్
ఆలేరు గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా శ్రీనివాస్ రెడ్డి
మొయినాబాద్ గ్రేడ్ 3 మున్సిపల్ కమీషనర్‌గా జకీర్ అహ్మద్
**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:**

# టీటీడీ చైర్మన్ డాక్టర్ బి.ఆర్. నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన డా. రేఖ బోయలపల్లి



**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:**
బుధవారం రోజున హైదరాబాదులో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) చైర్మన్ గౌరవ డాక్టర్ బి.ఆర్. నాయుడు గారిని మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా తిరుమల క్షేత్రంలో భక్తులకు అందుతున్న సేవలు, సౌకర్యాలు, దేవస్థానం చేపడుతున్న ధార్మికసామాజిక కార్యక్రమాలపై సానుకూల చర్చ జరిగింది. భక్తుల సౌకర్యం, పారదర్శకత, సేవాభావంతో టీటీడీని మరింత బలోపేతం చేసే దిశగా డాక్టర్ బి.ఆర్. నాయుడు గారు చేస్తున్న కృషిని డా. రేఖ బోయలపల్లి అభినందించారు. అలాగే, ధార్మిక సంస్థలు సమాజంలో ఆధ్యాత్మికతతో పాటు సేవా భావాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఆమె పేర్కొన్నారు. టీటీడీ ద్వారా అమలవుతున్న అనేక సేవా కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ఈ మర్యాదపూర్వక భేటీ ఆధ్యాత్మిక విలువలు, ప్రజాసేవ పట్ల ఉన్న పరస్పర గౌరవాన్ని ప్రతిబింబించిందని డా. రేఖ బోయలపల్లి తెలిపారు.

## రాజకీయ ప్రయోగశాలగా సింగరేణి



మాట్లాడారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు సింగరేణిని అన్ని రకాలుగా విధ్వంసం చేశాయని ఆరోపించారు. నైనీ కోల్ బ్లాక్ విషయంలో బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ వెళ్తోందని విమర్శించారు. సింగరేణి రాజకీయ ప్రయోగశాలగా మారిందన్నారు. బీఆర్ఎస్ హయాంలో అనేక రకాల అక్రమాలు జరిగాయి. రాష్ట్ర విద్యుత్ సంస్థలకు విద్యుత్ కోసం తెలంగాణకు నైనీ కోల్ బ్లాక్ కేటాయించారు. దానికి కేంద్రం నుంచి అన్ని రకాల సహాయ సహకారాలున్నాయి. గతంలో నైనీ కోల్ బ్లాక్ టెండర్ల పక్రియలో సీఎం జోక్యం చేసుకొని రద్దు చేశారు. సింగరేణి మైనింగ్‌కు ముందుకొస్తే బీఆర్ఎస్ ప్రైవేటు సంస్థకు కట్టబెట్టిందన్నారు. బొగ్గు గనుల కొరత ఉందని తెలిసి ప్రైవేటు వ్యక్తులకు ఎలా ఇస్తారని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. సింగరేణి, నైనీ కోల్ బ్లాక్ అక్రమాలపై చర్చ జరగాలని, సీబీఐ దర్యాప్తునకు రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఒడిశాలో బీజేపీ వచ్చాక అక్కడి ప్రభుత్వంతో అనుమతులపై చర్చించాను. నైనీ బొగ్గు గనులకు చివరి పర్మిషన్ వచ్చాక పనులు ఎందుకు ఆలస్యం చేశారు? బీఆర్ఎస్ హయాంలోనూ అనేక అక్రమాలు జరిగాయి. ఆరోజు కొందరు వ్యక్తులకు లాభంగా చేకూరేలా వ్యవహరించారు. సింగరేణి అక్రమాలపై సీబీఐదర్యాప్తు జరగాలి. రాష్ట్రం ముందుకొస్తే కేంద్రం పరిశీలిస్తుంది. సింగరేణి మైనింగ్కు ముందుకు వస్తే, చెయ్యలేమని ప్రైవేట్ కు కట్టబెట్టారు. సంస్థని బెదిరించి లేఖ రాయించారు. ఈ వివాదంలోకి నన్ను కూడా లాగుతున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఏం చేసింది.. సింగరేణి భవిష్యత్తు ప్రమాదకరంగా మార్చారు. సంస్థను పూర్తిగా ప్రక్షాళన చేయాలని అన్నారు. కలో ఇండియాలో విలీనంపై మాట్లాడుతూ పరిశీలిస్తున్నామని అన్నారు. మెట్రో రెండో దశ తదితర అంవాలపైనా ఆయన తన అభిప్రాయాలు వెల్లడించారు. అందుకే సిఎంకు లేఖరాశానని అన్నారు.

# స్థానిక నిధుల ఆడిట్ (ఎల్‌ఎఫ్‌ఏ) డైరెక్టరేట్లు, రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం మూడు రోజుల జాతీయ వర్క్‌షాప్

**హైదరాబాద్ వెలుతురు 2026 జనవరి 21:**
సంస్థాగత యంత్రాంగాన్నీ, వృత్తిపరమైన సమర్థతనూ, స్థానిక ప్రభుత్వాలకు బాధ్యత వహించే ప్రాథమిక ఆడిటింగ్ సంస్థల (పీఏఐ) ఆడిట్ పద్ధతులనూ బలోపేతం చేయడం లక్ష్యంగా – స్థానిక నిధుల ఆడిట్ డైరెక్టరేట్లు (డీఎల్ఎఫ్ఏ), రాష్ట్ర ఆడిట్ విభాగాల కోసం.. గ్రామీణాభివృద్ధి అంతర్గత ఆడిట్ కేంద్రం (సీఐఏఆర్డీ), జాతీయ గ్రామీణాభివృద్ధి, పంచాయతీ రాజ్ సంస్థ హైదరాబాద్‌లోని ఎన్ఐఆర్‌డీపీఆర్‌లో మూడు రోజుల వర్క్‌షాప్ నిర్వహించాయి. అంతర్జాతీయ స్థానిక సంస్థల ఆడిట్ కేంద్రం (ఐసీఏఎల్) సహకారంతో 2026 జనవరి 19 నుంచి 21 వరకు ఈ సంస్థలు వర్క్‌షాప్ ను నిర్వహించాయి. ముగింపు సమావేశానికి భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ సంజయ మూర్తి, ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్ర కుమార్, డిప్యూటీ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ శ్రీ మనీశ్ కుమార్, పంచాయతీ రాజ్ శాఖ అదనపు కార్యదర్శి శ్రీ సుశీల్ కుమార్ లోహానీ హాజరయ్యారు. ఐసీఏఎల్ డైరెక్టర్ జనరల్ శ్రీ హెచ్.కె. ధర్మదర్శి కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. 23 రాష్ట్రాల డీఎల్ఎఫ్ఏలు, రాష్ట్ర ఆడిట్ విభాగాలు, ఈఎల్ఎఫ్ఏలకు చెందిన 41 మంది అధికారులు, వివిధ రాష్ట్రాల ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరళ్లు,



అకౌంటెంట్ జనరళ్లూ ఈ వర్క్‌షాపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వర్క్‌షాప్ డైరెక్టర్ డాక్టర్ యు. హేమంత కుమార్ కార్యక్రమ వివరాలను తెలియజేశారు. స్థానిక నిధుల ఆడిటింగ్‌లో ఎదురవుతున్న సవాళ్లు, పీఏఐ పరిణతిని అంచనా వేయడం, కాగ్ సాంకేతిక మార్గనిర్దేశమూ – సహకార యంత్రాంగం వంటి అంశాలపై చర్చలు జరిగాయని ఆయన వివరించారు. వీటితోపాటు ఆడిట్ ప్రణాళిక, రిపోర్టింగ్, స్థానిక సంస్థలతో సమన్వయం వంటి అంశాల్లో అనుభవాలను పంచుకోవడంపై ఈ వర్క్‌షాప్ ప్రధానంగా దృష్టి సారించిందని ఆయన పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల స్థానిక నిధుల ఆడిట్ డైరెక్టర్లు ఐదు ప్రధాన అంశాలపై బృందాలుగా చర్చించారు. ఇందులో పీఏఐ పరిణతి, వర్చువల్ ఆడిట్ విధానం, గ్రామ పంచాయతీల రిమోట్ ఆడిట్, తనిఖీ నివేదికలూ, ఆడిట్ ప్రణాళికల ప్రామాణీకరణ వంటి అంశాలున్నాయి. అలాగే ఐటీ, కృత్రిమ మేధ, కాట్స్ సాధనాలను ఉపయోగించి టీజీఎస్‌ను బలోపేతం చేయడంపైనా వారు చర్చించారు. స్థానిక సంస్థల పాలనలో ఆడిట్ పరిధినీ, నాణ్యతనూ, పారదర్శకతనూ పెంపొందించడంలో.. సరళీకృత, ప్రామాణిక ఆడిట్ వ్యవస్థల ఆవశ్యకతను ఈ బృంద చర్చలు స్పష్టం చేశాయి. అలాగే సాంకేతికత సాయంతో రిమోట్ ఆడిట్ విధానాలను అవలంబించడంతోపాటు.. ఆడిట్ అనంతర చర్యలనూ, నిబంధనల అమలు యంత్రాంగాన్ని బలోపేతం చేయాలని సూచించాయి. క్షేత్రస్థాయిలో డీఎల్ఎఫ్ఏల సామర్థ్యాన్ని పెంపొందించాల్సి ఉందని పేర్కొన్నాయి. సదస్సులో పాల్గొన్న వారితో భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ సంభాషించారు. వివిధ బృందాలు సమర్పించిన ప్రజెంటేషన్లను అభినందించిన ఆయన.. పలు రాష్ట్రాలు లేవనెత్తిన సవాళ్లనూ, వారు అనుసరిస్తున్న ఉత్తమ విధానాలనూ పరిగణనలోకి తీసుకుంటామన్నారు. తగిన చర్యలు తీసుకోవడంతోపాటు వ్యవస్థాగత మెరుగుదల కోసం.. త్వరలో జరగబోయే అన్ని రాష్ట్రాల కార్యదర్శుల వర్క్‌షాప్‌లో వీటిని ప్రదర్శిస్తామని తెలిపారు. ఎన్ఐఆర్‌డీపీఆర్ డైరెక్టర్ జనరల్ ముగింపు ఉపన్యాసంతో ఈ వర్క్‌షాప్ ముగిసింది. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రముఖులను సత్కరించారు.




*హెల్మెట్ లేకుంటే తగును ఇంపాక్ట్ హెల్మెట్ ధరించకుంటే అంతరిక్ష ప్రయాణం ఫైనల్!*

*పదరం నెత్తిన పెట్టుకో హెల్మెట్, అది నీ తల చుట్టూ గట్టి షీల్డ్. హెల్మెట్ ఉంటే నీ లైఫ్ సేఫ్, హెల్మెట్ లేకుంటే నీ లైఫ్ రిస్క్!*

*కుండలా తల పగలిపోదు, ఎండకు మాడు కాలిపోదు.*

*వాహన ప్రమాదం జరగనివ్వదు, కళ్ళలో దుమ్ము పడనివ్వదు!*

*బయటి దారుల్లో పొగ/పొడ ఉండవచ్చు, మలుపు దారుల్లో పొంచి ఉండును ప్రమాదం*

*తాగుబోతులు ఊగుతూ నడిపెదరు వాహనం, హెల్మెట్ లేకుంటే మిగిలేది జీవితం కాదు!*

*రోగం కన్నా నివారణ ముఖ్యం,*
*మరణం కన్నా ప్రాణం ముఖ్యం.*

*డ్రైవింగ్‌లో ధరించే నిబంధన గౌరవం, హెల్మెట్ ధరించడమే జీవన ప్రమాణం!*

*హెల్మెట్ యొక్క ప్రయోజనాలు:*

*రక్షణ: ప్రమాదాల సమయంలో తలకు తగిలే దెబ్బల ప్రభావాన్ని తగ్గించి, మెదడుకు గాయాలు కాకుండా కాపాడుతుంది.*

*నివారణ: హెల్మెట్ ధరించడం వల్ల ప్రాణాపాయం లేదా తీవ్ర గాయాల నుండి తప్పించుకోవచ్చు; హెల్మెట్ ధరించని వారు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఎక్కువ.*

*భద్రత: ఎండ, దుమ్ము, ధూళి, వర్షం నుండి కళ్ళను, తలను కాపాడుతుంది, ఇది రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు చాలా ముఖ్యం.*

*జీవన ప్రమాణం: ఇది ఒక నిబంధన మాత్రమే కాదు, మీ జీవితాన్ని గౌరవించుకోవడానికి, సురక్షితంగా జీవించడానికి ఒక మార్గం.*

*ఈ కవిత హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది, చలాన్ తప్పించుకోవడానికి కాకుండా, మీ విలువైన ప్రాణాలను కాపాడుకోవడానికి, సురక్షితంగా ఉండటానికి హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి.*



**గట్టు. ప్రదీప్ కుమార్ గౌడ్ మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ ఆదిలాబాద్**

# మహానగరంలో మహిళా సాధికారతకు మరింత తోడ్పాటును అందిస్తాం

**- గ్రేటర్ లో లక్ష స్వయం సహాయక సంఘాల ఏర్పాటు లక్ష్య సాధనకు కృషి చేయాలి.**
**- బిపిఎల్ కుటుంబానికీ చెందిన ప్రతి మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చాలి.**
**- హెచ్ సిటీ, ఒతీఎజా వంటి కీలక ప్రాజెక్ట్ లను త్వరితగతిన పూర్తి చేసేందుకు టైమ్ బౌండ్ తో పనిచేయాలి**
**- హైదరాబాద్ స్వచ్ఛ బ్రాండ్ ఇమేజ్ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ పైనే ఉంది.**
**- జిహెచ్ఎంసి అధికారులతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, వెలుతురు 21 జనవరి 2026:**
కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే క్రమంలో హైదరాబాద్ మహానగరంలో మహిళా సాధికారతకు మరింత తోడ్పాటును అందిస్తామని జిల్లా ఇంచార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జీహెచ్ఎంసీ విస్తరించి బృహత్ నగరంగా ఆవిర్భవించడం, మరో 20 రోజుల్లో పాలకవర్గ కాలపరిమితి ముగియనున్న నేపథ్యంలో బుధవారం రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి, హైదరాబాద్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ కమిషనర్, అదనపు కమిషనర్ లు, జోనల్ కమిషనర్ లు, డిప్యూటీ కమిషనర్ లు , విభాగాల ఉన్నతాధికారులతో గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో అమలవుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వాటి పురోగతి పై సమీక్షించారు. హెచ్ సిటీ (HCITI), ఎస్ఆర్‌డీపీ (SRDP), స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (SNDP), రోడ్లుస్టార్మ్ వాటర్ డ్రెయిన్లు, సానిటేషన్, ప్రజారోగ్యం, ఐటీ, టౌన్ ప్లానింగ్, మహిళా సంక్షేమం, పట్టణ స్వయం సహాయక సంఘాల కు చేయూత, పర్యావరణం , గాలి నాణ్యత (NCAP) వంటి అంశాలను వాటి పురోగతిని, క్షేత్ర సమస్యలు, ప్రభుత్వ సహకారం ను పేర్కొంటూ సంబంధిత అధికారులు మంత్రికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పాలకవర్గం పదవి కాలం మరో 20 రోజుల్లో ముగియనుండడంతో జీహెచ్ఎంసీ అధికారులపై మరింత బాధ్యత పెరగనుందన్నారు. నిత్యం అప్రమత్తంగా ఉంటూ పబ్లిక్ గ్రీవెన్స్ పరిష్కారానికి అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. డిప్యూటీ కమిషనర్ లు తమ పరిధిలోని పనులను త్వరితగిన పూర్తి చేయాలన్నారు. ప్లానప్ ఆక్షన్ సిద్ధం చేసుకుంటూ క్షేత్రస్థాయిలో సమస్య పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన అధికారులు సూచించారు. మహిళా ఆర్థిక సాధికారిత ,సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రేటర్ లో 72, 942 పైగా ఉన్న స్వయం సహాయక సంఘాలను లక్ష సంఘాల కు పైగా పెంచాలన్నారు. 15 లక్షల మందిని




సభ్యులుగా చేర్చాలన్నారు. బిపిఎల్ కుటుంబానికీ చెందిన ప్రతి మహిళా సంఘంలో సభ్యులుగా చేర్చాలన్నారు. సెట్విన్ సహకారంతో నగరంలోని మహిళా సంఘాలకు వివిధ జీవనోపాధుల పై తర్ఫీదు నుంచి తమ కాళ్లపై తాము నిలబడేలా ఉపాధి కల్పిస్తామని మంత్రి తెలిపారు. ఇప్పటికే గ్రామీణ స్వయం సహాయక సంఘాలకు ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా అదనపు ఆదాయం వచ్చేలా ప్రయత్నించి సక్సెస్ అయ్యామని, అదేవిధంగా గ్రేటర్ హైదరాబాద్ లో 40 నుంచి 50 బస్సులు స్వయం సహాయక సంఘాలకు ఇస్తామని తెలిపారు. హెచ్ సిటీ , ఎస్ఆర్‌డీపీ, స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు పకడ్బంది కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. హైదరాబాద్ లో కాలుష్య నివారణ పై ప్రత్యేక దృష్టి సారించాలని ప్రకృతిని కాపాడుకునేందుకు ప్రాధాన్యత నివ్వాలని మంత్రి అధికారులు సూచించారు. వాయు నాణ్యతను కాపాడు కాపాడడంలో జిహెచ్ఎంసి ప్రధాన బాధ్యత తీసుకోవాలన్నారు. గ్రేటర్ హైదరాబాద్ లో భూగర్భ జలాలను కాపాడేందుకు అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. సామ దాన దండోపాయలను ఉపయోగించి ఇంటి నిర్మాణ సమయంలోనే ఇంకుడు గుంతలను తప్పనిసరిగా నిర్మించుకునేలా చూడాలన్నారు. నగరంలో విద్యుద్దీపాల నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, పూర్తి స్థాయిలో వెలిగేలా చూడాలన్నారు. ఘన వ్యర్థాల నిర్వహణ పైనే హైదరాబాద్ స్వచ్ఛ బ్రాండ్ ఇమేజ్ ఆధారపడి ఉందని చెప్పారు. స్వచ్ఛత కార్యక్రమాలు క్రమం తప్పకుండా ప్రభావంతంగా నిర్వహించేలా చూడాలని ఆదేశించారు. బస్తీ దవాఖాన, ఇందిరమ్మ క్యాంటీన్ లు సజావుగా నిర్వహించేలా పర్యవేక్షణ చేయాలని చెప్పారు. మేయర్ గద్వాల్ విజయలక్ష్మి మాట్లాడుతూ 5 ఏండ్ల తమ పాలకవర్గ పాలనలో సహకరించిన ప్రభుత్వం , ప్రజా ప్రతినిధులు, అధికారులు, నగర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. టీజీ ఆర్టీసీ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ వై నాగిరెడ్డి మాట్లాడుతూ.. నగరంలో వాయు కాలుష్యాన్ని తగ్గించేందుకు ఎలక్ట్రిక్ బస్సులను దశలవారీగా పెంచుతున్నట్లు ఆయన తెలిపారు. నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింతగా మెరుగుపరిచేందుకు ఎంఎంటీఎస్ స్టేషన్ , మెట్రో స్టేషన్ లకు బస్ కనెక్టివిటీ పెంచాల్సిన అవసరం ఉందన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ మాట్లాడుతూ...




గ్రేటర్ హైదరాబాద్ లో స్వచ్ఛత కార్యక్రమాలు మరింత ప్రభావంతంగా జరిగేందుకు పర్యవేక్షణ బాధ్యతలను మెడికల్ అధికారుల నుంచి ఇంజనీర్లకు అప్పగించమన్నారు. హెచ్ సిటీ, ఒతీఎజా, డీ సిల్టింగ్ పనులను టైమ్ బౌండ్ తో పూర్తి చేస్తామని చెప్పారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్ రెడ్డి, అదనపు కమిషనర్లు సృజన, వినయ్ కృష్ణారెడ్డి, అనురాగ్ జయంతి ,హేమంత్ కేశవ్ పాటిల్, జోనల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు. 22 మందికి కారుణ్య నియామక పత్రాలు అందించిన మంత్రి, మేయర్ సమావేశం అనంతరం జీహెచ్ఎంసీ హెడ్ ఆఫీస్ లో మంత్రి, మేయర్ లు 22 మందికి ఆఫీస్ సబార్డినెట్ లు, జూనియర్ అసిస్టెంట్ లుగా కారుణ్య నియామక పత్రాలు అందించారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించి జిహెచ్ఎంసికి మంచి పేరు తీసుకురావాలని ఉద్యోగులకు సూచించారు.

# దావోస్ వేదికపై చిరు ప్రత్యక్షం

**● సిఎం రేవంత్‌తో కలిసి సదస్సుకు హాజరు**

**హైదరాబాద్,జనవరి21 వెలుతురు:**
స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరుగుతున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో మెగాస్టార్ చిరంజీవి తళుక్కుమన్నారు. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డితో కలిసి ప్రముఖ సినీనటుడు చిరంజీవి పాల్గొన్నారు. చిరంజీవి తన కుటుంబంతో కలిసి విహారయాత్ర కోసం స్విట్జర్లాండ్‌కు వెళ్లారు. ఈ సమయంలోనే దావోస్ లో ప్రపంచ ఆర్థిక సదస్సు జరుగుతుండటంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. చిరంజీవిని అక్కడికి ఆహ్వానించారు. చిరంజీవి ఆ దేశంలోని జ్యూరిక్‌లో ఉన్నారని తెలుసుకున్న ముఖ్యమంత్రి.. సదస్సుకు రావాలని ఆహ్వానించడంతో



ఆయన కూడా హాజరయ్యారు. సదస్సు వేదికపై ఆవిష్కరించిన తెలంగాణ రైజింగ్–2047 విజన్ డాక్యుమెంట్ ను చిరంజీవి చూశారు. అంతర్జాతీయ వేదికపై తెలంగాణ అభివృద్ధి దృక్పథాన్ని ఈ డాక్యుమెంట్ ప్రతిబింబించింది. అనంతరం చిరంజీవితో రేవంత్ మాట్లాడుతూ ..కుటుంబసభ్యులతో కలిసి 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా చూశానని.. ఎంతో ఆస్వాదించానని తెలిపారు. ఈ సందర్భంగా చిరంజీవికి సిఎం అభినందనలు తెలిపారు.

# సంపాదకీయం..

# లోక్‌పాల్ తోనే రాజకీయ అవినీతికి అడ్డుకట్ట !

త్వం శుంఠ అంటే..త్వం శుంఠ అన్నట్లుగా తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు నడుస్తున్నాయి. అధికారంలో ఉన్నప్పుడు అవినీతికి తెగించడం..వేలకోట్లు సంపాదించడం..అధికారం పోయాక, అధికారంలో ఉన్న పార్టీల అవినీతి గురించి ప్రశ్నించడం చూస్తున్నాం. అధికారంలో ఉన్న వారు, అధికారంలో ఉండి విపక్షం లోకి వచ్చిన వారు చేసిన అవినీతి వల్ల ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో కోలుకోలేని అప్పుల్లో కూరుకుని పోయాయి. ఇది వాస్తవం. విభజన వల్ల జరిగిన మేలు ఇదే. ఇందుకు నాలుగు పార్టీల నాయకులు బాధ్యులు. బిఆర్ఎస్‌గా మారిన టిఆర్ఎస్, కాంగ్రెస్, తెలుగుదేశం, వైకాపాలు ఈ అప్పులకు బాధ్యత వహించాలి. తెలుగు రాష్ట్రాల అప్పులను ఈ పార్టీల నుంచి వసూలు చేయాలి. అప్పుడే ఈ రెండు రాష్ట్రాలు అప్పుల ఊబినుండి బయటపడతాయి. ఇకపోతే నేతలకు సవాళ్లు విసురకోవడం అలవాటుగా మారింది. అధికారంలో ఉండగా తాము చేసిన తప్పులను కప్పి పుచ్చుకునేందుకు, ఇప్పుడు అధికారంలో ఉన్న పార్టీలను నిందస్తున్నారు. ఇందులో ఎవ్వరేమీ తక్కువ తినలేదు. అందుకే రాజకీయ అవినీతిపై ఉన్నతస్థాయి దర్యాప్తు జరగాలి. సాధారణ పోలీసులతో ఇది సాధ్యం కాదు. ప్రత్యేక వ్యవస్థను రూపొందించాలి. అన్నా హజారే కోరినట్లుగా లోక్‌పాల్ వ్యవస్థను తీసుకుని రావాలి. అప్పుడే స్వతంత్ర దర్యాప్తు కొనసాగుతుంది. అవినీతిపై నిగ్గు తేలుస్తారు. రాజీకయ పార్టీలు అవినీతికి పాల్పడితే కఠిన చర్యలకు చట్టాలు తేవాలి. ప్రస్తుత సమాజంలో బాగా వేళ్లూనుకున్న అవినీతి ఎక్కడయినా ఉందంటే అది రాజకీయ పార్టీల్లోనే. పటిష్ట లోక్‌పాల్ వ్యవ్‌స్థ ద్వారానే అవినీతి నేతలను శిక్షించగలం. అందుకు ప్రజా ఉద్యమాలు రావాలి. ఆప్ ఉద్యమంలా కాకుండా ప్రజలు, మేధావులు కలసి ఉద్యమించాలి. ఇక తెలుగు రాష్ట్రాల విషయాలకు




వస్తే జగన్, వైకాపా అవినీతిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. కెసిఆర్, ఆయన కుటుంబం, బిఆర్ఎస్ నేతల అవినీతిపైనా చర్యలు ముందుకు సాగడం లేదు. తాజాగా కాంగ్రెస్ అవినీతి బట్టబయలు అయ్యింది. ఈ క్రమంలో వీరి అవినీతిపై చర్యలు ఉంటాయనుకోవడం కూడా అత్యాశే అవుతుంది. తెలంగాణ రాజకీయాలను కుదిపేస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ తన దర్యాప్తును ముమ్మరం చేసింది. రెండేళ్లుగా సాలీడు దారంలా సాగుతోంది. ఇందులో భాగంగా తాజాగా మాజీ మంత్రి హరీష్‌రావును సిట్ అధికారులు 7 గంటలపాటు విచారించారు. సిట్ విచారణపై ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు ఎదురుదాడికి దిగుతున్నారు. రేవంత్ రెడ్డి నీకు దమ్ముంటే నాకు నోటీసులు ఇవ్వడం కాదని, రాజకీయంగా కొట్లాడుదాం అని హరీష్ రావు సవాల్ విసిరారు. కాళేశ్వరం సహా అనేక అవినీతి కేసులు ఉన్నా ఆ పార్టీ నేతలు బరితెగించి మాట్లాడుతున్నారు. వారి అవినీతిని ప్రశ్నిస్తున్న అధికార కాంగ్రెస్ నేతలు తామూ అవినీతి బురదలో కూరుకు పోయారు. ఒక్కో మంత్రి మీద ఒక్కో అవినీతి బయటపడుతోంది. దీనినిబట్టి అవినీతి రాజకీయ పార్టీల హక్కుగా మారిందని అర్థం చేసుకోవాలి. ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేసు, కాళేశ్వరం వంటివనీ పిచ్చకుంట్ల, లొట్టపీసు కేసులని బిఆర్ఎస్ వాదిస్తోంది. కాగ్రెస్ పై ప్రజలు తిరగబడే రోజులు దగ్గర లోనే ఉన్నాయని హరీష్ రావు వ్యాఖ్యానించడం, ఆయన తప్పించుకునే రాజకీయ తెలివిని ప్రదర్శించారని గుర్తించాలి. ఇకపోతే సింగరేణి సంస్థ నిబంధనలు మార్చి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన బావమరిదికి రూ.1,600 కోట్ల టెండర్లు కట్టబెట్టారని బిఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. బొగ్గు కుంభకోణంపై నిగ్గు తేల్చడం కోసం సీబీఐతో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ సర్కార్ అనేక కుంభకోణాలకు పాల్పడిందని, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని మండిపడ్డారు. మంత్రుల వద్ద వాటాల పంచాయితీ నడుస్తున్నదని దుయ్యబట్టారు. గతంలో సింగరేణిపై ఏ ప్రభుత్వం కూడా అజమాయిషి చేయలేదని, కానీ, రేవంత్ సర్కార్ మాత్రం అజమాయిషీ చేస్తూ, తద్వారా సంస్థను నిర్వీర్యం చేస్తున్నదని దుయ్యబట్టారు. మొత్తానికి వజ్రాన్ని వజ్రంతోనే కోయాలని అంటారు. అవినీతి ఆరోపణలను అవినీతి ఆరోపణలతో తిప్పికొట్టడం ఇప్పుడు రాజకీయ పార్టీలకు అలవాటుగా మారింది. సింగరేణి సంస్థకు నష్టం చేకూరేలా చేస్తున్నారన్న ఆరోపణలు వచ్చినప్పుడు దానిని సరిదిద్దుకొని సంస్థ ఖజానాకు గండి పడకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీది. సింగరేణిపై కాంగరెస్, బిఆర్ఎస్ పార్టీలు గద్దల్లా పడి దోచుకుంటున్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు ఆరోపించారు. బొగ్గు మంత్రిగా ఉన్నా కిషన్ రెడ్డి ఏం చేస్తున్నట్లు అన్నది చెప్పాలి. కేంద్రం నిజాయితీగా ఎందుకు వ్యవహరించడం లేదు. అవినీతిపరులను ఎందుకు బోను ఎక్కించడం లేదు. ఇవన్నీ శేష ప్రశ్నలు. సాధారణ టెండర్లలోనూ బిడ్ వేసే ముందు కాంట్రాక్టర్లు పనిచేసే ప్రాంతాన్ని సందర్శించి టెండర్ నోటిఫికేషన్‌లో పేర్కొన్న వివరాలతో బేరీజు వేసుకుంటారు. ప్రీబిడ్ సమావేశంలో తమ అనుభవాలు, సమస్యలు, అభ్యంతరాలను అధికారుల ముందు ఉంచి పరిష్కారాలు, వెసులుబాట్లను ప్రతిపాదిస్తారు. కానీ సింగరేణి టెండర్లు మైనింగ్‌కు సంబంధించినవైనందున భౌగోళిక పరిస్థితులతో ముడిపడి ఉంటుంది. అవినీతి వ్యవహారాలు పునరావృతం కాకుండా ఉండాలంటే కచ్చితంగా టెండర్ నోటిఫికేషన్‌లోనే కొత్త షరతులు పెట్టాల్సి ఉంటుంది. ఒడిశా అంగూల్ జిల్లాలోని నైని కోల్‌బ్లాక్‌ను 2015లో దక్కించుకున్న సింగరేణి సంస్థ, 2200 ఎకరాల విస్తీర్ణంలోని ఆ బ్లాకులో 200 ఎకరాల విస్తీర్ణానికి బీఆర్ఎస్ హయాంలోనే టెండర్లు పూర్తి చేసి, పనులు అప్పగించింది. కాంపిటీటివ్ బిడ్డింగ్ విధానంలో ఐదేండ్ల పాటు బొగ్గు వెలికితీతకు పిలిచిన ఆ టెండర్లలో ఐదు సంస్థలు పోటీపడ్డాయి. చివరికి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డికి చెందిన వీపీఆర్ సంస్థ టెండర్ దక్కించుకున్నది. రోజుకు 30వేల క్యూబిక్ మీటర్ల ఓబీని ఈ సంస్థ వెలికి తీస్తున్నది. అతను కూడా రాజకీయ పార్టీకి చెందిన వాడే అవడంతో అవినీతికి ఆస్కారం ఏర్పడింది. టెండర్ విధానాన్ని పారదర్శకంగా నిర్వహించాలనుకుంటే సైట్‌ను పరిశీలించిన ప్రతి కంపెనీకి ఇప్పటికే సర్టిఫికెట్లు జారీ చేయాల్సి ఉన్నది. ఆ మేరకు సుశీ కంపెనీతో పాటు పలు కంపెనీలు కూడా పదేపదే అధికారులకు ఫోన్ చేసి తమకు సర్టిఫికెట్ జారీ చేయాలని కోరుతున్నా అధికారులు జారీ చేయలేదంటే.. ప్రభుత్వ పెద్దల ఆదేశాల కోసం వేచి చూస్తున్నారనేది బహిరంగ రహస్యం. అయితే నైనీ టెండర్లకు సంబంధించి అసలు ఈ సర్టిఫికెట్ ఎవరు జారీ చేయాలనే దానిపైనా సింగరేణిలో స్పష్టత లేదనే ప్రచారం జరుగుతుందంటే పక్రియ ఎంత గుడ్డిగా కొనసాగుతున్నదో అర్థం చేసుకోవచ్చు. ఈ వ్యవహారంలో విచారణ జరగాలి. కాంగ్రెస్ రెండేళ్ల పాలనలో వస్తున్న ఆరోపణలపై విచారణ జరగాలి. బిఆర్ఎస్ పదేళ్ల పాపాలపైనా విచారణ సాగాలి. చంద్రబాబు, జగన్ పాపాలపైనా విచారణ జరగాలి. అందుకు లోక్‌పాల్ ఒక్కటే శరణ్యం.

# “జై జవాన్ జై కిసాన్ పలుకుతున్నాం..
# శాస్త్రిని మాత్రం మరిచిపోయామా?”



**మన్నారం నాగరాజు.**
సామాజిక రాజకీయ విశ్లేషకులు.

భారతదేశ చరిత్ర అనేది రాజ్యాలు, యుద్ధాలు, చట్టాలు, ఒప్పందాల కథ మాత్రమే కాదు. అది త్యాగాల కథ, నిశ్శబ్దంగా దేశం కోసం జీవించిన వారి గాథ. ఆ చరిత్ర పుటల్లో కొందరు నేతలు బంగారు అక్షరాలతో లిఖించబడ్డారు, మరికొందరు మాత్రం ప్రజల మనసుల్లో ఉన్నా, అధికారిక చరిత్రలో క్రమంగా మసకబారిపోయారు. అటువంటి మహానేతలలో స్వర్గీయులు శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి ఒకరు. ఆయన వర్ధంతి ప్రతి సంవత్సరం వస్తూనే ఉంటుంది, పోతూనే ఉంటుంది. కానీ ఆయన జీవితం, ఆయన విలువలు, ఆయన చేసిన త్యాగాలు మాత్రం మన రాజకీయ చర్చల్లో, పాలనలో, విద్యలో అంతగా ప్రతిఫలించడం లేదు. ఇదే ఈ దేశం ఎదుర్కొంటున్న మౌన విరోధాభాసం.

లాల్ బహదూర్ శాస్త్రి గారు భారతదేశానికి రెండో ప్రధాని. కానీ ఆయనను “రెండో ప్రధాని” అని మాత్రమే చెప్పడం ఆయనకు చేసిన అన్యాయం. ఎందుకంటే ఆయన ఒక పదవికి పరిమితమైన నాయకుడు కాదు, ఆయన ఒక విలువల ప్రతీక. స్వాతంత్ర్యానికి ముందు బ్రిటిష్ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా పోరాడిన విప్లవ యోధుడు, స్వాతంత్ర్యం తరువాత ప్రజాస్వామ్యానికి నీతి బోధించిన మార్గదర్శి. అటువంటి నాయకుడు ఈ రోజు మన రాజకీయ సంభాషణల్లో ఎందుకు అరుదుగా మాత్రమే ప్రస్తావనకు వస్తున్నాడు? ఈ ప్రశ్నకు సమాధానం వెతకడమే ఈ సందర్భంగా మనం చేయవలసిన నిజమైన నివాళి.

పేదరికంలో పుట్టి, విలాసాలకు దూరంగా పెరిగిన లాల్ బహదూర్ శాస్త్రి జీవితం మొదటినుంచే త్యాగాల బాటలోనే సాగింది. చిన్న వయసులోనే తండ్రిని కోల్పోయిన ఆయన, జీవితం ఎంత కఠినమో చిన్నతనంలోనే తెలుసుకున్నారు. కానీ ఆ కఠినత ఆయనను కఠినహృదయుడిగా చేయలేదు, వినయవంతుడిగా, క్రమశిక్షణ గల వ్యక్తిగా తీర్చిదిద్దింది. చదువు పూర్తయ్యాక సౌకర్యవంతమైన జీవితం ఎంచుకోవచ్చు. కానీ దేశం బానిసత్వంలో ఉన్నప్పుడు వ్యక్తిగత సౌఖ్యం అనేది ఆయనకు అసహ్యంగా అనిపించింది. అందుకే గాంధీజీ పిలుపునకు స్పందించి స్వాతంత్ర్య ఉద్యమంలోకి అడుగుపెట్టారు.

సహాయ నిరాకరణ ఉద్యమం నుంచి క్విట్ ఇండియా ఉద్యమం వరకు, ఉప్పు సత్యాగ్రహం నుంచి ప్రజలను చైతన్యపరచే కార్యక్రమాల వరకు, ఈ ఉద్యమాల్లో పాల్గొన్నందుకు ఆయన ఎన్నోసార్లు జైలుకు వెళ్లారు. దాదాపు పది సంవత్సరాలకు పైగా జైలు జీవితం అనుభవించారు. అది కూడా ఒకటి రెండు నెలల శిక్ష కాదు, సంవత్సరాల తరబడి సాగిన నిర్బంధం. అయినా ఆయన మనసులో నిరాశ లేదు, కోపం లేదు. జైలు గదుల్లోనే ఆయన దేశం గురించి ఆలోచించారు, ప్రజల భవిష్యత్తు గురించి కలలు కనారు. నేటి రాజకీయాల్లో జైలుకు వెళ్లడాన్ని “రాజకీయ వ్యూహం”గా చూసే ధోరణికి ఇది పూర్తిగా భిన్నం.స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా శాస్త్రి గారు అధికారాన్ని ఆస్వాదించడానికి రాలేదు. రైల్వే మంత్రి, హోం మంత్రి వంటి కీలక బాధ్యతలు చేపట్టినప్పుడు కూడా ఆయన జీవనశైలి మారలేదు. రైల్వే మంత్రిగా ఉన్న సమయంలో జరిగిన ఒక ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయడం ఆయన నిజాయితీకి నిలువెత్తు నిదర్శనం. ఈ రోజు వేల కోట్ల అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నా పదవులకు అంటిపెట్టుకుని ఉండే రాజకీయ నేతల యుగంలో, ఆ ఘటన ఒక పాఠంలా నిలుస్తుంది. కానీ ఆ పాఠం ఎంతమంది నేర్చుకున్నారు అన్నదే ప్రశ్న.


జవహర్?లాల్ నెహ్రూ గారి మరణానంతరం దేశం ఒక అనిశ్చితి దశలో నిలిచింది. అటువంటి సమయంలో లాల్ బహదూర్ శాస్త్రి ప్రధాని పదవిని చేపట్టారు. నెహ్రూ లాంటి మహానేత తర్వాత దేశాన్ని నడపడం సులువు కాదు. చాలామంది ఆయనను “తాత్కాలిక నేత”గా చూశారు. కానీ శాస్త్రి తన పనితో, నిర్ణయాలతో, ధైర్యంతో ఆ అపోహలను చెరిపేశారు. ఆయన పాలన కాలం చిన్నదే అయినా, ఆ కాలం దేశ చరిత్రలో అత్యంత కీలకమైన దశ.

1965లో పాకిస్తాన్?తో యుద్ధం జరిగింది. ఒకవైపు దేశ సరిహద్దుల్లో యుద్ధ మేఘాలు కమ్ముకుంటుండగా, మరోవైపు దేశంలో ఆహార కొరత తీవ్రంగా ఉంది. అటువంటి క్లిష్ట సమయంలో శాస్త్రి దేశానికి ఇచ్చిన పిలుపే -- “జై జవాన్ జై కిసాన్”. ఈ నినాదం ఒక రాజకీయ నినాదం కాదు, అది భారతదేశ సామాజిక--ఆర్థిక తత్వానికి సంక్షిప్త రూపం. దేశాన్ని కాపాడే సైనికుడు, దేశాన్ని పోషించే రైతు ,ఈ ఇద్దరూ సమానంగా గౌరవించబడాలి అన్న భావన అందులో దాగి ఉంది.

ఈ నినాదాన్ని మేము చిన్ననాటి నుంచి వింటూ వచ్చాం, పలుకుతూ వచ్చాం. పాఠశాలల్లో, సభల్లో, వేడుకల్లో ఇది మారుమోగింది. కానీ ఆ నినాదాన్ని ఇచ్చిన నాయకుడి గురించి మనం ఎంతగా మాట్లాడుతున్నాం? ఎంతగా అధ్యయనం చేస్తున్నాం? ఇది ఒక విరోధాభాసం. నినాదం చిరస్థాయిగా నిలిచింది, కానీ నినాదకర్త మాత్రం రాజకీయ విస్మరణకు గురయ్యారు.

1965 యుద్ధంలో శాస్త్రి గారి నాయకత్వం చరిత్రాత్మకం. సైన్యానికి పూర్తి స్వేచ్ఛనిచ్చి, దేశ భద్రత విషయంలో ఎలాంటి రాజీ పడలేదు. అదే సమయంలో యుద్ధం ముగిసిన తర్వాత శాంతి మార్గాన్ని ఎంచుకోవడం ఆయన దూరదృష్టికి నిదర్శనం. తాష్కెంట్ ఒప్పందం ద్వారా శాంతిని నెలకొల్పేందుకు ప్రయత్నించారు. కానీ అదే తాష్కెంట్?లో ఆయన అకస్మాత్తుగా మరణించడం దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచెత్తింది. ఆయన మరణం చుట్టూ ఇప్పటికీ అనేక అనుమానాలు, ప్రశ్నలు ఉన్నాయి. కానీ ఆ ప్రశ్నలకు సమాధానాలు వెతకడంలో కూడా మన పాలక వ్యవస్థలు అంతగా చొరవ చూపలేదన్న విమర్శ ఉంది. ఇక్కడే ఒక కీలక ప్రశ్న ఉత్పన్నమవుతుంది. స్వాతంత్ర్యం తర్వాత దశాబ్దాలపాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ అయినా, ఆ తరువాత అధికారంలోకి వచ్చిన బీజేపీ అయినా లాల్ బహదూర్ శాస్త్రి వారసత్వాన్ని నిజంగా ఎంతగా ముందుకు తీసుకెళ్లాయి? ఆయన పేరుతో కొన్ని సంస్థలు, కొన్ని స్మారకాలు ఉన్నాయనేది నిజమే. కానీ ఆయన ఆలోచనలను, ఆయన విలువలను, ఆయన పాలనా దృక్పథాన్ని మన వ్యవస్థల్లో ఎంతవరకు ప్రతిబింబించాం? నిజాయితీ, సరళత, బాధ్యత -- ఇవి ఈ రోజు పాలనలో ఎంతవరకు కనిపిస్తున్నాయి?

రాజకీయ పార్టీలు తమకు అనుకూలమైన చరిత్రను మాత్రమే ముందుకు తెచ్చే ప్రయత్నం చేస్తాయి. ఈ ప్రక్రియలో కొందరు నాయకులు అతిగా పొగడబడతారు, మరికొందరు మెల్లగా పక్కకు నెట్టబడతారు. లాల్ బహదూర్ శాస్త్రి కూడా ఈ రాజకీయ చరిత్ర రచనలో తగిన స్థానం పొందలేదన్న భావన విస్తృతంగా ఉంది. ఇది కాంగ్రెస్?కు అయినా, బీజేపీకి అయినా ఆత్మపరిశీలన అవసరమైన అంశం.



లాల్ బహుదూర్ శాస్త్రి భారతదేశ చరిత్రలో అత్యంత వినయశీలి, నిజాయితీగల నాయకుడిగా నిలిచారు. ఆయన స్వల్పకాలం ప్రధాని పదవిలో ఉన్నప్పటికీ, దేశ భవిష్యత్తుపై దీర్ఘకాలిక ప్రభావం చూపిన విధానాలు, నిర్ణయాలు తీసుకున్నారు. “జై జవాన్ -- జై కిసాన్” అనే నినాదంతో రైతులు, సైనికులకు ప్రాధాన్యం ఇచ్చిన నాయకుడు శాస్త్రి.

ఆహార కొరతతో బాధపడుతున్న భారతదేశాన్ని స్వావలంబన దిశగా నడిపించడంలో శాస్త్రి కీలక పాత్ర పోషించారు. హరిత విప్లవానికి బీజం వేసిన నాయకుడిగా ఆయన గుర్తింపు పొందారు. అధిక దిగుబడి విత్తనాలు, ఆధునిక సాగు పద్ధతులు, నీటిపారుదల విస్తరణకు ప్రోత్సాహం ఇచ్చారు. దీని ఫలితంగా గోధుమలు, బియ్యం వంటి ప్రధాన ఆహార ధాన్యాల ఉత్పత్తి గణనీయంగా పెరిగి, భారతదేశం ఆహార ధాన్యాలలో స్వయం సమృద్ధిని సాధించే దిశగా అడుగులు వేసింది.

వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమకు కూడా శాస్త్రి పెద్దపీట వేశారు. పాల ఉత్పత్తులు వంటి సహకార ఉద్యమాలకు ఆయన సంపూర్ణ మద్దతు ఇచ్చారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో జాతీయ పాడి పరిశ్రమ అభివృద్ధి బోర్డు (ఎణడీ) ఏర్పాటుకు దారితీశారు. “ఆపరేషన్ ఫ్లడ్” వంటి కార్యక్రమాలకు ఇది పునాది అయి, దేశాన్ని పాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే అగ్రస్థానంలో నిలిపింది.

సామాజిక న్యాయం శాస్త్రి రాజకీయ దృష్టిలో ముఖ్యాంశం. భూ సంస్కరణల ద్వారా భూమిలేని రైతులకు న్యాయం చేయాలని, చిన్న రైతులను ఆదుకోవాలని ఆయన గట్టిగా నమ్మారు. సైనికుల సంక్షేమానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి, దేశ రక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు. 1965 యుద్ధ సమయంలో ఆయన నాయకత్వం దేశానికి ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది.

వ్యక్తిగత జీవితంలో శాస్త్రి అత్యంత సరళ జీవితం గడిపారు. 1928లో లలితా దేవిని వివాహం చేసుకుని, ఆరుగురు పిల్లలకు తండ్రిగా బాధ్యతలు నిర్వర్తించారు. తన కొడుకు మరణించినప్పుడు కూడా ప్రభుత్వ ప్రత్యేక హక్కులు వినియోగించకుండా, ఢిల్లీ వీధుల్లో సాధారణ ప్రజలలా నడిచిన సంఘటన ఆయన వినయానికి నిదర్శనం.నిజాయితీ పాలన, త్యాగభావం అనే విలువలను నేర్పిన నాయకుడిగా లాల్ బహుదూర్ శాస్త్రి భారత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు.

అయితే రాజకీయ విస్మరణ ఉన్నా, ప్రజల హృదయాల్లో మాత్రం శాస్త్రి ఇంకా జీవిస్తున్నారు. ఎందుకంటే ఆయన జీవితం ప్రజల జీవితానికి దగ్గరగా ఉంది. ఆయన విలాసవంతమైన భవనాల్లో కాదు, సామాన్యుల ఇళ్లలో గుర్తించబడే నాయకుడు. ఆయన వద్ద కోట్ల ఆస్తులు లేవు, రాజకీయ వారసత్వం లేదు. కానీ ఆయన వద్ద ఉన్నది ఒక అపూర్వమైన నైతిక బలం. అదే ఆయనను మహానేతగా నిలబెట్టింది.

మొన్న లాల్ బహదూర్ శాస్త్రి గారి వర్ధంతిని జరుపుకుంటున్నప్పుడు, పూలమాలలు వేసి, రెండు మాటలు మాట్లాడి ముందుకు వెళ్లిపోవడం సరిపోదు. ఆయన చూపిన మార్గాన్ని మనం ఎంతవరకు అనుసరిస్తున్నాం అన్నదే అసలు ప్రశ్న. “జై జవాన్ జై కిసాన్” అనే నినాదం ఈ రోజు కూడా ప్రాసంగికమే. కానీ సైనికుల పరిస్థితి, రైతుల పరిస్థితి నిజంగా మెరుగుపడిందా? ఈ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

మహానుభావా, మీరు భౌతికంగా ఈ లోకంలో లేకపోవచ్చు. కానీ మీరు చూపిన నిజాయితీ, వినయం, దేశభక్తి -- ఇవన్నీ ఇప్పటికీ మనకు దారి చూపగలవు. రాజకీయ పార్టీలు మిమ్మల్ని విస్మరించినా, ప్రజల మనసుల్లో మీరు పదిలంగా నిలిచే ఉంటారు. ఎందుకంటే చరిత్రలో నిజమైన నాయకులు అధికారంతో కాదు, విలువలతో గుర్తించబడతారు.

లాల్ బహదూర్ శాస్త్రి వర్ధంతి ఒక జ్ఞాపక దినం మాత్రమే కాదు,అది ఒక ఆత్మపరిశీలనకు పిలుపు. మన పాలన, మన రాజకీయాలు, మన సమాజం – ఇవన్నీ ఆయన విలువలకు ఎంత దగ్గరగా ఉన్నాయి అన్నదే ఈ రోజు మనం వేసుకోవాల్సిన ప్రశ్న. ఆ ప్రశ్నకు నిజాయితీగా సమాధానం చెప్పగలిగిన రోజే, ఆయనకు నిజమైన నివాళి అర్పించిన రోజు అవుతుంది.

**జై జవాన్.జై కిసాన్.**
**జై భారత్.**

# సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు

## - ముమ్మాటికీ విద్వేషపూరితమే అన్న మద్రాస్ హైకోర్టు



**చెన్నై,జనవరి21( వెలుతురు):** తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ 2023లో సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు ముమ్మాటికీ విద్వేష పూరితమైనవే అని మద్రాస్ హైకోర్టు తప్పుపట్టింది. ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు అప్పట్లో తీవ్ర దుమారం రేపిన సంగతి తెలిసిందే. తాజాగా దీనిపై మద్రాస్ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సనాతన ధర్మంపై ఉదయనిధి వ్యాఖ్యలు విద్వేషపూరిత ప్రసంగమేనని వ్యాఖ్యానించింది. ఉదయనిధి వ్యాఖ్యలను విమర్శిస్తూ.. భాజపా నేత అమిత్ మాలవీయ సోషల్ మీడియాలో పోస్టు పెట్టడంపై దాఖలైన కేసును హైకోర్టు కొట్టేసింది. ఉదయనిధి 2023లో చేసిన వ్యాఖ్యలను వ్యతిరేకిస్తూ.. మాలవీయ చేసిన పోస్టు నేరం కిందకు రాదని పేర్కొంది. సనాతన ధర్మాన్ని అనుసరించేవారే లక్ష్యంగా చేసిన రెచ్చగొట్టే ప్రసంగానికి అది ప్రతిస్పందన మాత్రమేనని స్పష్టం చేసింది. ఉదయనిధి ఉపయోగించిన పదజాలంపై అసహనం వ్యక్తంచేస్తూ.. ఆయన చేసిన వ్యాఖ్యలు విద్వేష పూరిత ప్రసంగం కిందకే వస్తాయని పేర్కొంది. తమిళనాడులో మంత్రి చేసిన వ్యాఖ్యలపై ఎలాంటి కేసు నమోదు కాలేదని, ఇతర రాష్ట్రాల్లో కొన్ని కేసులు నమోదైన విషయాన్ని ప్రస్తావించింది. సెప్టెంబరు 2023లో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. 'సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి' అని వ్యాఖ్యానించారు. ఇది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది.

# ఢిల్లీలో మరోమారు క్షీణించిన గాలి నాణ్యత

**న్యూఢిల్లీ,జనవరి21( వెలుతురు):** ఢిల్లీలో గాలి నాణ్యత మరింతగా క్షీణించాయి. గతంకంటే గాలి నాణ్యతలు కొంత మెరుగుపడినప్పటికీ.. ఎక్యూఐ స్థాయిలు వెరీపూర్ కేటగిరీలోనే కొనసాగతున్నాయి. బుధవారం ఉదయం 9 గంటలకు ఎక్యూఐ 339గా వద్ద నమోదైంది. దీంతో కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి (సిపిసిబి) వీటి స్థాయిల్ని వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. మంగళవారం ఎక్యూఐ 395 స్థాయిల వద్ద నమోదైంది. నిన్నటికంటే ఈరోజుకి గాలి నాణ్యతలు మెరుగుపడ్డాయని సిపిసిబి వెల్లడించింది. ఃూగా, ఢిల్లీలో 30 వాతావరణ పర్యవేక్షణా కేంద్రాల్లో గాలి నాణ్యతలు 'వెరీ పూర్' కేటగిరీలోనే నమోదయ్యాయి. ఎనిమిది కేంద్రాల్లో పూర్ కేటగిరీలో ఎక్యూఐ స్థాయిలు నమోదైనట్లు సమీర్ యాప్ సమాచారం తెలిపినట్లు సిపిసిబి పేర్కొంది. ఇక ఢిల్లీలో జహంగిర్‌పూర్‌లో గాలి నాణ్యతలు పేలవంగా నమోదయ్యాయి. అక్కడ ఎక్యూఐ స్థాయిలు 390గా నమోదైనట్లు సిపిసిబి పేర్కొంది.

## అబిడ్స్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు చేపట్టిన కె. పరుశురాం

**బషీర్ బాగ్ వెలుతురు 21 జనవరి :**



ఆబిడ్స్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి భద్రతల పరిరక్షణ కృషి చేస్తానని అబిడ్స్ నూతన ఇన్స్పెక్టర్ కె. పరశురాం అన్నారు సాధారణ బదిలీల్లో భాగంగా ఆబిడ్స్ ఇన్స్పెక్టర్ ఇమ్మానియేల్ బదిలీ కావడంతో ఆయన స్థానంలో పరుశురామ్ ను సోమవారం అబిడ్స్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారు ఈ మేరకు ఇన్స్పెక్టర్ ఇమ్మానియేల్ కొత్తగా వచ్చిన అబిడ్స్ ఇన్స్పెక్టర్ పరశురాంకు బాధ్యతలు అప్పజెప్పి పుష్పగుచ్ఛమిచ్చి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## హిమాయత్ నగర్ డివిజన్లో విజయవంతంగా పల్స్ పోలియో కార్యక్రమం



**హైదరాబాద్ వెలుతురు జనవరి 21:**
హిమాయత్ నగర్ డివిజన్ లోని ముత్యాల బాగ్ లో ఉన్న బస్తీ దవాఖానాలో బుధవారం రోజున ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో వ్యాక్సిన్ మందును వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ , డాక్టర్ శృతి, బస్తీ దవాఖాన సిబ్బంది ,కాంగ్రెస్ నాయకులు సందీప్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నేత మాసం గణేష్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం...







**కరీంనగర్ వెలుతురు జనవరి 21:**
39 వ డివిజన్ బిజెపి నాయకులు, ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి, కంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ ఆధ్వర్యంలో బుధవారం రోజున డివిజన్లోని వరసిద్ధి కాలనీ లొ శ్రీ శ్రీ శ్రీ బంగారు మైసమ్మ తల్లి గుడి దగ్గర ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. మెడికవర్ హాస్పిటల్, వాసన్ ఐ కేర్ కరీంనగర్ వారి సహకారంతో వైద్య శిబిరాన్ని డివిజన్లోని స్థానిక ప్రజల కోసం చేపట్టారు. ఈ వైద్య శిబిరంలో ఉచిత వైద్య పరీక్షలతో పాటు, బరువు, బిపి , జి ఆర్ బి ఎస్, ఈసీజీ, 2డి ఈకో, ఉచిత కంటి పరీక్షలు లను నిర్వహించారు. వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. డివిజన్ ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి వివిధ వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు అవసరమైన పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందించారు. ఇట్టి ఉచిత వైద్య శిబిర ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సునీల్ రావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిజెపి నేతలు, కార్యకర్తలు , డివిజన్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## లోయపల్లి గ్రామంలో ఇండ్ల మధ్యన శిథిల వ్యవస్థలో ఉన్న వాటర్ ట్యాంక్ ను తొలగించి ప్రమాదం జరగకుండా చూడాలి

**- లోయపల్లి గ్రామ 11వ వార్డు సభ్యుడు మిద్దె నవీన్ గౌడ్,**

**కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిద్దె రమేష్ గౌడ్**



**మంచాల వెలుతురు జనవరి 21:**
మంచాల మండలంలోయపల్లి గ్రామంలో ఇండ్ల మధ్యలో శిథిల వ్యవస్థలో ఉన్నవాటర్ ట్యాంక్ నుపరిశీలించిన గ్రామ 11వ వార్డు సభ్యుడు మిద్దె నవీన్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు మిద్దె ర మేష్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ శిథిల వ్యవస్థలో ఉన్న ట్యాంక్ ని కూల్చి తొలగించి చ ట్టుపక్కల వారినీ ప్రమాదం నుండి తప్పించాలని అన్నారు ఒకప్పుడు లోయపల్లి గ్రామంమొత్తా నికి నీరు అందించి నేడు శిథిలా వ్యవస్థలో ఉన్నపాత ట్యాంక్ ని వెంటనే నేలమట్టం చేసి చుట్టు పక్కల వారిని ప్రమాదం నుండి తప్పించాలని అలాగే ఇక్కడ ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గ్రామపం చాయతీకి ఆదాయంవచ్చే విధంగా ఏదైనా నిర్మాణంచేయాలని గ్రామ సర్పంచ్ మరియు గ్రామ పంచాయతీ కార్యదర్శి గారిని కోరుతున్నాం

## అబ్దుల్లాపూర్ మెట్ జిల్లా పరిషత్ పాఠశాలలో సాంఘిక శాస్త్ర ప్రతి పాప పరీక్షలు

**అబ్దుల్లాపూర్ మెట్ వెలుతురు జనవరి 21:**



అబ్దుల్లాపూర్ మెట్ జిల్లా పరిషత్ పాఠశాలలో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో హయత్ నగర్ మరియు అబ్దుల్లాపూర్ మెట్ రెండు మండలాల విద్యార్థులకు మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతి పాప పరీక్ష నిర్వహించడం జరిగింది ఇ పరీక్షలో 72 మంది విద్యార్థులు పాల్గొన్నారు విజేతలుగా నిలిచిన అబ్దుల్లాపూర్ మెట్ మరియు హయత్ నగర్ మండలాల విద్యార్థులకు అబ్దుల్లాపూర్ మండలం సర్పంచ్ శ్రీమతి విజయ శ్రీశైలం బహుమతులు అందజేయడం జరిగింది శ్రీశైలం బహుమతుల ఖర్చును విరాళముగా అందజేశారు ఈకార్యక్రమంలో ఎంఈఓ జగదీశ్వర్ జిహెచ్ఎం రమేష్ డి ఆర్ పి మహిపాల్ రెడ్డి ఆర్ పి రమాదేవి సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు స్వప్న కరుణ శోభ విజయ్ కుమార్ జంగయ్య తదిత రు లు పాల్గొనడం జరిగింది ఈ కా ర్యక్రమాన్ని మీలా విజయ్ కుమార్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# బీసీలను వంచించిన రేవంత్ సర్కార్

**- బీసీ పొలిటికల్ ఫ్రంట్ ధ్వజం.**

**బషీర్ బాగ్ వెలుతురు 21 జనవరి :**



రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల అనులుపై బిఆర్ఎస్, బిజెపి, కాంగ్రెస్ పార్టీలు తను వైఖరి స్పష్టంచేయాలని బీసీ పొలిటికల్ ఫ్రంట్ చైర్మన్ బాలగౌని బాలరాజ్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మూడు పార్టీలు అగ్రవర్ణ దోపిడీ పార్టీలుగా వ్యవహరిస్తూ బీసీలను నట్టేట ముంచుతున్నాయని ఆరోపించారు. బుధవారం హైదరాబాద్ బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఎస్ దుర్గయ్య గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో బాలరాజ్ గౌడ్ తో పాటు రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్ తో కలసి మాట్లాడారుడకామారెడ్డి బీసీ డిక్లరేషన్ ను తుంగల తొక్కి బీసీలను మరోసారి నయవంచన చేసిన రేవంత్ రెడ్డి సర్కారని వారు ధ్వజమెత్తారు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అనులుచేయకుండా మున్సిపల్ ఎన్నికలు ఎలా నిర్వహిస్తారని ప్రశ్నించారు. మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో బీసీల రిజర్వేషన్లు 17శాతానికి తగ్గించి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అయినా బీసీ ఉద్యమం ఫలితంగా బీసీలు చైతన్యవంతులై జనరల్ స్థానాల్లో సైతం సగానికిపైగా గెలువడం శుభపరిణామనున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా నోటిఫికేషన్ వస్తే, మరుసటిరోజు నుంచే రాష్ట్రవ్యాప్తంగా బస్సుయాత్ర చేపడుతానున్నారు. ఈ యాత్రలో భాగంగా బీసీలను మరింత చైతన్యవంతం చేసి గ్రామపంచాయతీ ఎన్నికల తరహాలోనే మున్సిపల్ ఎన్నికల్లో జనరల్ స్థానాల్లో బిసిలు పోటీ చేయాలని ఆయన పిలుపునిస్తామన్నారు. అగ్రవర్ణాలు బిసి రిజర్వేషన్లపై కుట్ర పన్నుతున్నాయని విమర్శించారు. రానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిసి రిజర్వేషన్ల బిల్లును తొమ్మిదో షెడ్యూల్లో చేర్చేలా కాంగ్రెస్, బిజెపి పార్టీల పై ఒత్తిడి పెంచేలా పోరాడుతామన్నారు. బిసిల రిజర్వేషన్ల స్పందించకుండా బి.ఆర్ఎస్, కాంగ్రెస్పరస్పరం విమర్శించుంటూ రాజకీయ పబ్బం గడుపుతున్నాయని విమర్శించారు. కృష్ణ జలాలపై మాట్లాడుతున్న కెసిఆర్ కు బిసిల రిజర్వేషన్లపై మౌనంగా ఉండటం విచారకరమన్నారు. బిసిలు 42శాతం రిజర్వేషన్లు సాధించేంతవరకు తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. సమావేశంలో సమావేశంలో రాష్ట్ర కన్వీనర్స్ బైరు శేఖర్ గంగపుత్ర ,యెలికట్టె విజయ్ కుమార్ గౌడ్,అంబాల నారాయణ గౌడ్, గోలి గిరి రజక, సింగం నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రజావాణి

**- వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 21:**
జిల్లాలోని దివ్యాంగులకు ఉన్న సమస్యలు తెలుసుకొని పరిష్కరించడానికి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం ఐ.డి. ఒ.సి సమావేశ మందిరంలో ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. దివ్యాంగుల సమస్యలు దరఖాస్తు రూపములో ఇచ్చుకోడానికి జనవరి 21న ప్రత్యేక ప్రజావాణి నిర్వహించనున్నట్లు ఇదివరకే జిల్లాలోని దివ్యాంగులకు ఆయా మాధ్యమాల ద్వారా సమాచారం ఇవ్వడం జరిగింది. దీనికి అనుగుణంగా బుధవారం జిల్లా సంక్షేమ శాఖ, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో అందరూ జిల్లా అధికారుల సమక్షంలో ఐ.డి.ఓ .సి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దివ్యాంగుల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. సదరం సర్టిఫికెట్లు, పింఛన్లు, మూడు చక్రాల వాహనాలు, ఇందిరమ్మ ఇళ్లు, గృహ జ్యోతి, ఉపాధి తదితర మంజూరు చేయాల్సిందిగా కోరుతూ 140 మంది దివ్యాంగులు దరఖాస్తులు చేసుకున్నారు. అనంతరం పట్టణంలోని బాలసదనం కు పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి తన స్వంత డబ్బుతో ఎలక్ట్రిక్ గ్రైండర్ ను కొని ఇవ్వగా అది జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా సంక్షేమ అధికారి అందుకున్నారు. జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమం నిర్వహించడం పై సమాఖ్య అధ్యక్షుడు మీసాల మోహన్, దివ్యాంగులు కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటివరకు దివ్యాంగుల సమస్యల పట్ల ఇంతగా శ్రద్ధ ఏ కలెక్టర్ చూపించలేదని, వికలాంగుల సమస్యలు పరిష్కరిస్తున్నందుకు ఈరోజు చాలా సంతోషకరంగా ఉన్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి, జిల్లా సంక్షేమ అధికారి సుధారాణి, జిల్లా అధికారులు ఉన్నారు.

## ఉపాధి హామీ లక్ష్యాలను పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 21:**
మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిర్దేశించిన పనిదినాలు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మండల అభివృద్ధి.అధికారులు, పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది తో ఉపాధి హామీ పనుల గ్రౌండింగ్ పై ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ పలు సూచనలు చేశారు. వనపర్తి జిల్లాకు ఈ ఆర్థిక సంవత్సరంలో 14.89 లక్షల పనిదినాలు చేసేందుకు లక్ష్యంగా నిర్దేశించడం జరిగిందని, ఇప్పటి వరకు కేవలం 8.93 లక్షల పని దినాలు (60) శాతం పూర్తి చేయడం జరిగిందని మార్చి, 31లోపు లేబర్ పనిదినాలు పూర్తి చేయాల్సి ఉందన్నారు. లేబర్ పనిదినాలు లక్ష్యం మేరకు పూర్తి చేస్తే దాదాపు 29 కోట్ల మెటీరియల్ కాంపోనెంట్ మంజూరు అవుతాయని వాటి ద్వారా గ్రామ పంచాయతీ భవనాలు, సి సి రోడ్లు, పాఠశాలల నిర్మాణాలు చేపట్టవచ్చని తెలిపారు. గ్రామాలలో ఉపాధి హామీ రోజువారీ పనిదినాలు పెంచి మార్చి 31 లోపు లక్ష్యం మేరకు పూర్తి చేయాలని ఆదేశించారు. మెటీరియల్ కాంపోనెంట్ ద్వారా మంజూరు అయిన గ్రామ పంచాయతీ, అంగన్వాడీ భవన నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ఇప్పటి వరకు ఇంకా పనులు ప్రారంభించని గ్రామాల్లో వెంటనే పనులు ప్రారంభించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖకు యూనియన్ బ్యాంక్ సి.ఎస్.ఆర్ నిధుల ద్వారా పాఠశాలల్లో మౌలిక వసతులకల్పనకు ఇచ్చిన పనులు త్వరగా పూర్తి చేయించాలని సూచించారు. ఈ.జి. ఎస్ కింద పాఠశాలల్లో మరుగుదొడ్లు, కిచెన్ షెడ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయించాలని సూచించారు. సామాజిక తనిఖీల్లో భాగంగ లేవనెత్తిన అభ్యంతరాలు (పెరా) కు సమాధానాలు రాసి క్లియర్ చేయించాలని కలెక్టర్ ఎంపీడీఓ లను ఆదేశించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ యాదయ్య, పి.డి. డీఆర్డీఓ ఉమాదేవి, పంచాయతీ రాజ్ ఈ.ఈ విజయ్ కుమార్, డి.ఈ. అశోక్ , అసిస్టెంట్ పి. డి సుల్తాన్, ఎంపీడీఓ లు, ఎ. ఇ లు, తదితరులు పాల్గొన్నారు.



పోచంపల్లి మున్సిపాల్టీ అభివృద్ధికి 15 కోట్ల రూపాయల నిధులతో మంజూరైన పలు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నారాయణగిరి వద్ద కల్వర్ట్, స్మశాన వాటిక నిర్మాణ పనులకు శంకుస్థాపన

సీతవానిగూడెం కాలనీలో స్మశాన వాటిక, మాధవ నగర్ కలని పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

మాధవరెడ్డి చౌరస్తా అభివృద్ధి పనులకు, కమ్యూనిటీ హాల్ భవనముకు శంకుస్థాపన

ప్రభుత్వ దవాఖాన వద్ద సిసి రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులకు పద్మ నగర్ పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

రేవనపల్లి వద్ద కల్వర్ట్, సీసీ రోడ్లు నిర్మాణ పనులకు శంకుస్థాపన

2దీఎఖ కాలనీ అభివృద్ధి పనులకు ముక్తాపూర్ చెరువు కట్ట అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**పోచంపల్లి వెలుతురు జనవరి 21:**

## మంచాల తెలంగాణ పబ్లిక్ పాఠశాలను సందర్శించిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి



**మంచాల వెలుతురు జనవరి 21:**
మంచాల మండలం కేంద్రంలోని నిర్మాణం అవుతున్న తెలంగాణ పబ్లిక్ పాఠశాలను సంద ర్శించిన విద్యా కమిషన్ చైర్మన్ ఆకునూరి మురళి ప్రభుత్వ జూనియర్ కళాశా లలో కొత్తగా రెండంతస్తుల భవనా లను ఏర్పాటుకు కళాశాలలో బాక్స్ క్రికెట్ ఏర్పాటును మరియు వాలీ బాల్ కొక్కోకబడ్డీ సెటిల్ బ్యాట్మెంటల్ కోర్ట్ లను అథ్లెటిక్స్ గేమ్స్ లను కొరకు గ్రౌండ్ అభివృద్ధి పరచుటకు సలహా సూచనలు ఇవ్వడం జరిగింది గ్రౌండ్ లో ఉన్న ఎలక్ట్రిక్ పోల్స్ తొలగించాలని తెలియజేశారు మరియు ప్రభుత్వ బాలుర మరియు బాలికల ఉన్నతపాఠశాలలో అభి వృద్ధి ప నులను సమీక్షించారు అలా గే బాలికల ఉన్నంత పాఠశాల నాలుగు రూములను ప్రభుత్వ బిసి బాలికల హాస్టల్ కొరకు కేటాయిస్తూ ఆ బిల్డింగ్ పై మరొక్క అంతస్తు వేసిరూములు వేయుటకు నిర్ణయించారు ఈ కార్యక్రమంలో మంచాల మండల విద్యాధికారి రాందాస్ కళాశాల ప్రిన్సిపల్ తిరుపతయ్య ఉన్నత పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు తెలంగాణ పబ్లిక్ పాఠశాల మంచాల కన్వీనర్ ఆర్ నారాయణ రెడ్డి బాలికల ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు ఝాన్సీరాణి ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు రూబియాన వెనుకబడిన తరగతుల సంక్షేమ అభివృద్ధి అధికారి రమేష్ మంచాల బాలికల హాస్టల్ వార్డెన్ శశిరేఖ ప్రాథమిక పాఠశాల నారా యణరెడ్డి వాణి సలీంఖాన్ తుల్జా రాం ఆనంద్ నరసింహ జంగయ్య జంగయ్య విద్యా కమిటీ సభ్యులు అశ్వాల బాలరాజ్ సుధాకర్ శ్రీనివాస్ రెడ్డి లింగం గీత సంకీర్తన విజయ ముత్యాలు సువర్ణ తదితరులు పాల్గొన్నారు

## ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపాల స్వామి జాతర బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్ విడుదల చేసిన గ్రామసర్పంచ్ మానిపాటి శోభాకుమార్, ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్

**మంచాల వెలుతురు జనవరి 21:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలో ఈనెల 30 వ తేదీ నుండి ప్రారంభమయ్యే శ్రీశ్రీశ్రీ వేణు గోపాలస్వామిజాతర బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల గురించి బుధవారం రోజున గ్రామసర్పంచ్ మానిపాటి శోభా కు మార్ ఉపసర్పంచ్ నూకంరాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో వార్డు సభ్యులు గ్రామ పెద్దలతో కలిసి రామాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం శ్రీశ్రీ శ్రీ వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మోత్సవాలవాల్ పోస్టర్ విడుదల చేశారుఈ సందర్భంగా గ్రామసర్పంచ్ మానిపాటి శోభా కుమార్ ఉపసర్పంచ్ నూకం రాజు ముదిరాజ్ మాట్లాడుతూ ఈనెల జనవరి 30వ తేదీ నుండి వేణుగోపాలస్వామి జాతర బ్రహ్మోత్సవ కార్యక్రమాలు మొదలవుతాయి అని అన్నారు జనవరి 30వ తేదీ శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు కలశస్థాపన అంకురార్పణ రక్షాబంధనం కార్యక్రమం31వ తేదీ శనివారం రోజు ఉదయం 8 గంటలకు అగ్నిప్రతిష్టాపన ధ్వజరోహణం గరుడ మూద కార్యక్రమాలు సాయంత్రం 5 గంటలకు అశ్వవాహనం రాత్రి 8 గంటలకు శ్రీవేణు గోపాల స్వామివారి కల్యాణ మహోత్సవం జరుగుతుంది ఫిబ్రవరి1వ తేదీ ఆదివారం రోజు ఉదయం ఎనిమిది గంటలకు హోమం బలిహరణ సాయంత్రం 5 గంటలకు పల్లకి సేవ రాత్రి 8 గంటలకు రథంగహోమం జరుగుతుంది 2వ తేదీ సోమవారం రోజు



ఆరుట్ల గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ వేణుగోపా ల స్వామి జాతర మహోత్సవాల ఏర్పాట్ల సమావేశంలో మాట్లాడుతు న్న గ్రామ సర్పంచ్ మానిపాటి శోభా కుమార్, ఉప సర్పంచ్ నుకం రాజు ముదిరాజ్

ఉదయం7గంటలకు వేణుగోపా లస్వా మి రథోత్సవం ప్రారంభం అవుతుంది అని అన్నారు 3వతేదీ మంగళవారం రోజు ఉదయం హో మం కార్యక్రమం ఉంటుంది సాయంత్రం 5 గంటలకు నాగవల్లి సేవ రాత్రి 8 గంటలకు పూర్ణాహు తినాగవల్లి కార్యక్రమాలు ఉంటాయి అన్నారు కావున గ్రామంలోని పెద్దలు వివిధ సంఘాల యు వకులు కులసంఘాల పెద్దలు పెద్దఎత్తున జాతర ఉత్సవాలో పాల్గొని శ్రీశ్రీశ్రీ గోపాలస్వామి జా తర బ్రహ్మోత్సవాలు విజయవంతంచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ కార్యదర్శి చిలుకల వెంకటేష్ మంచాల సహకార సంఘం మాజీ చైర్మన్ మొద్దు సికిందర్ రెడ్డి ఆరుట్ల మాజీ ఎంపిటిసి చీరాల రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యుడు కంబాలపల్లి బుగ్గరాములు గ్రామపెద్దలు కావలి బుగ్గరాములు ముదిరాజ్ లొంగరి మారయ్య రావుల చంద్రయ్య మాదుగు ల కృష్ణ గౌడ్ కొంగర వెంకటరెడ్డి దంటు మధుసూదన్ రెడ్డి చింతం రఘుపతి కంబాల పల్లిభాస్కర్ ఎండి జానీపాషా మంకు అంజయ్య మెండు వెంకట్ రెడ్డి గ్రామపంచాయతీ వార్డు సభ్యులు పంది శేఖర్ కొండిగారి శ్రావణ్ అనంగాల్ల జగన్నాథం మంకు మమత వినోద్ మంద మాధవి మోహన్ రెడ్డి పున్నంరాము మానిపాటి భానుప్రసాద్ మాదుగుల బాలమని కృష్ణ గౌడ్ మొగ్రి పద్మ ఐల య్య మహమ్మద్ ఇమ్రాన్ ఖాన్ లాలగారి మణెమ్మ సాతిరి సత్యం గ్రామంలోని పెద్దలు యువ కులు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన

**- ఎస్సై తేజం రెడ్డి**





**గుండాల జనవరి 21 (వెలుతురు):**
రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా గుండాల మండలంలోని జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ తేజం రెడ్డి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ధరించడం,సీట్‌బెల్ట్ వినియోగం,వేగ నియంత్రణ,జీబ్రా క్రాసింగ్ ప్రాధాన్యత వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. చిన్న వయసు నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వృత్తి లోనే కాదు... ధైర్యం లో కూడ నేనే ..ముందు అనే గ్రామపంచాయితీ వర్కర్ మంద శంకర్





**నార్కట్ పల్లి వెలుతురు జనవరి 21:**
నార్కట్ పల్లి మేజర్ గ్రామ పంచాయతీ సూపర్ వైజర్ మంద శంకర్ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ సూచన మేరకు బుధవారం రోజు తమ సిబ్బంది వృత్తి వృత్య ఎంపీడీఓ కార్యాలయంలో పారిశుద్ధ్య పనులు నిర్వర్తిస్తున్న క్రమంలో విష సర్పం చూసి భయాందోళనకు గురైన సిబ్బంది తమ సూపర్ వైజర్ శంకర్ కి సమాచారం ఇవ్వడంతో ఆ విష సర్పం నీ అక్కడనుంచి దూరంగా చెట్లపొదల్లో వదిలేసినారు. గ్రామ పంచాయతీ సిబ్బంది మంద శంకర్ కి కృతజ్ఞతలు తెలిపారు

## సిరిపురంలో ఘనంగా మార్కండేయ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 21:**
మండలంలోని సిరిపురం గ్రామంలో మార్కండేయ స్వామి జయంతి సందర్భంగా మార్కండేయగుడిలో ప్రత్యేక పూజలు ఉత్సవ కమిటీ మరియు నిర్మాణ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు.పద్మశాలి కుల దైవమైన భక్త మార్కండేయను భక్తిశ్రద్ధలతో కొలిచి,తీర్థ ప్రసాదాలు అందుకున్నారు. ఈ వేడుకలలో గ్రామ ఉపసర్పంచ్ మూడుదుడ్ల అనూష రమేష్,మాజీ ఉపసర్పంచ్,వార్డ్ మెంబర్ పున్న వెంకటేశం,వార్డు సభ్యులు జెల్ల సూర్య కళ శ్రీనాథం,సంఘశెట్టి మహేష్, నిర్మాణ కమిటీ అధ్యక్షులు గుండు రాములు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు రాపోలు విశ్వనాథం,పద్మశాలి సంఘం అధ్యక్షులు జెల్ల శ్రీనివాసు, మాజీ సర్పంచ్ అప్పం లక్ష్మి నర్సు,బడుగు రమేష్,పున్నవెంకటేశం,మిర్యాల భాస్కర్,భారత మృత్యుంజయ, సాయిని శేఖర్,రాపోలు లక్ష్మమ్మ సత్తయ్య, జెల్లా లక్ష్మీనారాయణ, రాపోలు రమేష్,కొంగరి వెంకటేశం, రాపోలు శ్రీశైలం,పున్న పిచ్చయ్య మరియు గ్రామ ప్రముఖులు,కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భక్త మార్కండేయ జయంతి వేడుకలు



**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 21:**
పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పద్మశాలి కాలనీలో మార్కండేయ మహర్షి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పద్మశాలి కులస్తులందరూ ఎంతో భక్తి శ్రద్ధలతో భక్త మార్కండేయకు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల బాంధవులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు రచ్చ యాదగిరి, ఉపాధ్యక్షులు సూరెపెల్లి యాదగిరి, ప్రధాన కార్యదర్శి కైరంకొండ నాగభూషణం,బోడ మార్కండేయ, వనం విఠల్,కొంగరి నరసింహ, మహేశ్వరం అశోక్,చిందం ఉమాకాంతం,గంజి చంద్రయ్య, దొంత సత్తయ్య,గంగుల మురళి,దొంత నాగరాజు, అశోక్, నారాయణ,అంబదాస్,గండూరి నరేష్,సూరెపేల్లి జగన్,ధనంజయ,యాదగిరి,రవి, రమేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారులకు 1104 యూనియన్ డైరీ అందజేత



**మునుగోడు, జనవరి 21 (వెలుతురు):**
మునుగోడు సబ్ డివిజన్ పరిధిలో 1104 యూనియన్ ఆధ్వర్యంలో విద్యుత్ శాఖ అధికారులకు నూతన సంవత్సర డైరీలను అందజేశారు. ఈ సందర్భంగా మునుగోడు ఏడిఈ అశోక్ కుమార్, జేఏఓ బాలాజీ నాయక్, ఏఈ నరేందర్ గారికి యూనియన్ నాయకులు డైరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ జాయింట్ సెక్రటరీ లింగస్వామి,ట్రెజరర్ షరీఫ్ పాషా,సబ్ డివిజన్ అధ్యక్షులు కోరుపోలు అశోక్,సెక్షన్ లీడర్ రమేష్,సజ్జు పాషా, అద్దంకి వెంకన్న,శంకరయ్య,లింగస్వామి పాల్గొన్నారు. అలాగే సబ్ ఇంజనీర్లు సంతోష్, వరుణ్ సాయి,గోపి,సైదమ్మ వెంకటరమణ, పరమేష్, చంద్రమౌళి, మురళి మోహన్,కృష్ణ, మల్లేష్ తదితరులు హాజరయ్యారు.

# గురుకులం పిలుస్తోంది..




- 5నుంచి 9 తరగతి వరకు ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం
- జనవరి 25 వరకు దరఖాస్తుకు గడువు
- ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష

**వనపర్తి, వెలుతురు ప్రతినిధి జనవరి 21:**
ప్రభుత్వ గురుకుల విద్యాలయాల్లో 202627 విద్యాసంవత్సరానికి ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తుంది. ఈ మేరకు రాష్ట్ర విద్యాశాఖ అధికారులు ఇటీవల ప్రవేశాలకు సంబంధించిన నోటిఫికేషన్ను విడుదల చేశారు. 5 నుంచి 9వ తరగతిలో చేరే విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికి తీయడానికి ఈ గురుకుల విద్యాలయాలు ఎంతగానో దోహ్దపడుతున్నాయి. ఆంగ్ల మాధ్యమంలో బోధిస్తూ విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నారు. విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్ ప్రాతిపదికన సీటు కేటాయించనున్నారు. జిల్లాలోని చిట్యాల, కడుకుంట్ల, పెబ్బేరు, వెల్టూరు గురుకులాల్లో అడ్మిషన్ పొందేందుకు అర్హత పరీక్ష నిర్వహించి ప్రవేశాలు కల్పించేందుకు జిల్లా అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

**అవసరమైన సర్టిఫికెట్లు..**

ప్రస్తుతం చదువుతున్న పాఠశాల నుంచి బోనఫైడ్ లేదా జనన ధ్రువీకరణ పత్రం, ఆధార్, కులం, ఆదాయం జిరాక్స్, పాస్పోటోతో సమీప మీసేవా కేంద్రంలో సంప్రదించాలి. గ్రామీణ ప్రజల వార్షిక ఆదాయం రూ. 1.50 లక్షలు, పట్టణ ప్రజల వార్షిక ఆదాయం రూ. 2 లక్షలలోపు ఉన్న వారు అర్హులు. గురుకులాల్లో మెరుగైన విద్యాబోధన ఉంటుంది. గురుకులాల్లో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. అన్ని పత్రాలతో మీసేవ కేంద్రాలకు వెళ్లి ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి.



**జి. ప్రశాంతి, ఎంజేపీ బాలుర ప్రిన్సిపాల్, చిట్యాల**

ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తులకు చివరి గడువుగా నిర్ణయించారు. ఫిబ్రవరి 22న ప్రవేశ పరీక్ష ఉంటుంది. దరఖాస్తు చేసుకోవాలనుకునే విద్యార్థులు డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ.టీజీసెట్. సీజీజీ. జీఓవీ. ఇన్ అనే వెబ్సైట్ లేదా మీ సేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చు.

## ఆధిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలని నార్కెట్ పల్లి ఎస్ఐ కి వినతి పత్రం

- నార్కట్పల్లి నూతన ఎస్సై విష్ణు ను సన్మానించడం జరిగింది.
- గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పాలి.
- పల్లగొర్ల మోదీరాందేవ్





**నార్కెట్ పల్లి వెలుతురు న్యూస్ జనవరి 21:**
జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ల ఉన్నందున గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పి పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని నార్కట్పల్లికి నూతనంగా వచ్చిన ఎస్ ఐ విష్ణు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. తదనంతరం వారిని సన్మానించారు. బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్ ఎడ్ల మహాలింగం,రమేష్ చారి, వారు మాట్లాడుతూ జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా,న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, గ్రామాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరడం జరిగింది. పోలీస్ పికెట్ల ఏర్పాటు జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబంధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలి. ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలి. ప్రజల భయాందోళన నివారణకై గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసుకోవాలి. కుల, రాజకీయ ఆధిపత్య నియంత్రణ: గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. స్వేచ్ఛా ఓటు హక్కు: ప్రజలు తమ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలి. ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలి. నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మందు, డబ్బు పంపిణీ నివారణ: ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలి. జిల్లా ఎస్పీ ని కోరడం జరిగింది. ఈ సమావేశంలో బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్, బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంఘం నాయకులు రమేష్ చారి, సూరయ్య,మణిల్, తదితరులు పాల్గొన్నారు.

## మేడారంలో జాతర సందడి

- భారీగా తరలి వస్తున్న భక్త జనం
- ఘనంగా మండమెలిగె పండగ నిర్వహణ
- గద్దెల వద్ద పూజులరు ప్రత్యేక పూజలు

**ములుగు,జనవరి21 వెలుతురు:**
మేడారం సమ్మక్క సారలమ్మ దేవతల మండ మెలిగే పండుగను పూజారులు - అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారంఉదయాన్నే మేడారం సమ్మక్క దేవత పూజరులు సిద్దబోయిన, కొక్కెర, మ్లలెల, వంశీయులు, నె రాలమ్మ పూజారులు కాక వంశీయులు వారి వారి ఇళ్లను శుభ్రం చేసుకున్నారు. అనంతరం పిల్లాపాపలతో సహా పవిత్ర స్నానాలు చేశారు. సమ్మక్క పూజారులు మేడారం గుడికి సారల మ్మపూజారులు కన్నెపెల్లి గుడికి వెళ్లి గుడులను పవిత్ర గోదావరి జలంతో శుద్ధి చేశారు. అనంతరం సమ్మక్క పూజారి ఆయన సిద్ధబో యిన నితిన్, సారలమ్మ పూజారి అయిన కాక సారయ్య



ఇండ్ల వద్ద డోలు వాయిద్యాల నడుమ మామిడాకు తోరణాలను కట్టారు. అక్కడినుం డి పూజారులు ఆడపడుచులు (ఆడబిడ్డలు) పూజా సామగ్రితో మంగళ హారతులతో ఆయా గుడులకు చేరుకున్నారు. ఆడబిడ్డలు అడవి నుంచి తెచ్చిన పుట్ట మన్నుతో గుడులను అలికి ముగ్గులు వేశారు. అనంతరం పూజారులు డోలు వాయిద్యాల నడుమ బొడ్రాయి, ముత్యా లమ్మ, భూలక్ష్మి, మహాలక్ష్మి లకు నూతన వస్త్రా లు పెట్టి పసుపు కుంకుమ పెట్టి కొబ్బరికాయలు కొట్టి పూజలు చేశారు. అక్కడ నుంచి నేరుగా ఆలయం ముందు బురికా స్తంభాలతో తోరణా నికి చీడపీడలు రాకుండా కోడిపిల్ల, సొరకాయ, మిరపకాయ, మామిడి, వేప మండలు కట్టి తోరణం కట్టారు. అనంతరం గ్రామ పొలిమే రలల్లో బూరిక చెట్లతో తోరణాలు కట్టారు. సాయంత్రం డోలు వాయిద్యాల నడుమ గద్దెల వద్దకు చేరుకొని రహస్య పూజలు చేశారు. దీంతో మహాజాతరకు అంతా సిద్ధమ ని పూజారులు తెలిపారు. ఇదిలావుంటే గత వారం రోజులుగా భక్తుల పెద్ద ఎత్తున పోటెత్తారు. భారీగా తరలి వస్తున్నారు. దీంతో పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.



# కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి సంకల్పానికి కదులుతున్న పల్లెలు

- **బెల్ట్ షాపు రహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవడానికి ర్యాలీలు**
- **చాటుమాటుగా కిరాణా షాపుల్లో మద్యం అమ్ముతున్న వాళ్లకి యూత్ కౌన్సిలింగ్**
- **మద్యం నియంత్రణ దిశగా మునుగోడు లో మారుతున్న ముఖచిత్రం**




గట్టుప్పల్ వెలుతురు జనవరి 21:
మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణపై మద్యం షాపుల సమయపాలన పై వెనక్కి తగ్గేదే లేదని తమ వద్దకు వచ్చిన మద్యం వ్యాపారులకు తేల్చి చెప్పిన గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారి సంకల్పానికి మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా భారీ స్పందన వస్తుంది... ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం ఎందుకని పొద్దంతా మీరు తాగిన తర్వాతే ప్రజలకు తాపించడని మద్యం వ్యాపారులను ఉద్దేశించి అన్న మాటలకు ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు, చదువుకున్న మేధావులు, సామాజిక అనుభవజ్ఞులు శభాష్ అంటున్నారు.. రాజగోపాల్ రెడ్డి గారు మద్యం విషయంలో మాట్లాడే మాటలు అక్షర సత్యాలని మద్యం మహమ్మారి వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడ్డాయాని, గ్రామాలలో యుక్త వయసులోనే మహిళలు విదవలు గా మారుతున్నారని సోషల్ మీడియా వేదికల ద్వారా ప్రజలు తమ అభిప్రాయాన్ని చెబుతున్నారు...

2018లో తాను మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యుడి గా గెలిచిన తర్వాత గ్రామాలలో బెల్ట్ షాపులను నిర్మూలిస్తానని మునుగోడు నియోజకవర్గ ప్రజలకు హామీ ఇచ్చారు..గెలవగానే బెల్ట్ షాపులను నిర్మూలించాలని పిలుపునిచ్చారు..ఆ పిలుపు అందుకున్న కొన్ని గ్రామ పంచాయతీలు గ్రామ సభ తీర్మానం చేసి బెల్ట్ షాపులను నిర్మూలించాయి.. బెల్టు షాపులను నిర్మూలించిన గ్రామాలకు తన మాతృమూర్తి కోమటిరెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ తరఫున ఐదు లక్షల ఆర్థిక సహాయం కూడా చేశారు.. కానీ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండడం వల్ల గ్రామాలలో బెల్ట్ షాపుల నిర్మూలన అనేది సక్సెస్ కాలేదు... తిరిగి 2023లో గెలిచిన తర్వాత మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల నిర్మూలన లేకుండా చేశారు.. అక్కడితో ఆగకుండా నూతన మద్యం పాలసీ రాగానే మునుగోడు నియోజకవర్గంలో వైన్ షాపులు దక్కించుకునే వాళ్లకు పలు సూచనలు చేశారు ఆ సూచనల ప్రకారం మధ్యాహ్నం ఒంటిగంటకు మాత్రమే వైన్ షాపులు తెరవాలని, సాయంత్రం 6 గంటల తరవాతే పర్మిట్ రూములను ప్రారంభించాలని ఆదేశించారు... గౌరవ ఎమ్మెల్యే గారి ఆదేశాల మేరకు మునుగోడులో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయపాలన కొనసాగుతోంది..

అయితే ఇటీవల కొందరు మద్యం షాపుల యజమానులు సమయపాలనలో కొద్దిగా మార్పులు తీసుకురావాలని కోరడానికి రావడంతో మద్యం షాపుల సమయపాలనలో ఎటువంటి మార్పు ఉండదని మద్యం వ్యాపారులకు తెగేసి చెప్పారు.. తాము ఎన్నుకున్న తమ నాయకుడు ప్రజల ఆరోగ్యం పట్ల కమిట్మెంట్తో పని చేస్తున్న విధానాన్ని చూసి ఆయన సంకల్పానికి అనుగుణంగా మునుగోడు నియోజకవర్గం లోని గ్రామాలలో చాటుమాటుగా బెల్ట్ షాపులను నిర్వహించొద్దని ర్యాలీలు నిర్వహిస్తున్నారు.. గట్టుప్పల్ మండలం వెల్మకన్నే గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహించద్దని ర్యాలీ తీస్తూ ప్రతి ఒక్క కిరాణా షాప్ యజమాని దగ్గరికి వెళ్లి రాజగోపాల్ రెడ్డి గారి సంకల్పానికి మద్దతుగా ఉండాలని, ఎట్టి పరిస్థితుల్లో చాటుమాటుగా మద్యం అమ్మకాలు జరిపితే ఊరుకోమని కౌన్సిలింగ్ ఇస్తున్నారు.

ప్రకృతికి అనుగుణంగా మనిషి జీవన విధానం కొనసాగుతోంది సూర్యోదయం నుండి సూర్యాస్తమయం వరకు మనిషి కష్టపడి పని చేయాలని ప్రకృతి నేర్పింది.. ఎన్నో వేల తరాలు ఆ ప్రకృతి నియమాలకు కట్టుబడే జీవనాన్ని కొనసాగిస్తూ తరువాతి తరానికి ఆ జీవన విధానాన్ని అందించారు... కానీ ప్రకృతి విధానానికి విరుద్ధంగా సూర్యోదయం నుంచి తాగడం మొదలుపెడుతున్నారు పనిచేసుకొని పైసలు సంపాదిస్తూ భార్య పిల్లల్ని సాకాల్సిన సమయాన్ని తాగుడుకు కేటాయిస్తూ బానిసలుగా మారి కుటుంబాలను ఆర్థికంగా ఆరోగ్యంగా దెబ్బ తీసుకుంటున్నారు.. సూర్యోదయం నుండి తాగే విధానానికి స్వస్తి పలికి ప్రజలు పొద్దంతా పనిచేసుకున్న తర్వాతే తాగుడు గురించి ఆలోచించాలనే సంకల్పంతోనే మునుగోడు నియోజకవర్గంలో మద్యం నియంత్రణ మద్యం షాపుల సమయాలలో మార్పు విధానాన్ని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు తీసుకొచ్చారు.. తాను తాగుడుకు వ్యతిరేకం కాదని పొద్దస్తమానం పనిచేయకుండా అతిగా తాగే విధానానికి మాత్రమే వ్యతిరేకమని ఎన్నో వేదికల మీద స్పష్టం చేశారు..ప్రజల ఆరోగ్యాలను దెబ్బతీసే వ్యాపారం మంచిదికాదని వైన్ షాపుల యజమానులకు కౌన్సిలింగ్ ఇచ్చారు..అక్కడితో ఆగకుండా మొదట మనం పాటిస్తేనే ప్రజలు పాటిస్తారని తనతో పాటు తిరిగే తన అనుచరులకు అభిమానులను కూడా పగటిపూట మద్యం సేవించొద్దని హుకుం జారీ చేయడంతో నాయకులు అభిమానులు కూడా పగటి పూట మద్యం తీసుకొనే విధానానికి స్వస్తి పలికారు...

# ఆరుట్ల తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో ప్రస్తుతం పని చేస్తున్న వంట కార్మికులనే కొనసాగించాలి సిఐటియు



**మంచాల వెలుతురు జనవరి 21:**
మంచాల మండలం ఆరుట్ల గ్రామంలోని తెలంగాణ పబ్లిక్ పాఠశాలలో ప్రస్తుతంపని చేస్తున్న వంటకార్మికులనే కొనసాగించాలని మధ్యాహ్నం భోజనం పథకం యూనియన్ సిఐటియు జిల్లా రాష్ట్ర అధ్యక్షురాలు వై స్వప్న డిమాండ్ చేశారుఈ మేరకు తెలంగాణ పబ్లిక్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు సిద్ధగోని గిరిధర్ గౌడ్ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఆమెమా ట్లాడుతూ ఆరుట్ల గ్రామంలోని అన్ని పాఠశాలలను ఒకే దగ్గర చేర్చి తెలంగాణ పబ్లిక్ పాఠశాల పేరుతో నిర్వ హిస్తున్నారు ఇందులో వంట పని చేయడానికి కొత్తగా వంట కార్మికులను నియమిస్తున్నారని అన్నారు కొత్తవారిని నియమించకుండా గత 20 సంవత్సరాలుగా వంటపని చేస్తూ వస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులనే నియమించుకావాలని కోరారు ఈకార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోచమోని కృష్ణమధ్యాహ్న భోజనం పథకం యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కల్పన సరిత కార్మికులు పాల్గొన్నారు

# అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

**- విలేకరుల సమావేశంలో వెల్లడించిన ఎస్ పి రాజేష్ చంద్ర**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 21**
కామారెడ్డి పట్టణంలో దొంగతనాలకు పాల్పడుతున్న మహారాష్ట్రకు చెందిన 4 మంది దొంగలను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ కార్యాలయంలో బుధవారం నాడు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్ పి రాజేష్ చంద్ర వెల్లడించారు. వీరిలో ఇద్దరు జువైనల్ క్రిమినల్స్ ఉన్నారు. దొంగిలించిన 2 ద్విచక్ర వాహనాలు, ఇనుప రాడ్లు, మాస్కులు, గ్లౌజులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో జగిత్యాల, మెట్పల్లిలో దొంగతనాలకు పాల్పడిన ఈ ముఠా సభ్యులు, కామారెడ్డిలో పట్టుబడ్డారు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన 4 దొంగతనాల కేసుల్లో వీరి పాత్ర ఉందని పోలీసులు తెలిపారు.దఅరెస్ట్ అయిన వారి వివరాలు `A1– సోను పిరాజి పవార్ (29), వడ్డెర, మహారాష్ట్ర `A2` అనికేత్ జాదవ్ (23), యెరుకల, మహారాష్ట్ర `JCL`1 (16), వడ్డెర, మహారాష్ట్ర `JCL`2 (17), వడ్డెర, మహారాష్ట్ర పరారీలో ఉన్న A1, A2 లను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# కామారెడ్డి రవాణా శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు రహదారి భద్రత పై అవగాహన సదస్సులు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 21**
జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు2026ను పురస్కరించు కొని జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో బుధవారం నాడు కామారెడ్డి జిల్లా పరిధిలోని చిన్న మల్లారెడ్డి, తాడ్వాయి మరియు డొంగ్లీ ప్రాంతాల్లో ఉన్న పలు పాఠశాలల్లో రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈ కార్యక్రమాలు గ్లానూ బాలికల పాఠశాల (చిన్న మల్లరెడ్డి), తాడ్వాయి కేజీబీవీ, సోషల్ వెల్ఫేర్ పాఠశాలలు మరియు డొంగ్లీ గ్లానూ పాఠశాలలో నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు శంకర్, స్నిగ్ధ, రఫీ, శ్రవణ్, ఉదయ్ మరియు మధుకర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి రహదారి భద్రతకు ప్రచారకర్తగా మారాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపాడడంలో 'గోల్డెన్ అవర్' అత్యంత కీలకమైనదని వివరించారు. అలాగే ప్రతి విద్యార్థి ప్రథమ చికిత్సపై ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేసే గుడ్ సమారిటన్లకు ప్రభుత్వం అందిస్తున్న చట్టపరమైన రక్షణలు మరియు ప్రోత్సాహకాలను విద్యార్థులకు వివరించారు. రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ కచ్చితంగా పాటించాలని, ఈ అవగాహనను తమ తల్లిదండ్రులు మరియు కుటుంబ సభ్యులకు కూడా చేరవేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. చిన్న వయసులోనే రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో సహాయక మోటార్ వాహనాల తనిఖీ అధికారులు, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బలం వున్న చోట బలంగా పోటీ చేస్తుంది

**- జనసేన పార్టీ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్**




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు)జనవరి 21**
రానున్న మున్సిపల్ ఎన్నికల లక్ష్యంగా జనసేన పార్టీ కామారెడ్డి జిల్లా బాన్సువాడ మున్సిపాలిటీలో పోటీ చేయనున్నది. జనసేనఅధినేత ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలను ప్రజల్లో తీసుకెళ్లడంలోనూ, ప్రజా సమస్యల పై రాజీలేని పోరాటం చేస్తూ, జనసేన పార్టీ బలం వున్న చోట బలంగా పోటీ చేస్తుంది.బలం లేని చోట భవిష్యత్తు కోసం పని చేస్తుంది అన్ని,ఈ సందర్భంగా బాన్సువాడ మున్సిపల్ పరిధిలో నిర్వహించిన ఎన్నికల సన్నాహక సమావేశంలో ఉమ్మడి నిజామాబాద్ జిల్లా నియోజకవర్గ కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ అన్నారు బుధవారం నాడుబాన్సువాడ నియోజకవర్గ పరిధిలో వివిధ గ్రామాల యువకులు జనసేన పార్టీలో చేరారు యువకులకు జనసేన పార్టీ కండువా కప్పి పార్టీలోకి నిజామాబాద్ జిల్లా కోఆర్డినేటర్ మచ్చ సుధాకర్ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారఈ కార్యక్రమంలో బాన్సువాడ నియోజకవర్గం POC member రవీందర్ చౌహాన్, పాలేరు నియోజకవర్గం POC member అజయ్ కృష్ణ, మరియు బాన్సువాడ నియోజకవర్గ నాయకులు జంగం సాయికృష్ణ (పింటూ) జనసైనికులు గౌతమ్,మహేష్, మంగ్రామ్, మహేందర్, శివకుమార్, ఆకాష్, పరశురాం తదితరులు పాల్గొన్నారు.

# బతుకుదెరువు కోసం కళను వీడుతున్న బుర్రకథ కళాకారులు

- **గ్రామ గళం మౌనమవుతోంది ఆదరణ లేక కనుమరుగై పోతున్న బుర్రకథ కళాకారులు**



**గుండాల, జనవరి 21 వెలుతురు:**
ఒకప్పుడు గ్రామీణ జీవితానికి దారిదీపంగా నిలిచిన బుర్రకథ నేడు నిశ్శబ్దంలోకి జారుతోంది.ప్రజల్లో చైతన్యం రేపిన ఈ జానపద కళ ఇప్పుడు అస్తిత్వ పోరాటం చేస్తోంది.వేదికలు కరువై,ఆదరణ తగ్గి,జీవనోపాధి భారంతో బుర్రకథ కళాకారులు తమ కళను విడిచి ఇతర ఉపాధుల వైపు మొగ్గు చూపుతున్న దయనీయ పరిస్థితి నెలకొంది.స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి సామాజిక సంస్కరణల వరకూ ప్రజలను ప్రభావితం చేసిన బుర్రకథ,గ్రామ సభల నుంచి జాతరల వరకు వినిపించేది.అన్యాయాలపై ప్రశ్నలు,సామాజిక మార్పులపై సందేశాలు బుర్రకథ గానం ద్వారా ప్రజల హృదయాల్లో నాటుకుపోయేవి.కానీ కాలం మారింది.టెలివిజన్,మొబైల్,సోషల్ మీడియా ప్రభావంతో సంప్రదాయ కళలకు ప్రాధాన్యం తగ్గిపోయింది.ప్రభుత్వ కార్యక్రమాలు,అవగాహన సదస్సులు,సాంస్కృతిక వేడుకల్లో బుర్రకథకు అవకాశాలు క్రమంగా తగ్గుతున్నాయని కళాకారులు వాపోతున్నారు.తగిన పారితోషికం లేకపోవడం,ప్రయాణ వ్యయాలు కూడా భరించలేని పరిస్థితి రావడంతో చాలామంది కళను వృత్తిగా కొనసాగించలేక పోతున్నారు. కొందరు కూలీ పనులకు,మరికొందరు చిన్నచిన్న ఉద్యోగాలకు వెళ్లిపోవాల్సి వస్తోంది.మరోవైపు కొత్త తరం యువత ఈ కళ వైపు ఆసక్తి చూపకపోవడం ఆందోళన కలిగిస్తోంది.శిక్షణ కేంద్రాలు లేకపోవడం,గురువుల కొరత, భవిష్యత్ భరోసా లేకపోవడం వల్ల బుర్రకథ కళ వారితోనే ముగిసిపోతుందన్న భయం వ్యక్తమవుతోంది.అనుభవజ్ఞులైన కళాకారులు వృద్ధాప్యంలోకి అడుగుపెడుతుండటంతోఈ కళ తరతరాలకు బదిలీ కావడం కష్టమవుతోంది.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి బుర్రకథ కళాకారులను అధికారికంగా గుర్తించి,గౌరవ వేతనం,పెన్షన్,ఆరోగ్య బీమా వంటి భద్రతా పథకాలు అమలు చేయాలని సాంస్కృతిక వర్గాలు డిమాండ్ చేస్తున్నాయి. పాఠశాలలు,కళాశాలల్లో జానపద కళలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి యువతను ఆకర్షించాలని వారు సూచిస్తున్నారు.లేకపోతే తెలుగు సంస్కృతికి గుర్తుగా నిలిచిన బుర్రకథ పూర్తిగా కనుమరుగై,గ్రామీణ సమాజం తన గళాన్ని శాశ్వతంగా కోల్పోయే ప్రమాదం ఉందని మేధావులు హెచ్చరిస్తున్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరిన హౌసింగ్ బోర్డు కాలని ఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు మంచి రవి

- **టి ఆర్ ఎస్ మాజీ కౌన్సిలర్ నిట్టూ కృష్ణమోహన్ రావు**



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 21**
9సార్లు హౌసింగ్ బోర్డ్ ఆర్యవైశ్య సంగం అధ్యక్షునిగా ఏకగ్రీవం ఎన్నికైన మంచి రవిదకామారెడ్డి పట్టణ కేంద్రంలో కింగ్ ఫంక్షనల్ లో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో హౌసింగ్ బోర్డ్ కాలనీ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మంచి రవి కాంగ్రెస్ పార్టీలో చేరారు. మంచి రవి మాట్లాడుతూ గతంలో హౌసింగ్ బోర్డ్ కాలనీకి ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ పార్టీకి నావంతు సేవ చేయాలని దృఢ సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరాను అని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలను దృష్టిలో పెట్టుకుని మరియు రాబోయే రోజుల్లో హౌసింగ్ బోర్డ్ కాలనీ అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అందరి సహకారంతో హౌసింగ్ బోర్డ్ కాలనీ కామారెడ్డి లో ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. అలాగే కాలనీలో ప్రజలకు ఎలాంటి సమస్యలు వచ్చినా మాజీ కౌన్సిలర్ నిట్టుకృష్ణమోహన్ రావు సహాయసహకారాలు మరియు అభివృద్ధి చేశారు. నేడు కాంగ్రెస్ పార్టీలో చేరిన తాజామాజీకౌన్సిలర్ నిట్టుకృష్ణమోహన్ రావు.ముప్పరపుఆనంద్. మాజీ సర్పంచ్ నిట్టువెంకట్రావు. ముధం నవీన్ కుమార్. పిసిసి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్. మాజీ కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# అరైవ్ అలైవ్ కార్యక్రమంపై విలేకరుల సమావేశం

- **ప్రజల సురక్షిత ప్రయాణమే లక్ష్యం**
- **అదనపు డీసీపీ ఎన్. వెంకట రమణ**







**కుషాయిగూడ, జనవరి 21 వెలుతురు:**
మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ కుషాయిగూడ జోన్ ఏసీపీ కార్యాలయంలో 'అరైవ్ అలైవ్' కార్యక్రమంపై బుధవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మల్కాజిగిరి అదనపు డీసీపీ ఎన్. వెంకట రమణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించి క్షేమంగా ఇంటికి చేరాలనే ఉద్దేశంతో 'అరైవ్ అలైవ్' పేరిట 10 రోజుల ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలో అమలు చేస్తూ అవగాహన సదస్సులు, ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. 'అరైవ్ అలైవ్' కార్యక్రమం అన్నివర్గాల ప్రజల్లోకి చేరేలా కాలనీలు, ప్రధాన కూడళ్లు, కమ్యూనిటీ హాళ్లలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆటో డ్రైవర్లు, వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు. ముఖ్యంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సెల్ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయవద్దని, రాంగ్ సైడ్లో ఓవర్టేక్ చేయరాదని హెచ్చరించారు. అలాగే హెల్మెట్, సీట్బెల్ట్ లేకుండా వాహనాలు నడపకూడదని, ట్రాఫిక్ సిగ్నల్స్ను అతిక్రమించరాదని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం వల్ల పలు ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రజలు తమ అమూల్యమైన ప్రాణాలను కోల్పోతున్నారని అదనపు డీసీపీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడిపి సురక్షితంగా ఇంటికి చేరాలని, మీకోసం మీ కుటుంబ సభ్యులు ఎదురు చూస్తుంటారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ ఏసీపీ వై. వెంకట్ రెడ్డి, కుషాయిగూడ సీఐ ఎల్. భాస్కర్ రెడ్డి, ఎస్సైలు సుధాకర్ రెడ్డి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా మార్కండేయ జయంతి







**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 21 :**
సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణ శివారులోని శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో బుధవారం మార్కండేయ జయంతిని వైభవంగా నిర్వహించారు. ఉదయం చంద్రమౌళీశ్వర మార్కండేయ స్వామికి చండీ ఉపాసకులు గురు రాజ్ శర్మ, వెంకట్ పంతులు,ఆలయ కమిటీ బాధ్యుల ఆధ్వర్యంలో అభిషేకం, ధ్వజారోహణం, డోలాహరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ మార్కండేయుడు కారణజన్ముడని, సాక్షాత్తు యమధర్మరాజుచే చిరంజీవిగా ఆశీర్వదించబడ్డాడని అన్నారు. ధర్మబద్ధమైన జీవితాన్ని ప్రతి ఒక్కరు కొనసాగించాలన్నారు. అనంతరం పద్మశాలి సంఘం క్యాలెండర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కొండాపూర్ ఆశ్రమ పీఠాధిపతి సంగ్రామ్ మహరాజు, లింగాపూర్, హనుమంత రావుపేట్, వెంకటాపూర్ సర్పంచులు, రామకృష్ణ పంతులు, కాశీనాథ్ ఆలయ శివ స్వాములు, భక్తులు, మహిళలు,పద్మశాలి కుల బంధువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.కాగా భక్తులకు గోస్కే లస్మన్న ఈశ్వరమ్మ, సోమ సాయిలు బుజ్జమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహాఅన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

## ఓం ప్రకాష్ డాక్టరేట్ పొందిన సందర్భంగా సన్మానం



**వెలుతురు నారాయణఖేడ్ జనవరి 21 :** సంగారెడ్డి జిల్లా :- నారాయణఖేడ్ పట్టణంలో ప్రముఖ సామాజిక సేవకర్త ఇండియన్ నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిలింగ్ సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు డాక్టర్ డి ఓంప్రకాష్ ఇటీవల గౌరవ డాక్టరేట్ పొందిన సందర్భంగా శాలువాతో ఘనంగా సన్మానం చేసిన నారాయణఖేడ్ ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ నారాయణ సార్ ప్రిన్సిపాల్ నారాయణ సార్ మాట్లాడుతూ డాక్టర్ . డి.ఓం ప్రకాశ్ చేస్తున్న సేవలు కొనియాడుతూ నేటి యువతి,యువకులు సామాజిక సేవలలో ముందుండాలని కోరారు. ఓం ప్రకాష్ కు డాక్టరేట్ పొందిన సందర్భంగా శాలువాతో సన్మానం చేసిన నారాయణఖేడ్ ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. నారాయణ సార్ ను హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాములు సార్, ఓం ప్రకాష్ సార్, షాబాద్, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

## జహీరాబాద్‌లో AIMIM పార్టీలో భారీ చేరికలు

**- 925వ వార్డు యువకులతో బలపడుతున్న మజ్లీస్...**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
మున్సిపాలిటీ ఎన్నికల హడావుడి నేపథ్యంలో సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో రాజకీయ వాతావరణం మరింత ఉత్కంఠగా మారింది. అన్ని రాజకీయ పార్టీలు తమ బలాన్ని పెంచుకునే ప్రయత్నాల్లో ఉండగా, AIMIM పార్టీలో చేరికలు గణనీయంగా పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పట్టణంలోని 25వ వార్డుకు చెందిన పలువురు యువకులు మజ్లీస్ పార్టీ సిద్ధాంతాలు, నాయకత్వం పట్ల ఆకర్షితులై AIMIM పార్టీలో చేరారు. జహీరాబాద్ నియోజకవర్గ AIMIM పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అత్తర్ అహ్మద్, జిల్లా ప్రధాన కార్యదర్శి మోహియోద్దీన్ గౌరి, పట్టణ కార్యదర్శి మొహమ్మద్ అమెర్‌ల సమక్షంలో 25వ వార్డుకు చెందిన ఎండి. ముజాహెద్, ఎండి. వాజిద్ తదితరులు అధికారికంగా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా AIMIM అధ్యక్షుడు అత్తర్ అహ్మద్ నూతన సభ్యులకు పార్టీ కండువాలు కప్పి ఘనంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో AIMIM సీనియర్ నాయకులు షఫియోద్దీన్, షరీఫ్ తదితరులు పాల్గొని నూతన సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడిన అత్తర్ అహ్మద్, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో AIMIM పార్టీ ఒంటరిగా పోటీ చేసి జహీరాబాద్ మున్సిపాలిటీలో మెజార్టీ సీట్లు కైవసం చేసుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన ప్రతి కార్యకర్త పార్టీ కోసం సైనికుడిలా పనిచేయాలని, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.

## రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమం

**- ముఖ్య అతిథులుగా హాజరైన స్థానిక ఎమ్మెల్యే మాణిక్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి...**




**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
జహీరాబాద్ వ్యవసాయ సహాయ కేంద్రంలో రాయితీపై వ్యవసాయ పరికరాల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ శాసనసభ్యులు కొన్నింటి మాణిక్ రావు, ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని రైతులకు వ్యవసాయ యాంత్రికరణ పథకం కింద వ్యవసాయ పనిముట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటవేటర్, పవర్ స్ప్రేయర్, బ్యాటరీ స్ప్రేయర్, పవర్ విడర్ వంటి ఆధునిక వ్యవసాయ పరికరాలను రైతులకు అందజేశారు. ఈ పథకంలో సన్న, చిన్న రైతులతో పాటు ఎస్సీ, ఎస్టీ మరియు మహిళా రైతులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నామని వారు తెలిపారు. డివిజన్ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన మొత్తం 154 మంది లబ్ధిదారులకు సుమారు రూ.24 లక్షల సబ్సిడీతో వ్యవసాయ పరికరాలను అందిస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయ యాంత్రికరణతో రైతుల శ్రమ తగ్గడంతో పాటు సాగు ఖర్చులు కూడా తగ్గుతాయని, ఉత్పత్తి పెరుగుదలకు ఇది ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే మాణిక్ పేర్కొన్నారు. ఇప్పటికే దరఖాస్తు చేసుకున్న రైతులకు పరికరాలు అందించామని, ఇంకా ఆసక్తి ఉన్న రైతులు తమ మండల వ్యవసాయ అధికారిని సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సంచాలకులు బిక్షపతి, మండల వ్యవసాయ అధికారి లావణ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రదీప్ కుమార్, వీరేందర్ రాజు, శివప్రియ, వరలక్ష్మి తదితరులు పాల్గొనగా, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మోటారు వాహనాల చట్టంపై అవగాహన సదస్సు

**- సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి పలు సూచనలు....**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపల్ పరిధిలోని పస్తాపూర్ లోగల ఎన్ కన్వెన్షన్ హాల్‌లో మోటారు వాహనాల చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సీనియర్ సివిల్ జడ్జి, మండల లీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్ జి. కవితా దేవి ముఖ్యఅతిథిగా హాజరై వాహనదారులకు చట్టంపై అవగాహన కల్పించారు. సదస్సులో వాహనాల రిజిస్ట్రేషన్, లైసెన్స్ పొందే విధానం, డ్రైవింగ్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నియంత్రణ, డ్రైవింగ్ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. చిన్నపిల్లలు లేదా మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు కూడా శిక్షార్హులవుతారని హెచ్చరించారు. అంతేకాకుండా, లైసెన్స్, హెల్మెట్ లేకుండా వాహనాలు నడపరాదు; ఫోన్‌లో మాట్లాడటం లేదా మద్యం సేవించి వాహనం నడపడం పూర్తిగా నిషేధమని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించినవారిపై కఠిన శిక్షలు మరియు జరిమానాలు విధించబడతాయని స్పష్టం చేశారు. ఈ సదస్సులో పోలీసు ఉన్నతాధికారులు, స్థానిక ఆర్టీవో, ఆర్డీవో, ఏమార్వో తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ లో పలు బీడీ కార్మిక సంఘాల నాయకులు చేరిక

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి (వెలుతురు) జనవరి 21**
బుధవారం నాడు ఏఐటీయూసీ. సిపిఐ. కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్. AITUC. అనుబంధ సంఘం లోకి బీడీ వర్కర్స్ యూనియన్ యూనియన్ సీనియర్ నాయకులు అనుముల గంగాధర్ ఏఐటీయూసీ. అనుబంధ సంఘం. తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ లోకి చేరడం జరిగింది ఆయనకు ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఎల్. దశరథ్ ఏఐటీయూసి లో చేర్చుకోవడం జరిగింది ఈ చేరికకు తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సహకార దర్శి. అయ్యవారు లక్ష్మణ్. తెలంగాణ రాష్ట్ర బీడీ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు. ఆది రంగారెడ్డి హాజరు కావడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామారెడ్డి ప్రాంతంలో బీడీ పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటాలు నిర్వహించాలని అదేవిధంగా కార్మికులకు కామారెడ్డి జిల్లాలో ఉన్నటువంటి బీడీ కంపెనీలు 1000 బీడీలకు 261. 98 పైసలు ఇవ్వాల్సి ఉండగా కేవలం దేశాయ్ వాణి సూపర్ వర్ధి బీడీ కంపెనీలు కామారెడ్డి జిల్లాలో ప్రాంతంలో ఇష్ట రాజ్యాంగ కార్మికులకు 1000 బీడీలకు 250 ఇస్తున్నారని అదేవిధంగా ఒక కార్మికుల వద్ద కంపెనీ పేరుతో నెలకు 1000 బీడీలు తీసుకోవడం జరుగుతుందని కార్మికులను కార్మికులను శ్రమ దోపిడికి గురి




చేస్తున్నారని కామారెడ్డిలో ఉన్న బీడీ కంపెనీలో మ్యాగీ. చాయ్ పత్తి లాంటి కార్మికులు ఖచ్చితంగా తీసుకోవాలని లేని ఎడల బీడీ కార్మికుల వద్ద నెలకు 1000 నుండి 1500 బీడీలు తీసుకోవడం జరుగుతుందని వారన్నారు ఇప్పటికైనా బీడీ కంపెనీ యజమాన్యాలు కార్మికుల శ్రమ దోపిడీ ఆపాలని వారన్నారు లేకుంటే కామారెడ్డి జిల్లాలో బీడీ కంపెనీల ముందు ఆందోళన నిర్వహిస్తామని ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీడీ వర్కర్స్ ఫెడరేషన్ లో చేరిన అనుముల గంగాధర్ గారు కామారెడ్డి జిల్లా ఏఐటీయూసీ జిల్లా గౌరవ అధ్యక్షులు ముఖ్యఅతిథిగా రాష్ట్ర సహాయ కార్యదర్శి అయ్యగారు లక్ష్మణ్ గారు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆది రంగ రెడ్డి గారు బీడీ కంపెనీలకు యాజమాన్యాలు ఇప్పటికైనా కార్మికుల శ్రమ దోపిడి ఆపాలని వారన్నారు

## తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కాలేజ్ (బాలికలకు) రోడ్ ట్రాఫిక్ రూల్స్ రహదారి భద్రత నియమాల గురించి అవగాహన

**ఆదిలాబాద్ వెలుతురు జనవరి 21:**
రహదారి భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం రోజున ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని బుగ్గారం గ్రామంలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ మరియు జూనియర్ కాలేజ్ (బాలికలకు ) రోడ్ ట్రాఫిక్ రూల్స్ మరియు రహదారి భద్రత నియమాల గురించి అవగాహన కల్పించారు. రోడ్డు సంకేతాల (సంజ్ఞల) గురించి తెలుసుకోవటం ఎంతో అవసరం, మనం రోడ్డుపై వెళ్తున్నప్పుడు నిత్యం అనేక రకాల రోడ్డు సంకేతాలను చూస్తుంటాం. అందులో కొన్ని దారి చూపేవైతే, మరికొన్ని సమాచారాన్ని అందించేవి, ఇంకొన్ని డ్రైవర్లను అప్రమత్తం చేసివిగా ఉంటాయన్నారు.. చిన్న వయస్సులోనే విద్యార్థులకు అవగాహన కల్పించి, వారి తల్లిదండ్రులకు మరియు ఇరుగుపొరుగు వారికి రోడ్డు భద్రతా నిబంధనలను పాటించమని చెప్పేందుకు వీలుగా వారికి అవగాహన కల్పించడం జరిగింది.ప్రతి సంవత్సరం రోడ్డు ప్రమాదాల బారిన పడి వందలాది మంది ప్రాణాలు కోల్పుతున్నారు చాల కుటుంబాలు చిన్న భిన్నం అవుతున్నాయి ట్రాఫిక్ నిబంధనలు పాటించి జాగ్రత్త గా వాహనాలు నడిపితే ప్రమాదాలు నివారించ వచ్చని తెలిపారు. రోడ్డు భద్రత అనేది ప్రతి క్షణం, ప్రతి నిమిషం, ప్రతి రోజు అవసరమని వాటిని నిర్లక్ష్యం చేస్తే మనతో పాటు ఎదుటివారి ప్రాణాలు కూడా తీసిన వారం అవుతామన్నారు. వేగాన్ని నియంత్రించుకుంటూ ప్రయాణాలు చేసినప్పుడే రోడ్డు ప్రమాదాలను నివారించగలమన్నారు.ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే




టప్పుడు రోడ్డు ప్రమాదాల నుండి రక్షణకు తప్పని సరిగా హెల్మెట్ ధరించండి..ఎందుకంటే ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ అత్యంత రక్షణ కవచంగా ఉంటుంది..రోడ్డు ప్రమాదాలలో 85%శాతం మంది ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్నవారు హెల్మెట్ లేని కారణంగానే తలకు తీవ్ర గాయాలై ఎక్కువగా మృత్యువాత పడుతున్నారని ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో తేలింది. అలా జరగడానికి ప్రధాన కారణం ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్ దరించకపోవడమే..ప్రాథమిక చికిత్స గురించి ప్రైమరీ హెల్త్ సెంటర్ వారు తెలియ జేశారు ఈ కార్యక్రమం లో మోటార్ వెహికిల్స్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్ గౌడ్ , ఎంఈఓ బూమా రెడ్డి , ఏ ఎం వి ఐ శ్వేత, , క్రిష్ణవేణి ప్రిన్సిపాల్ సంతోష్ , పి హెచ్ సి కోఆర్డినేటర్ పాఠశాల కాలేజీ ఉపాధ్యాయులు , విద్యార్థినిలు పాల్గొన్నారు.

## జహీరాబాద్ మున్సిపాలిటీలో కమిషనర్ల మార్పులతో పరిపాలన అస్తవ్యస్తం

**- కార్మికులకు జీతాలు లేవు.. పిఎఫ్, ఈఎస్ఐలు గల్లంతు...**

**- ఎన్నికలకే అధికారుల దృష్టి.. ప్రజల సమస్యలు పట్టించుకోని వైనం...**

**- సిపిఐ డివిజన్ కార్యదర్శి కే. నర్సింలు ఆగ్రహం...**

**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మున్సిపాలిటీలో తరచూ కమిషనర్లు మారుతుండటంతో పరిపాలన పూర్తిగా అస్తవ్యస్తంగా మారిందని సిపిఐ డివిజన్ కార్యదర్శి కే. నర్సింలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కమిషనర్లు రావడంపోవడం మాత్రమే జరుగుతోందని, కానీ కార్మికుల సమస్యలు, పట్టణ ప్రజల సమస్యలకు మాత్రం పరిష్కారం కనిపించడం లేదని ఆయన సూటిగా ప్రశ్నించారు. మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు గత రెండు నెలల వేతనాలు ఇప్పటికీ చెల్లించలేదని, అలాగే వేతనాల నుంచి కట్ చేసిన పది నెలల పిఎఫ్, పది నెలల ఈఎస్ఐ నిధులు సంబంధిత సంస్థలకు జమ చేయకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పిఎఫ్, ఈఎస్ఐ కటింగ్ చేసిన డబ్బులు ఎక్కడికి వెళ్లాయో అధికారులు స్పష్టంగా చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజులకో కమిషనర్ మారడం వల్ల కొత్తగా వచ్చే కమిషనర్‌కు చెక్ పవర్, డిజిటల్ సంతకం లేక పనులు పూర్తిగా నిలిచిపోతున్నాయని విమర్శించారు. అధికారులందరి దృష్టి




ఎన్నికలపైనే ఉండటంతో, కార్మికుల సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. అదే విధంగా జహీరాబాద్ పట్టణంలోని 37 వార్డులకు చెందిన ప్రజలు మ్యూటేషన్లు, అసెస్‌మెంట్లు, ఇండ్ల పన్నులు, నల్లా బిల్లుల చెల్లింపుల కోసం మున్సిపల్ కార్యాలయానికి వస్తున్నా, అక్కడ అధికారులు అందుబాటులో లేక ప్రజలు రోజూ కార్యాలయం చుట్టూ తిరిగి వెనుతిరిగి వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. గత మూడు నెలలుగా మున్సిపాలిటీ కార్యాలయంలో ఎలాంటి పనులు జరగడం లేదని ఆరోపించారు. ఈ సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపకపోతే రానున్న రోజుల్లో ధూంధాం సమ్మెకు దిగుతామని కే. నర్సింలు హెచ్చరించారు. అవసరమైతే జిల్లా కలెక్టర్, లేబర్ కమిషనర్‌లను ఆశ్రయించి, కార్మికుల పిఎఫ్, ఈఎస్ఐ నిధులు చెల్లించని అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతామని తెలిపారు. లేనిపక్షంలో మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నాకు దిగుతామని స్పష్టం చేశారు.

## ప్రభుత్వంపై ప్రశ్నిస్తే రాజకీయ కక్షసాధింపు?

**- మాజీ మంత్రి హరీశ్ రావుపై సిట్ విచారణ దారుణం...**

**- ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం....**



**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండ మోసపోతోందని, ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే రాజకీయ కక్షసాధింపు చర్యలకు పాల్పడుతున్నదని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ వై. నరోత్తం తీవ్రంగా విమర్శించారు. ఎన్నికల ముందు ఇలాంటి చీప్ ట్రిక్కులు చేయడం కాంగ్రెస్ పార్టీకి అలవాటు, ప్రభుత్వ అవినీతి మరియు వైఫల్యాలను ప్రశ్నించినందుకే మాజీ మంత్రి హరీశ్ రావుపై సిట్ విచారణ పేరుతో వేధింపులు చేస్తున్నది దారుణమని చెప్పారు. అయితే, బీఆర్ఎస్ పార్టీ ఈ పిరికి చర్యలకు భయ పడదని, అవినీతి విషయాలను మరింత బలంగా ప్రశ్నిస్తూనే ఉంటామని నరోత్తం స్పష్టం చేశారు. ప్రజలు ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ కుట్రలను గమనిస్తూనే ఉన్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమని ఆయన ధీమాగా చెప్పారు.

## నూతన ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా నియమకమైన చవాన్ రవీందర్...

**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**



గిరిజనుల ఆరాధ్య దైవం అయిన శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ జయంతి ఉత్సవం వచ్చే నెల 15 వ తేదీన జరగనుంది. జహీరాబాద్ నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాలకు చెందిన గిరిజన యువకులు పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనిలో గల బంజారా భవన్ లో మోతీరం రాథోడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఓ ప్రత్యేక సమావేశంలో రాబోయే సేవాలాల్ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవలని తీర్మాణిస్తూ ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా శేకపూర్ తండాకు చెందిన రవీందర్ చవాన్ ను నూతన అధ్యక్షుడిగా ఎన్నుకోవడంతో పాటు ప్రధాన కార్యదర్శిగా సజ్జరావు పెట్ తండాకు చెందిన రఘునాథ్ రాథోడ్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులుగా రవీందర్ రాథోడ్, కార్యదర్శులు రాథోడ్ వినోద్ సర్పంచ్, కిషన్ భానోత్ మాజి సర్పంచ్, కోశాధికారిగా నరేష్ చవాన్ ను నియమించినట్టు బంజారా భవన్ చైర్మన్ మోతీరం తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన ఉత్సవ కమిటీ అధ్యక్షుడు రవీందర్ చవాన్ మాట్లాడుతూ నాపై విష్వసం ఉంచి అవకాశం కల్పించిన 54 తాండ వాసులకు కృతజ్ఞతలు తెలుపుతున్నని, అందరి సహకారంతో సేవాలాల్ జయంతి అట్టహాసంగా నిర్వహించుకుంటామని అన్నారు.

## రహదారి భద్రత మాసోత్సవాల్లో భాగంగా జహీరాబాద్ లో అరైవ్ అలైవ్ అవగాహన సదస్సు

**- రోడ్డు భద్రతపై అవగాహనతోనే ప్రమాదాలకు చెక్...**

**- ట్రాఫిక్ చలాన్ల కోసం కాదు.. ప్రజల ప్రాణ భద్రత కోసమే పోలీస్ శాఖ...**

**- "అరైవ్ అలైవ్" అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్...**





**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**
ప్రమాద రహిత జిల్లాగా సంగారెడ్డిని తీర్చిదిద్దడమే లక్ష్యంగా "అరైవ్ అలైవ్ రహదారి భద్రత" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలిపారు. రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని



ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అరైవ్ అలైవ్ అవగాహన సదస్సుకు జిల్లా ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కవితా దేవి, ఆర్డీవో దేవుజా, ఎన్. సుశీల (సీడీపీవో), డివిజన్ పరిధిలోని పోలీస్ అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడపడం వల్ల ప్రతి సంవత్సరం 400 మందికి పైగా రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, కార్లలో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని హెచ్చరించారు. పోలీస్ శాఖ ట్రాఫిక్ చలాన్ల కోసమే కాకుండా ప్రజల ప్రాణ భద్రత కోసమే పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఈ అవగాహన సదస్సులో జహీరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. రహదారి భద్రత ఉత్సవాల్లో భాగంగా పోలీస్ సిబ్బందికి హెల్మెట్లను పంపిణీ చేశారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు ప్రమాదాలపై కళాబృందం ప్రదర్శించిన పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ సందర్భాల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలపై పోలీస్ శాఖ రూపొందించిన లఘు చిత్రాలను ప్రదర్శించి ప్రజల్లో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ టౌన్ సీఐ శివలింగం, రూరల్ సీఐ జె. హన్మంతు, టౌన్ ఎస్ఐ వినయ్ కుమార్, రూరల్ ఎస్ఐ కాశీనాథ్, హద్నూర్ ఎస్ఐ డి. సుజిత్, కోహిర్ ఎస్ఐ నరేష్, చిరాగ్‌పల్లి ఎస్ఐ రాజేందర్ రెడ్డి, ఝరాసంగం ఎస్ఐ పి. క్రాంతి కుమార్, రైకోడ్ ఎస్ఐ ఎం. చైతన్య కిరణ్, ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బొంద రాజకీయాలు

**హైదరాబాద్, జనవరి 21, ( వెలుతురు)**

తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం "బొంద పెట్టాలి" అనే పదం చుట్టూ పెద్ద దుమారమే రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు, దానికి బీఆర్ఎస్ ఇస్తున్న కౌంటర్లు ఇప్పుడు రాష్ట్రంలో హాట్ టాపిక్ అయ్యాయి. ఖమ్మం వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు తెలంగాణ రాజకీయాల్లో కొత్త సమీకరణాలకు తెరలేపాయి. ఒకప్పుడు తాను పెరిగిన తెలుగుదేశం పార్టీని తెలంగాణలో నామరూపాలు లేకుండా చేసిన కేసీఆర్‌పై రేవంత్ తన కసిని వెళ్లగక్కారు. అయితే, దీనికి బీఆర్ఎస్ ఇస్తున్న రిటార్ట్ రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయినప్పటికీ, ఆయన రాజకీయ ప్రస్థానం టీడీపీ నుంచే మొదలైంది. తెలంగాణలో నేడు టీడీపీకి బలమైన నాయకత్వం లేకపోయినా, క్షేత్రస్థాయిలో ఆ పార్టీ సానుభూతిపరులు, కేడర్ ఇంకా ఉన్నారు. గత ఎన్నికల్లో టీడీపీ పోటీకి దూరంగా ఉండటంతో, ఆ ఓటు బ్యాంకులో మెజారిటీ కాంగ్రెస్‌కు మళ్లినట్లు విశ్లేషణలు ఉన్నాయి. ఏపీలో చంద్రబాబుకు వ్యతిరేకంగా కేసీఆర్, జగన్ చేతులు కలిపారనే భావన టీడీపీ అభిమానుల్లో బలంగా ఉంది. దీనిని క్యాష్ చేసుకునేందుకే రేవంత్ రెడ్డి "టీడీపీని దెబ్బతీసిన కేసీఆర్‌ను, ఆయన బీఆర్ఎస్ పార్టీని బొంద పెట్టాలి" అంటూ సెంటిమెంట్ అస్త్రాన్ని ప్రయోగించారు.రేవంత్ వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అగ్రనేతలు తీవ్రంగా స్పందిస్తూ ఒక చారిత్రక కోణాన్ని ముందుకు తెచ్చారు. తెలుగుదేశం పార్టీ పుట్టిందే కాంగ్రెస్ వ్యతిరేక భావజాలంపైన..! ఎన్టీఆర్ తన జీవితాంతం కాంగ్రెస్ అరాచక పాలనపైనే పోరాడారు. "ఎన్టీఆర్ ఆత్మ శాంతించాలంటే ఆయన బద్ధశత్రువైన కాంగ్రెస్‌నే బొంద పెట్టాలి కానీ, ఆయన శిష్యుడైన కేసీఆర్‌ను కాదు" అనేది బీఆర్ఎస్ వాదన. రేవంత్ రెడ్డి ఇప్పటికీ టీడీపీ ఏజెంట్‌గా కాంగ్రెస్‌లో పనిచేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.ప్రస్తుతం సోషల్ మీడియాలో నెటిజన్లు ఈ వ్యవహారంపై సెటైర్ల వర్షం కురిపిస్తున్నారు. ఒకవైపు రేవంత్ ఏమో బీఆర్ఎస్ ను బొంద పెట్టాలంటున్నారు. మరోవైపు బీఆర్ఎస్ ఏమో కాంగ్రెస్ ను బొంద పెట్టాలంటోంది. మరికొందరు నెటిజన్లు "అసలు ఒకప్పుడు టీడీపీలో కలిసి పనిచేసిన రేవంత్, కేసీఆర్.. ఇప్పుడు ఒకరినొకరు బొంద పెట్టుకుంటామనడం విడ్డూరంగా ఉంది" అని కామెంట్ చేస్తున్నారు.తెలంగాణలో టీడీపీ ఉనికి కోల్పోవడానికి కేసీఆర్ ఆపరేషన్ ఆకర్ష్ ప్రధాన కారణం అనడంలో సందేహం లేదు. ఓటుకు నోటు కేసు తర్వాత చంద్రబాబు ఏపీకి పరిమితం కావడం, ఇక్కడి నేతలంతా బీఆర్ఎస్ లో చేరిపోవడం చకచకా జరిగిపోయాయి. ఇప్పుడు రేవంత్ రెడ్డి పిలుపుతో పాత టీడీపీ శ్రేణులు ఆలోచనలో పడ్డాయి. అయితే, రేవంత్ కాంగ్రెస్ లో ఉండి టీడీపీ గురించి మాట్లాడటాన్ని కొంతమంది కాంగ్రెస్ విధేయులు కూడా జీర్ణించుకోలేకపోతున్నారు.తెలంగాణలో ఇప్పుడు పాత కక్షలు, పార్టీల మనుగడ చుట్టూ తిరుగుతోంది. రేవంత్ రెడ్డి తన 'టీడీపీ మూలాలను' వాడుకొని బీఆర్ఎస్ ను దెబ్బతీయాలని చూస్తుంటే, బీఆర్ఎస్ అదే 'ఎన్టీఆర్ సెంటిమెంట్'తో రేవంత్ ను ఇరకాటంలో పెట్టాలని చూస్తోంది. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ 'బొంద' రాజకీయం ఎవరికి లాభిస్తుందో చూడాలి.

## ఏపీలో క్లీన్ - టెక్ పెట్టుబడులకు నూతన అవకాశాలు

ఇజ్రాయెల్ భాగస్వామ్యంపై చర్చించినట్లు తెలిపారు. అలాగే సెమీ కండక్టర్, క్వాంటమ్ టెక్నాలజీలో సహకార అవకాశాలతో పాటు నీటి శుద్ధి, భూగర్భ జలాల నాణ్యతపై ఇజ్రాయెల్ నైపుణ్యం, వినియోగంపైనా చర్చించినట్టు ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అదే విధంగా.. మెడికల్, విద్య, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో సంయుక్త కార్యక్రమాల రూపకల్పనపై చర్చించామని వివరించారు సీఎం చంద్రబాబు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఇజ్రాయెల్ ఇండస్ట్రియల్ పార్క్ ప్రతిపాదన సహా ఏపీని మెడ్ - టెక్, ఏరో - డిఫెన్స్ హబ్‌గా అభివృద్ధి చేసే లక్ష్యం దిశగా అడుగులు పడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. స్థానిక తయారీకి ఇజ్రాయెల్ కంపెనీలను ఆకర్షించేందుకు ప్రణాళికలపై సైతం ఈ సందర్భంగా కూలంకషంగా చర్చించామని చంద్రబాబు తెలిపారు. మరోవైపు సీఎం చంద్రబాబు దావోస్ పర్యటన రేపటితో అంటే.. గురువారంతో ముగియనుంది. జనవరి 22వ తేదీ సాయంత్రం 6.30 గంటలకు జ్యూరిక్ ఎయిర్ పోర్ట్ నుంచి సీఎం చంద్రబాబు బృందం భారత్‌కు బయలుదేరనుంది. శుక్రవారం ఉదయం 8.30 గంటలకు హైదరాబాద్‌లోని శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. అక్కడి నుంచి బయలుదేరి ఉదయం 10 గంటలకు ఉండవల్లిలోని నివాసానికి సీఎం చంద్రబాబు చేరుకోనున్నారు. ఐదు రోజుల పాటు జరగనున్న ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు సీఎం చంద్రబాబుతో పాటు పలువురు మంత్రులు, ఉన్నతాధికారుల ప్రతినిధి బృందం ఆదివారం రాత్రి గన్నవరం ఎయిర్ పోర్ట్ నుంచి దావోస్ బయలుదేరి వెళ్లింది. ఈ బృందానికి యూరప్‌లో ఎన్నార్టీలు ఘన స్వాగతం పలికారు. అనంతరం వారితో సమావేశమయ్యారు.అలాగే స్విట్జర్లాండ్‌లో భారత రాయబారి మృదుల్ కుమార్ సైతం సీఎం చంద్రబాబుకు స్వాగతం పలికారు. ఆ తర్వాత ఆయనతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. అందుకు సంబంధించిన అంశాలను సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా స్పందించారు. అలాగే దావోస్‌లో వివిధ దేశాల మంత్రులు, ఉన్నతాధికారులతో సీఎం చంద్రబాబు నాయుడు వరుస భేటీలతో బిజీ బిజీగా ఉంటున్నారు. మంగళవారం యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్(యూఏఈ) ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్‌తో సీఎం చంద్రబాబు సమావేశమయ్యారు. ఈ భేటీలో ఆయనతో పలు కీలక అంశాలను చర్చించినట్లు సీఎం చంద్రబాబు తన ఎక్స్ ఖాతా వేదికగా వివరించిన విషయం విదితమే.

## తెలంగాణలో క్లీన్ ఎనర్జీ రంగంలో పెట్టుబడి

**- 6వేల కోట్ల పెట్టుబడికి స్లోవేకియా సంస్థ అంగీకారం**

**- సిఎం రేవంత్‌తో సంస్థ ప్రతినిధుల భేటీ**

**హైదరాబాద్,జనవరి21( వెలుతురు):**

క్లీన్ ఎనర్జీ రంగంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. రూ.6 వేల కోట్ల పెట్టుబడితో స్మాల్ మాడ్యులర్ రియాక్టర్ (ఎస్ఎంఆర్) ఆధారిత విద్యుత్ ప్రాజెక్ట్ అభివృద్ధికి స్లోవాకియాకు చెందిన న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ముందుకు వచ్చింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంస్థ ఎక్స్ ప్రెషన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (ఈఓఐ) సమర్పించింది. దావోస్‌లో జరిగిన ప్రపంచ ఆర్థిక వేదిక-2026 సమావేశాల సందర్భంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఐక్యూ క్యాపిటల్ గ్రూప్ ఛైర్మన్ డా. జాన్ బాబిక్, గ్రూప్ సీఈఓ , డైరెక్టర్ అనిల్ కుమార్ బావిసెట్టి, గ్రీన్ హౌస్ ఎన్విరో సీఈఓ , డైరెక్టర్ మొలుగు శ్రీపాల్ రెడ్డి, స్లోవాక్ రిపబ్లిక్ కాన్సుల్ మాటుస్ జెమెస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు సిద్ధంగా ఉందన్నారు. 2047 నాటికి నెట్ జీరో అభివృద్ధి లక్ష్యాన్ని సాధించడంలో సుస్థిర అభివృద్ధే తెలంగాణకు ప్రధానమని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. స్లోవాకియాకు చెందిన ఐక్యూ క్యాపిటల్ , భారత్‌కు చెందిన గ్రీన్ హౌస్ ఎన్విరో సంయుక్త భాగస్వామ్యంలో న్యూక్లర్ ప్రొడక్ట్స్ సంస్థ ఏర్పడిందని.. గరిష్ఠంగా 300 మెగావాట్ల సామర్థ్యంతో తెలంగాణ లో కొత్త విద్యుత్ ప్రాజెక్ట్ ను ఏర్పాటు చేసే అవకాశాలను పరిశీలిస్తోందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ మొత్తం పెట్టుబడి విలువ 600 మిలియన్ యూరోలు అంటే సుమారు రూ.6,000 కోట్లు అని వెల్లడించారు.

## మహిళల కోలాటాలు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక - ఎమ్మెల్సీ కోటిరెడ్డి



**తిరుమలగిరి (సాగర్) వెలుతురు న్యూస్ జనవరి 21:**

తిరుమలగిరి సాగర్ మండలం, నెల్లికల్ గ్రామంలో గ్రామ ఉపసర్పంచ్ బుర్రి బాల నరసింహ యాదవ్ ఆహ్వానం మేరకు గ్రామంలో నూతన మహిళల కోలాట ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా శాసనమండలి సభ్యులు యం.సి కోటిరెడ్డి, నెల్లికల్ గ్రామంలో ఉప సర్పంచ్ బాల నరసింహ సౌజన్యంతో కోలాటం మాస్టర్ శంకర్ సారథ్యంలో సుమారు 40 మంది మహిళలు కోలాటం ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా మహిళల కోలాటం ను ఎమ్మెల్సీ తిలకించారు. కోలాట ప్రదర్శనకు విచ్చేసిన ఎమ్మెల్సీ ని నిర్వాహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో మహిళలు కోలాటాలు గ్రామ సంస్కృతికి సాంప్రదాయానికి ప్రతీక అని అన్నారు. కోలాట ప్రదర్శనల ద్వారా శారీరక మానసిక ఉల్లాసాన్ని కలగజేస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వట్టాల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ బుర్రి బాల నరసింహ యాదవ్, హాలియా మాజీ మార్కెట్ డైరెక్టర్ బూడిద హరికృష్ణ యాదవ్,మాజీ నందికొండ మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్ రమేష్ జి, నాయకులు చంద్రమౌళి నాయక్,గ్రామ నాయకులు బుర్రి రామయ్య,బుర్రి హుస్సేన్,బుర్రి ముత్తయ్య, బుర్రి మోహన్,బుర్రి పున్నయ్య,నలావత్ వెంకట్ రామ్,సపావత్ చందు, కేతపల్లి మొగులయ్య, మరియు గ్రామ మహిళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధనార్జనే ధ్యేయంగా వాణిజ్య సముదాయాల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులు

### రోగాల పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ కి విజ్ఞప్తి చేసిన బీసీ జేపసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 21:**

రూల్స్ కు వ్యతిరేకంగా వాణిజ్య సముదాయాల్లో నిర్వహిస్తున్న ప్రైవేట్ ఆస్పత్రులను నియంత్రించాలని రోగాల పేరుతో పేదలను దోచుకుంటున్న ప్రైవేట్ ఆస్పత్రులపై చర్యలు తీసుకోవాలని కోరుతూ మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ గారిని కలిసి విజ్ఞప్తి చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో వైద్యం పక్కా వ్యాపారంగా మారిపోయిందని ప్రైవేట్ ఆస్పత్రుల యాజమాన్యాలు రోగులను ఆర్థికంగా పీలిచి పిప్పి చేస్తున్నాయి మారుమూల గ్రామీణ ప్రాంతాల నుంచి వైద్యం కోసం వచ్చే వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని చిన్నపాటి రోగాన్ని కూడా పలు రకాల వైద్య పరీక్షలు చేయించి సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. జ్వర బాధితులు వైద్యం కోసం ప్రైవేట్ ఆస్పత్రులకు వెళితే రక్త పరీక్షల పేరుతో నిలువు దోపిడీ చేస్తున్నారని అన్నారు. వేలకు వేలు ఫీజులు తీసుకుంటూ కనీసం లేబుల్లో ఆస్పత్రుల్లో కానీ ఫీజులో పట్టికను ఎక్కడ కూడా ఉంచడం లేదన్నారు వైద్యానికి ఒక్కొక్క ప్యాకేజీ నిర్ణయించి రోగులనుంచి భారీగా డబ్బులు దండుకుంటున్నారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఎస్పీ నాయుడు దొనేటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు భద్రత గురించి అవగాహన కార్యక్రమం

**- రామన్నపేట సిఐ ఎన్. వెంకటేశ్వర్లు, ఎస్సై డి. నాగరాజు**





**రామన్నపేట వెలుతురు న్యూస్ జనవరి 21:**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ -2026 ను రామన్నపేట మండలం లో గత వారం రోజుల నుండి సిఐ రామన్నపేట మరియు ఎస్సై రామన్నపేట నిర్వహించడం జరిగింది. వాహనదారులకు, ఆటో డ్రైవర్ లకు, ట్రాక్టర్ డ్రైవర్ లకు మరియు రామన్నపేట ట్రావెల్స్ యజమానులకు, రామన్నపేట లో రోడ్ సెప్టి గురించి అవగాహనా కార్యక్రమంను, నిర్వహించడం జరిగింది. ఇట్టి అవగాహనా కార్యక్రమం లో ప్రజలు రోడ్డు ప్రయాణం చేసేటప్పుడు సీటు బెల్ట్ ధరించాలి అని తప్పకుండ హేల్మంట్ దరించి ఉండాలని అదే విదంగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్సి మరియు ఇన్సురెన్స్ తప్పకుండ ఉండాలని ప్రజలకు తెలియజేసినారు. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ మరియు మద్యం త్రాగి వాహనాలను నడపడం ప్రాణంతకం అని ప్రజలకు తెలియజేసినారు. రోడ్డు ప్రమాదం వలన ఎంతో మంది వికలాంగులుగా మారుతున్నారని మరెందరో ప్రాణాలు కోల్పోయారని తెలియజేసినారు. డి. నాగరాజు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రామన్నపేట మండలం


## మున్సిపల్ ఎన్నికలకు జాగృతి దూరం

జరగనున్న మున్సిపల్ ఎన్నికలపై కవిత కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ ఉద్యమకారుడు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కవిత మాట్లాడారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎవరు మద్దతు కోరినా ఇస్తామని కవిత తెలిపారు. అవసరమైన చోట తనతో పాటు జాగృతి నేతలు ప్రచారం చేస్తారని చెప్పారు. ఫోన్ ట్యాపింగ్ కేసు తుదిదశకు చేరుతుందనే నమ్మకం తనకు లేదన్నారు. తనలాంటి బాధితులకు న్యాయం జరిగే అవకాశం లేదని చెప్పారు. కావాలనే హరీశ్‌రావుకు సిట్ నోటీసులు ఇచ్చి డైవర్షన్ చేస్తున్నారన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి కీలక వ్యాఖ్యలు చేశారు. గుంపు మేస్త్రీ, గుంట నక్క కలిసే ఉన్నారంటూ విమర్శించారు. ఫోన్ ట్యాపింగ్ పేరుతో డ్రామా మొదలుపెట్టారని ఆరోపించారు. మున్సిపల్ ఎన్నికల సమయంలోనే ఎందుకు విచారణ చేపట్టారని ఆమె ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్ ఇప్పట్లో తుది దశకు చేరుతుందని తాను అనుకోవడంలేదని ఆమె చెప్పారు. విచారణ వల్ల తనలాంటి బాధితులకు న్యాయం జరుగుతుందని భావించటంలేదని కవిత అన్నారు. పొలిటికల్ పవర్ బలహీన వర్గాలకు వచ్చినప్పుడే ఆ సమాజం బాగుపడుతుందన్నారు. చాలామంది ఎన్నికల్లో పోటీచేస్తామని అడుగుతున్నారని.. కానీ జాగృతి పూర్తిస్థాయి రాజకీయ పార్టీ కాలేదని వెల్లడించారు. యువత, మహిళలు ఎక్కడ పోటీచేసినా జాగృతి మద్దతిస్తుందని ఆమె స్పష్టం చేశారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు బీసీలను మభ్యపెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు 42 శాతం వాటా ఇవ్వకుండానే ప్రభుత్వం ఎన్నికలకు వెళుతోందని విమర్శించారు. జిల్లాల పునర్విభజన ఎప్పుడు జరిగినా సికింద్రాబాద్‌ను జిల్లా చేయాల్సిందేనని కవిత డిమాండ్ చేశారు. పీవీ.నరసింహారావు పేరు ఏదో ఒక జిల్లాకు పెట్టాలని కూడా కవిత కోరారు.కొత్త జిల్లాల ఏర్పాటుతో ఉద్యోగులు, యువతకు నష్టం జరిగిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్‌గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందని తెలిపారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నామని.. జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామని తెలిపారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి పక్రియ పూర్తవుతుందో లేదో చూడాలని కవిత అన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా



అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని తెలిపారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదని.. తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అంశానికి కూడా న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు లేదని అన్నారు. నైని బొగ్గు గని అంశం కంటే సింగరేణికి కొత్త బొగ్గు గనులు వచ్చేలా చూడాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ఎప్పటి నుంచో ఉందని.. కాంగ్రెస్ వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారని.. కొంత మందికి మాత్రమే సెలెక్టివ్‌గా ఇస్తున్నారని తెలిపారు. విచారణ చేయించాల్సిన కాంగ్రెస్ నేతలు లేఖ రాయాలని కోరడం విడ్డూరంగా ఉందని అన్నారు. జాగృతి అధికారంలోకి వచ్చిన తర్వాత.. 2014 నుంచి సమగ్ర విచారణ చేస్తామని తెలిపారు.గతంలో సర్పంచ్‌లను కలవని వారు ఇప్పుడు వారితో కలిసి ఫోటోలు దిగుతున్నారని.. ఇది సంతోషించదగ్గ విషయమన్నారు . దాంతో సామాజిక తెలంగాణ వైపు కొంత మేర అడుగులు పడుతున్నాయని చెప్పుకొచ్చారు. కేసీఆర్‌కు నోటీసులు ఇస్తారన్న అంశం గురించి తనకు తెలీదని, తాను ఇప్పుడు బీఆర్ఎస్‌లో లేనని స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ 300 డివిజన్ల ప్రతిపాదన బీఆర్ఎస్ హయాంలోనిదే అని, కాంగ్రెస్ ప్రభుత్వం ఆ ప్రతిపాదనను కొనసాగిస్తోందన్నారు. జాగృతి జనంబాట ముగింపు మార్చి పదో తేదీన అనుకుంటున్నామని.. ఆ తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ మంత్రుల అవినీతిపై ర్యాంకులు ప్రకటిస్తామని కవిత పేర్కొన్నారు.'నా టా÷-గ్గ÷ట్ హరీశ్ రావు, ఇంకా పెద్ద టా÷-గ్గ÷ట్ కూడా ఉంది. కేటీఆర్‌ను కూడా విమర్శించాను. బలమైన రాజకీయ భవిష్యత్ కోసం పటిష్ట ఎజెండా సిద్ధం చేసుకుంటున్నాను, ఈ దశలో నాకు నేనుగా ఎవరితోనూ మాట్లాడను. రాజకీయ కన్సల్టెన్సీలు ఎవరినీ నేను సంప్రదించలేదు, నన్ను సంప్రదించిన కొంత మందితో మాట్లాడాను' అని కల్వకుంట్ల కవిత వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారులు ముచ్చర్ల సత్యనారాయణ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కూడా ఉద్యమకారులను పట్టించుకోలేదని విమర్శించారు. ట్యాంక్‌బండ్ మీద ఆంధ్రావారి విగ్రహాలు తప్ప తెలంగాణ మహనీయులవి లేవని.. వాళ్ల విగ్రహాలు తొలగించాలని తాము అనటం లేదని.. అవసరం వస్తే తప్పదంటూ వ్యాఖ్యానించారామె. అమరజ్యోతిపై అవినీతి మరకలు పడ్డాయని, అందుకే దాన్ని ఓపెన్ చేయడంలేదని కవిత అన్నారు.ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ ఉద్యమకారుల విగ్రహాలు ఉండాలన్నారు. ముచ్చర్ల సత్యనారాయణ విగ్రహం అక్కడ పెట్టాలని కవిత డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఐదు శాతం ఓపెన్ కోటాను నాన్ లోకల్ గా మార్చడంతో రాష్ట్ర యువతకు నష్టం జరుగుతోందన్నారు. జాగృతి తరఫున అధ్యయనం చేస్తున్నాం, జిల్లాల పునర్విభజన కమిషన్ ఏర్పాటు చేస్తే నివేదిక ఇస్తామన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు కసరత్తు వేగంగా జరుగుతోందని.. జీహెచ్ఎంసీ ఎన్నికల నాటికి పక్రియ పూర్తవుతుందో లేదో చూడాలన్నారు. ఎన్నికల కమిషన్ వద్ద కూడా అడ్డంకులు సృష్టించే అవకాశం లేకపోలేదని అభిప్రాయపడ్డారు. పార్టీకి ఇంకా ఏ పేరు అనుకోలేదు, తెలంగాణ రాష్ట్ర జాగృతి సమితి అని కొందరు సూచించారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఏ అంశానికి కూడా న్యాయం చేస్తారన్న నమ్మకం తనకు లేదని.. నైనీ బొగ్గు గని అంశం కంటే సింగరేణికి కొత్త బొగ్గు గనులు వచ్చేలా చూడాలన్నారు. బీఆర్ఎస్ ఆ అంశం గురించి మాట్లాడకుండా నైనీ అంశాన్ని పట్టుకొంది.. సింగరేణిలో సైట్ విజిటింగ్ సర్టిఫికెట్ విధానం ఎప్పట్నుంచో ఉంది, కాంగ్రెస్ వచ్చిన తర్వాత దాన్ని ప్రధాన నిబంధనగా పెట్టారు, కొంత మందికి మాత్రమే సెలెక్టివ్ గా ఇస్తున్నారని కవిత అన్నారు. విచారణ చేయించాల్సిన కాంగ్రెస్ నేతలు లేఖ రాయాలని కోరడం విడ్డూరంగా ఉందన్నారు. జాగృతి అధికారంలోకి వచ్చిన తర్వాత 2014 నుంచి సమగ్ర విచారణ చేస్తామని.. అన్నారు. దాంతో సామాజిక తెలంగాణ వైపు కొంత మేర అడుగులు పడుతున్నాయని చెప్పారు.. జాగృతి జనంబాట ముగింపు మార్చ్ పదో తేదీన అనుకుంటున్నాం.. ఆ తర్వాత బీఆర్ఎస్, కాంగ్రెస్ మంత్రుల అవినీతిపై ర్యాంకులు ప్రకటిస్తామని స్పష్టం చేశారు. తన టా÷-గ్గ÷ట్ హరీశ్ రావు, ఇంకా పెద్ద టార్గెట్ ఉందన్నారు. కేటీఆర్ ను కూడా విమర్శించినట్లు చెప్పారు. బలమైన రాజకీయ భవిష్యత్ కోసం పటిష్ట ఎజెండా సిద్ధం చేసుకుంటున్నాను, ఈ దశలో నాకు నేనుగా ఎవరితోనూ మాట్లాడనని తెలిపారు. రాజకీయ కన్సల్టెన్సీలు ఎవరినీ తాను సంప్రదించలేదు, నన్ను సంప్రదించిన కొంత మందితో మాట్లాడానన్నారు.

## నూతన దంపతులు విష్ణువర్ధన్ యాదవ్ గౌతమి లను ఆశీర్వదించిన బీసీ జేపసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్



**మిర్యాలగూడ వెలుతురు జనవరి 21:**

బుధవారం రోజున మిర్యాలగూడ పట్టణంలోని నందిపాడు బైపాస్ రోడ్డు దగ్గర గల శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ లో బిజెపి నాయకులు జవ్వాజి సత్యనారాయణ యాదవ్,దుర్గమ్మ దంపతుల కుమారుడు విష్ణువర్ధన్ యాదవ్ గౌతమిల రిసెప్షన్ వివాహ మహోత్సవం శ్రీమన్నారాయణ ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమానికి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ బంటు వెంకటేశ్వర్లు గుండెబోయిన నాగేశ్వరరావు యాదవులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు.

## మాజీ ఎమ్మెల్యే కు శ్రీ మల్లికార్జున స్వామి వారి బ్రహ్మోత్సవలకు ఆహ్వానం



**భువనగిరి వెలుతురు జనవరి 21:**

రుస్తాపూర్ లో జరగబోయే శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామి జాతర కు మాజీ శాసన సభ్యులు గౌరవ నీయులైన. శ్రీమతి శ్రీ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి గారిని ఆహ్వానం. ఇవ్వడం. జరిగింది. కార్యక్రమం లో సర్పంచ్. పడమటి సంతోష్ రెడ్డి ర్యాకల రమేష్ యాదవ్. వార్డు సభ్యులు. జిన్న నరహరి. జిన్న కొండల్. గ్రామ శాఖ. అధ్యక్షులు. జిన్న నర్సింహా. మొగిరెడ్డి మల్లారెడ్డి. మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



**మునుగోడు వెలుతురు జనవరి 21:**

మునుగోడు మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాలో బిజెపి మండల నాయకులు పోలే వెంకటేశ్వర్లు అండాలు గారి కూతురులా పట్టువస్త్రాల కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ పందుల భాస్కర్.బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్. అడ్వకేట్ పందుల సైదులు . తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో వైద్యవిద్యకు పెద్దపీట

జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ పాల్గొన్నారు.యంగ్ ఇండియా ఇంటి గ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణానికి రూ.200 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవనానికి రూ.10 కోట్లు, ఎస్టీపీ ప్లాంటు (శుద్ధ త్రాగు నీటి కేంద్రం) నిర్మాణానికి రూ.17 కోట్లు, ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు,మొత్తంగా 263.40 కోట్ల అంచనాతో 19 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ.. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వపరంగా,శాఖ పరంగా, ఆర్థిక శాఖ పరంగా పనులకు అనుమతులు మంజూరు చేస్తే ధర్మపురి శాసనసభ నియోజకవర్గం అభివృద్ధి పనులు జరుగుతాయని నాదృష్టికి తీసుకువచ్చారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి గా నేను వాటిని వెంటనే ఆమోదం తెలిపామని అన్నారు.ధర్మపురి నియోజకవర్గంలో ఒక ఉమ్మడి కుటుంబం లాంటి యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు శంకుస్థాపన చేశాము. ప్రపంచంతో పోటీ పడే స్థాయిలో, ఇంటర్నేషనల్ స్థాయిలో ఏ రకంగా విద్యాభోదనలు, వసతులు కల్పిస్తున్నారో అదేవిదంగా యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లలో అందించబోతున్నట్లు తెలిపారు. ఒక్కో స్కూల్ కు 200 కోట్ల రూపాయలతో, దాదాపు 25 ఎకరాల్లో నిర్మించనున్నట్లు తెలిపారు.ఇందిరమ్మ రాజ్యం వస్తే పేదల గురించి,బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచన చేస్తుందని, మాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన ప్రజలకు తెలియజేయునది ఏమనగా మన బిడ్డల భవిష్యత్తే మన భవిష్యత్తు, మన తెలంగాణ రాష్ట్రం భవిష్యత్తు అని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి బంగారు భవిష్యత్తు సాధించాలని, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఉన్నత చదువులు చదివితే అనేక ప్రణాళికలు రూపొందిస్తారు.ఈ ప్రాంత అభివృద్ధి కోసం వారి మేధస్సును వినియోగిస్తారని తెలిపారు. అందుకోసమే రాష్ట్రంలో మెదటి సంవత్సరమే 200 కోట్లతో 100 స్కూల్స్ కు అనుమతులు ఇచ్చామని తెలిపారు. 22,500 కోట్ల రూపాయలతో ప్రణాళికలురూపొందించి మొదటి సంవత్సరం 11500 శాంక్షన్ చేశామని తెలిపారు.అందులో భాగంగానే ఈరోజు ధర్మపురి శాసనసభ నియోజకవర్గంలో భూమి పూజ చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా కలెక్టర్,విద్యాశాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ త్వరగాపనులు పూర్తిచేయాలని ఆదేశించారు. ప్రతినెల బిల్లులు మంజూరు చేసే భాద్యత ప్రభుత్వానిదని తెలిపారు.ఇదే విషయాన్ని అన్ని జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఇదివరకే తెలిపామని అన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు నిరుపేదవానికి ఉండడానికి ఒక గూడు లాగా ఉపయోగపడుతుంది.5 లక్షల రూపాయలు ఇస్తే ఇండ్లు నిర్మించుకుని పేదవాడు ఆత్మగౌరవం తో నివసిస్తాడని అన్నారు. మెదటి సంవత్సరమే 4.50 వేల ఇండ్లను మంజూరు చేశామని తెలిపారు.అదేవిధంగా మహిళలందరు మహాలక్ష్మిలాగా చూస్తూ ఇందిరమ్మ చీరలు అందిస్తున్నామని తెలిపారు. ఖర్చుతో కూడుకున్న కట్టుకోడానికి ఉపయోగ పడే విధంగా నాణ్యమైన చీరలను ప్రతి ఒక్క మహిళకు అందిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో విద్య, వైద్యం, సంక్షేమ రంగాల అభివృద్ధికి సంకల్పబద్ధంగా పని చేస్తోందన్నారు.ఒక రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే పిల్లలు చదువులో ముందుకు రావాలి, వారికి నాణ్యమైన వసతులు అందాలి అనే భావనతో ఈ కార్యక్రమాలు చేపట్టామన్నారు. జిల్లాలో ఇంటిగ్రేటెడ్ మోడల్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించాం.ఒకే ప్రాంగణంలో విద్య, ఆటలు, హాస్టల్, ల్యాబ్స్, డైనింగ్, క్రీడలు అన్నీ ఉండేలా ప్రణాళిక రూపొందించామని. పేద కుటుంబాల పిల్లలకు మంచి అవకాశాలు ఇస్తే వారు సమాజంలో పెద్దస్థాయికి ఎదుగుతారని మేము నమ్ముతున్నామని,అలాగే, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.10 కోట్లు మంజూరు చేస్తున్నామని. ఈ కళాశాల దశాబ్దాలుగా తాత్కాలిక భవనాల్లో నడుస్తుందని. ఇప్పుడు శాశ్వత భవనం నిర్మాణంతో విద్యార్థులకు ప్రయోగశాలలు, లైబ్రరీ, ఇతర సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని,త్రాగునీటి సమస్యను పరిష్కరించే దిశగా రూ.17 కోట్లతో ఎస్టీపీ ప్లాంట్?ను ఏర్పాటు చేస్తున్నామని. ఆరోగ్యానికి నీరు ఎంత ముఖ్యమో అందరికీ తెలుసు,శుద్ధ నీరు అందితే అనారోగ్య సమస్యలు తగ్గుతాయని,ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2కోట్లు కేటాయించామని, అనేక మంది విద్యార్థులు వసతి లేకపోవడం వల్ల చదువు ఆపాల్సి వస్తుందని. ఆ సమస్య ఇకుండదు. మంచి పఠన వాతావరణం లభిస్తుందని, వెనుకబడిన వర్గాలు చదువులో, ఉద్యోగాల్లో, సమాజ నిర్మాణంలో ముందుకు రావాలంటే ప్రభుత్వం చేయాల్సిన పని చేస్తున్నామని, అభివృద్ధి అంటే కేవలం భవనాల నిర్మాణం కాదు, ప్రజల జీవితాలలో మార్పు రావడం అని,జగిత్యాల జిల్లాకు అభివృద్ధి చేయాల్సిన పనులు చాలా ఉన్నాయని,వాటిని దశలవారీగా పూర్తి చేస్తున్నామని. మరిన్ని పనులు కూడా త్వరలో ప్రకటిస్తామని,రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తున్నామని, ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం అని ఎన్నికల సమయంలో చేసిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని,పారదర్శకత, నిబద్ధత, సంకల్పంతో ముందుకు సాగుతున్నామని,జగిత్యాల జిల్లాకు విద్య, వైద్యం , సంక్షేమ రంగాల్లో మంచి అవకాశాలు రావడానికి కొత్త ప్రణాళికలు కూడా సిద్ధం చేస్తున్నాం. యువతకు ఉద్యోగాలు, చదువు, నైపుణ్యాల పెంపుకై ప్రత్యేక కార్యక్రమాలు తీసుకువస్తామని ప్రజలు ఇచ్చిన ఆశీస్సులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు






అన్నారు. మీ మద్దతు ఉంటే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువస్తామని, అందరికీ అభివృద్ధి అందించే సమాన అవకాశాల రాష్ట్రాన్ని నిర్మించడమే మా లక్ష్యం అని అన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముక. రైతులు బలంగా ఉంటే రాష్ట్రం బలంగా ఉంటుందని,రైతు కుటుంబాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పలు కార్యక్రమాలు చేపట్టిందని, ఎరువులు, విత్తనాలు, మద్దతు ధర, సాగునీటి సదుపాయాల కల్పన, మార్కెట్ లింకేజీ అన్న అంశాలను ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో చూస్తుందని, గతంలో రైతులు ఎదుర్కొన్న అనేక సమస్యలను పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని. పంటల భీమా, పంటల నిల్వ, పంటల మార్కెటింగ్ వంటి అంశాల్లో ఆధునిక విధానాలు అమలు చేస్తున్నామని,వ్యవసాయం మాత్రమే కాదు, గ్రామీణాభివృద్ధి కూడా తిరుగులేని ప్రాధాన్యం కలిగిన రంగం. గ్రామాల్లో విద్య, ఆరోగ్యం, నీరు, రహదారులు మెరుగైందే రైతు కుటుంబాల భవిష్యత్తు కూడా మెరుగుపడుతుంది. అందుకే ఈ జిల్లాలో విద్య, త్రాగునీరు, సంక్షేమ రంగాల్లో భారీ మొత్తంలో నిర్మాణాలు చేపట్టామని అన్నారు.ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవనానికి రూ.200 కోట్లు, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు రూ.10 కోట్లు, ఎస్టీపీ త్రాగునీటి ప్లాంట్?కు రూ.17 కోట్లు, అలాగే ఎస్సీ బాలుర వసతిగృహానికి రూ.2 కోట్లు కేటాయించడం ద్వారా గ్రామీణ ప్రాంతంలో మౌలిక వసతులు బలోపేతం అవుతున్నాయి అని ఆయన అన్నారు.విద్యతో పాటు నైపుణ్యాలు పెరిగితే రైతు కుటుంబాల పిల్లలు కొత్త రంగాల్లో ముందుకు సాగుతారు. వ్యవసాయ రంగానికే పరిమితం కాకుండా రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాల్లో కూడా భాగస్వాములు అవుతారు.మా ప్రభుత్వం యువతకు నైపుణ్యాల పెంపును కూడా ముఖ్య ఆవశ్యకతగా చూస్తుందని,రాష్ట్రంలో సాగునీరు అందించే ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని. మైక్రో ఇరిగేషన్, డ్రిప్, స్ప్రింక్లర్ వంటి ఆధునిక నీటిపారుదల పద్ధతులను రైతులకు అందుబాటులోకి తీసుకువస్తున్నామని. వ్యవసాయం లాభదాయకంగా మారే దిశగా మార్కెట్ వ్యవస్థలో కూడా సంస్కరణలు ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతుల పట్ల ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరిస్తోంది. రైతు ఆత్మగౌరవం పరిరక్షించడం మా ప్రభుత్వ లక్ష్యం. రైతు కుటుంబాల్లో ఎవ్వరూ వెనుకబడిపోకుండా రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు చర్యలు తీసుకుంటామని,ఈ జిల్లాలో చేపట్టిన విద్యా, నీటి, సంక్షేమ నిర్మాణాలతో గ్రామీణ ప్రాంతం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని, ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేలా ప్రతి కార్యక్రమం ప్రణాళికాబద్ధంగా అమలుచేస్తామని. గ్రామీణాభివృద్ధి అంటే రాష్ట్ర అభివృద్ధే. ఆ దిశగా మేము కట్టుబడి ఉన్నాం” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ. సమాజంలో వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యంతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తుందని, కేవలం పథకాలు ప్రకటించడం కాదు, ఆ పథకాలు లక్ష్యానికి చేరేలా కార్యాచరణ రూపొందించడం మా ప్రాధాన్యం అని ఆయన అన్నారు. ప్రత్యేకంగా విద్యారంగంలో పేద, వెనుకబడిన,అగ్రహార ప్రాంతాల విద్యార్థులకు మంచి వాతావరణం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది. విద్య ఉండాలి అంటే వసతి, ఆహారం, భద్రత, పఠన వాతావరణం అన్నీ ఉండాలి. అందుకే ఈ జిల్లాలో ఎస్సీ బాలుర వసతిగృహ నిర్మాణానికి రూ.2 కోట్లు కేటాయించామని అన్నారు.వసతిగృహాలు నిర్మించడం ద్వారా అనేక మంది విద్యార్థులు నగరాలకు వలస వెళ్లే సమస్య తగ్గుతుంది, వారి కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుంది, చదువు మీద దృష్టి పెట్టే అవకాశం పెరుగుతుంది, గ్రామాలు, మండలాలు, జిల్లాల పరిధిలో ఉన్న పాఠశాలలు మరియు కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు వసతి లభించడం అనేది సామాజిక న్యాయం దిశగా ఒక ముందడుగు. విద్య అవకాశాలు అందుబాటులో ఉన్నప్పటికీ, వసతి లేకపోవడం వల్ల వెనుకబడిన వర్గాలు ఎదుర్కొన్న సమస్యలను ప్రభుత్వం అర్థం చేసుకుంది అని అన్నారు. ఇది ఒక్క వసతిగృహం మాత్రమే కాదు, రాష్ట్రవ్యాప్తంగా వసతిగృహాల నిర్మాణాన్ని దశలవారీగా చేపడుతున్నామని, విద్యార్థుల సంక్షేమం అంటే సామాజిక శక్తి పెరగడం. అదే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందని ఈ జిల్లాలో చేపడుతున్న విద్య, నీరు, సంక్షేమ నిర్మాణాలు కలిసి గ్రామీణ అభివృద్ధిని వేగవంతం చేస్తాయని. ఇంటిగ్రేటెడ్ పాఠశాల, డిగ్రీ కళాశాల, ఎస్టీపీ త్రాగునీటి కేంద్రం, వసతిగృహం ఈ నాలుగు నిర్మాణాలు సమాజంలోని పలు వర్గాలకు లాభాన్ని అందించే విధంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.వెనుకబడిన వర్గాలు ఉద్యోగ రంగంలో, విద్య రంగంలో, వ్యవసాయ రంగంలో, పారిశ్రామిక రంగంలో ముందుకు రావడానికి ప్రభుత్వం వివిధ పథకాలు రూపొందిస్తోంది అని, అంకిత భావంతో పనిచేసే విద్యార్థులు అవకాశాన్ని పొందడానికి ప్రభుత్వం అడ్డుగా ఉండదని, వారికి అండగా ఉంటుందని ఆయన అన్నారు. ధర్మపురి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కృపతో, ధర్మపురి నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించి నన్ను గెలిపించినందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పరచడంలో ఎల్లవేళలా కృషి చేస్తానని తెలిపారు. అదేవిధంగా ధర్మపురి నియోజకవర్గానికి 3 ప్యాక్స్ మంజూరు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ను కోరారు. అదేవిధంగా ధర్మపురి ని రెవిన్యూ డివిజన్, ట్రెజరీలను మంజూరు చేయాలని, వెనుగుమట్ల, దొంగతుర్తి లకు సబ్ స్టేషన్లు మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ను కోరగా వారు సానుకూలంగా స్పందించి త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారని, అదే విధంగా జిల్లా అభివృద్ధి, నియోజకవర్గం అభివృద్ధి కొరకై అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు ఇచ్చిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం మా బాధ్యత. రాష్ట్ర అభివృద్ధి అంటే కేవలం పట్టణాల అభివృద్ధి కాదు, గ్రామాలకు అభివృద్ధి రావడం. వెనుకబడిన వర్గం ముందుకు రావడం. విద్యార్థుల భవిష్యత్తు వెలిగిపోవడం.జగిత్యాల జిల్లాలో ప్రారంభించిన ప్రాజెక్టులు త్వరగా పూర్తయ్యేలా సంబంధిత శాఖలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రభుత్వ విప్ శ్రీ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.సాగునీటి ప్రాజెక్ట లు అభివృద్ధి ప్రజా ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.అలాగే మా వేములవాడ నియోజకవర్గంలోని మూడు మండలాలు జగిత్యాల జిల్లాలో ఉండడం మూడు మండలాలకు ముఖ్యమైన సుమారు 45000 ఎకరాలకు సాగునీరు అందించే కలికోట, సూరారం ప్రాజెక్ట్ భూమి సేకరణకు ఇప్పటివరకు 44 కోట్ల 50 లక్షల నిధులు మంజూరయ్యాయని, మరో 34 కోట్లు రానున్నాయని తెలిపారు. కథలాపూర్ మండలానికి సబ్స్టేషన్ మంజూరు చేసినందుకు ఉపముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపారు. వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి లాగే ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అభివృద్ధి కి మా ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ. ధర్మపురి అభివృద్ధికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. మంగళవారం రోజున జగిత్యాల లో 235 కోట్లతో మెడికల్ కాలేజీ భవనం, క్రిటికల్ కేర్ భవనాల శంకుస్థాపన ప్రారంభోత్సవం మన సంక్షేమ శాఖ మంత్రి ఆధ్వర్యంలో జరుపుకున్నామని తెలిపారు. ధర్మపురి తో పాటు జగిత్యాలకు మంజూరైన యంగ్ ఇండియా స్కూల్స్ ఇంటిగ్రేటెడ్ స్కూల్ సంబంధించి భూమి అలాట్మెంట్ త్వరలో జరుగుతుందని తెలిపారు. జగిత్యాల జిల్లా కేంద్రంలో విద్యుత్తు లైన్ల మార్పు విద్యుత్ స్తంభాల ఏర్పాటు సబ్స్టేషన్లో మంజూరు చేయాలని ఉప ముఖ్యమంత్రి కు కోరారు. జిల్లా ఇన్చార్జి మంత్రి జిల్లాలో కేంద్రీయ విద్యాలయం, ఇంటిగ్రేటెడ్ స్కూలుకు తమ యొక్క పూర్తి సహకారం అందించాలని కోరారు. జగిత్యాల జిల్లాలో లక్ష్మీపూర్ లో ప్రారంభించిన సీడ్ ప్రాసెసింగ్ యూనిట్ కు ఇప్పటివరకు కోటి 26 లక్షలు మంజూరు అయ్యాయని, మరొక మూడున్నర కోట్లు మంజూరు చేయాలని, వ్యవసాయ శాఖ మంత్రిని కోరారు. తదనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల జంబో చెక్ అందించడం జరిగింది.అలాగే వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. వీరితో పాటు ట్రైకార్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ లు, బెల్లయ్య నాయక్, తిరుపతి, పెద్దపెల్లి, రామగుండం ఎమ్మెల్యేలు, విజయ రమణ రావు, మక్కాన్ సింగ్ ఠాగూర్, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, టి.ఎస్.ఎన్.పి.డి.ఎల్ సి.ఎం.డి వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లా అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, వివిధ స్థాయిల రాజకీయ ప్రతినిధులు, వివిధ స్థాయిల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సొంత ఆయిల్ ఉత్పత్తిపై భారత్ దృష్టి



**న్యూఢిల్లీ, జనవరి 21, ( వెలుతురు)**

భారత్ ప్రపంచంలో చమురు వినియోగ దేశాల్లో రెండోస్థానంలో ఉంది. మొదటిస్థానంలో చైనా ఉంది. భారత్ 90 శాతం చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటోంది. మూడేళ్లుగా జరుగుతున్న ఉక్రెయిన్?రష్యా యుద్ధంతో అమెరికా, యూరోపియన్ యూనియన్ దేశాలు రష్యా ఆయిల్ దిగుమతులు నిలిపివేశాయి. ఈ నేపథ్యంలో మిత్రదేశమైన రష్యాకు భారత్ అండగా నిలిచింది. మరోవైపు రష్య కూడా బహిరంగ మార్కెట్ కన్నా తక్కువ ధరకు ఇంధనం సరఫరా చేస్తోంది. అయితే దీనిని అమెరికా జీర్ణించుకోవడం లేదు. ఈ కరణంగానే అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై 25 శాతం అదనపు సుంకాలు విధించారు. ఇంకా విధిస్తామని బెదిరిస్తున్నాడు. మరోవైపు వెనుజువెలా ఆక్రమణ నేపథ్యంలో రష్యాలోని షెల్ ఆయిల్‌ను భారత్‌కు సరఫరా చేయాలని ప్లాన్ వేస్తున్నాడు. ఈ క్రమంలో భారత్ వైవిధ్యమైన మార్గాలు అన్వేషిస్తోంది. ఇంధన భద్రతను బలోపేతం చేస్తోంది. తాజాగా యూఏఈ అధ్యక్షుడు మొహమ్మద్ బిన్ జాయెద్ పర్యటన సందర్భంగా మోదీతో కీలక చర్చలు జరిపారువెనెజువెలాలోని ‘సాన్ క్రిస్టోబల్’ ప్రాజెక్టుల్లో ఓఎన్జీసీకి పెద్ద వాటాలు ఉన్నాయి. 600 మిలియన్ డాలర్ల లాభాలు చమురు రూపంలో అందుతాయి. కానీ అక్కడి ముదురో ప్రభుత్వం కూలిపోవడంతో ఇప్పుడు సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. మరోవైపు గయానాలో 11 బిలియన్ బ్యారెళ్ల నిల్వల్లో ఓఎన్జీసీ, రిలయన్స్ 2026 వేలంలో పాల్గొని ఉత్పత్తి హక్కులు సాధించబోతున్నాయిరష్యాలో ఓఎన్జీసీకి సాఖాలిన్?1లో 20%, వాంకోర్ క్షేత్రంలో 26% వాటాలు. 2009లో టామ్స్క్ ప్రాంతంలో ఇంపీరియల్ ఎనర్జీని పూర్తిగా స్వాధీనం చేసుకుంది. ఈ ప్రాజెక్టులు భారత ఇంధన అవసరాలకు స్థిరమైన మద్దతు.అబుదాబిలో బీపీసీఎల్, ఐవోసీ కలిసి ఃఉర్జా భారత్’ సంస్థ ఆన్‌షోర్ బ్లాక్?1లో చమురు కనుగొన్నాయి. తాజాగా ఎక్స్ఎన్?76 (షిలైఫ్) బావిలో తేలిక ముడి చమురు, ఎక్స్ఎన్?79 (హబ్షాన్)లో కొత్త నిక్షేపాలు లభించాయి. 6,162 చ.కి.మీ. విస్తీర్ణంలో 100% హక్కులతో పూర్తి ఉత్పత్తి అనుమతి. 2019 నుంచి సాగుతున్న అన్వేషణ దశ ముగిసి, భారీ పెట్టుబడులతో తవ్వకాలు మొదలయ్యాయి. యూఏఈ ఇంధన ఉత్పత్తిలో కూడా ఇప్పుడు భారత్‌కు అతిపెద్ద భాగస్వామిగా మారింది.సౌదీ సరఫరాలు, రష్యా?వెనెజువెలా?గయానా ప్రాజెక్టులు, అబుదాబి ఉత్పత్తి ? ఇవి భారతాన్ని దిగుమతి ఆధారాల నుంచి స్వావలంబన వైపు నడిపిస్తున్నాయి. అమెరికా ఒత్తిడికి భారత్ స్వయం సమృద్ధి మార్గం ఎంపిక చేసుకుంది.

## పోలీసుల అదుపులో ఆదివతి




**తిరువనంతపురం, జనవరి 21, ( వెలుతురు)**

అబద్ధం ఊరు మొత్తం తిరిగేలోపు నిజం గడప దాటుతుంది అంటారు. కానీ, అబద్ధాల వల్ల చాలామంది జీవితాలు ప్రభావితం అవుతుంటాయి. ఊహించని విధంగా మారిపోతుంటాయి.. కొన్ని సందర్భాలలో జరగకూడని దారుణాలు చోటు చేసుకుంటాయి. అటువంటిదే ఈ సంఘటన కూడా.ఆ వ్యక్తి పేరు దీపక్. కేరళ రాష్ట్రంలో ఓ వస్త్ర పరిశ్రమలో పనిచేస్తున్నాడు. ఇటీవల అతడు కేరళ రాష్ట్రంలోని ప్రభుత్వం నడిపే బస్సులో ప్రయాణించాడు. ఆ సమయంలో బస్సులో సీట్ లేకపోవడంతో నిలబడి ప్రయాణించాడు. అతని ముందు ఒక యువతి ఉంది. ఆ యువతికి, అతనికి చాలా దూరమే ఉంది. అయినప్పటికీ ఆమె సెల్ఫీ వీడియో తీసుకొని.. తనను అతడు అసభ్యంగా తాకాడు అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది. వాస్తవానికి ఆ వీడియోలో అతడు ఆమెను తాకుతున్నట్టుగాని.. ఇబ్బంది పెడుతున్నట్టు గాని కనిపించలేదు.సోషల్ మీడియాలో ఆ వీడియో విస్తృతంగా కనిపించడంతో దీపక్ అవమానానికి గురయ్యాడు. అసలే సున్నిత మనస్కుడైన దీపక్ తన గదిలో బలవన్మరణానికి పాల్పడ్డాడు. దీంతో అతడు నివసించే గోవిందాపురం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దీపక్ వ్యవహారం కేరళ రాష్ట్రంలో సంచలనం సృష్టించింది. ఎవరితోనూ గొడవలు పెట్టుకోకుండా.. మర్యాదపూర్వకంగా వ్యవహరించే దీపక్ మీద ఆ యువతి ఆ స్థాయిలో ఆరోపణలు చేయడం కలకలం సృష్టించింది. దీంతో స్థానికులు ఈ విషయాన్ని మీడియా ద్వారా బయటపెట్టారు. అది కాస్త సోషల్ మీడియా లోకి ఎక్కింది. ద్వారా దీపక్ కు దేశ వ్యాప్తంగా సానుభూతి పెరిగింది.ఈ వ్యవహారం కేరళ రాష్ట్ర ప్రభుత్వ పెద్దల వరకు వెళ్లడంతో.. విచారణకు ఆదేశించారు. దీంతో పోలీసులు రంగంలోకి దిగి వాస్తవాలను బయటపెట్టే ప్రయత్నం చేశారు. వాస్తవానికి ఈ వ్యవహారంలో దీపక్ ప్రమేయం లేదని.. అతడు ఎటువంటి అసభ్యకరమైన ప్రవర్తనకు పాల్పడలేదని తేలింది. దీంతో కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంత పోలీసులు ఆ యువతిపై కేసు నమోదు చేశారు.. ప్రస్తుతం ఆదివతి పోలీసుల అదుపులో ఉంది. దీపక్ మీద ఆమె ఆరోపణ చేయడం వెనక బలమైన కారణం ఉందని తెలుస్తోంది. సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి ఆమె ఈ ప్రయత్నం చేసిందని.. కానీ ఆమె చేసిన ఈ పని వల్ల ఒక వ్యక్తి నిండు జీవితం బలైపోయిందని నెటిజన్లు వాపోతున్నారు.

## నూతన ఎలక్ట్రికల్ ఏఈ సంతోష్ కుమార్ కు ఘన సన్మానం


**జహీరాబాద్ వెలుతురు జనవరి 21:**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం పరిధి కోహిర్ మండల విద్యుత్ శాఖ అసిస్టెంట్ ఇంజినియర్ గా సంతోష్ కుమార్ బుధవారం నాడు సాయంత్రం బాధ్యతలు స్వీకరించిన అనంతరం మండల పరిధిలోని రాజినెల్లి గ్రామానికి చెందిన మధుకర్ సబ్ కాంట్రాక్టర్ గ్రామస్తులతో కలిసి మర్యాదపూర్వకంగా కలిసి పులమల శాలువకప్పి ఘనంగా సన్మానించారు. ఇంతకు ముందు సబ్ ఇంజినియర్ విభాగంలో ఉన్న అబ్దుల్ అజీజ్ ఇంచార్జ్ అసిస్టెంట్ ఇంజినియర్ గా బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన స్వీకరించిన సంతోష్ కుమార్ మునిపల్లి మండల ఏఈ గా బాధ్యతలు స్వీకరిస్తూ కోహిర్ మండల ఏఈ గా బదిలీపై వచ్చారు. మండల రైతులు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించి మండల ప్రజల్లో, రైతుల్లో శాశ్వతంగా పేరును సంపాదించుకోవలని ఈ సందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జలీల్ పాష, షేక్ మొయిన్, రాజ్ కుమార్, రాజినెల్లి గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు. అందరి సహకారంతో కన్నుల పండుగగా సేవాలాల్ మహారాజ జయంతి

## వరంగల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటరెడ్డి ఇంట్లో ఏసీబీ సోదాలు

**వరంగల్ జనవరి 21, ( వెలుతురు)**



డిప్యూటీ కలెక్టర్ వెంకటరెడ్డి ఇంట్లో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో భాగంగా తెలంగాణ వ్యాప్తంగా మొత్తం 10 చోట్ల ఏసీబీ సోదాలు కొనసాగుతున్నాయి. హైదరాబాద్, రంగారెడ్డి, వరంగల్ జిల్లాల్లో ఉన్న ఆయనకు సంబంధించిన ఇళ్లు, కార్యాలయాలు, అనుబంధ ప్రదేశాల్లో ఒకేసారి తనిఖీలు చేపట్టినట్లు సమాచారం.ప్రాథమిక విచారణలో అక్రమంగా వందల కోట్ల రూపాయల ఆస్తులు కూడబెట్టినట్లు ఆరోపణలు ఉన్నాయి. నగదు, కీలక పత్రాలు, స్థిరాస్తుల వివరాలపై అధికారులు సవివరంగా పరిశీలిస్తున్నారు. సోదాలు పూర్తయ్యాక పూర్తి వివరాలను ఏసీబీ వెల్లడించే అవకాశం ఉంది.

# అనుకున్న టైమ్‌కే వారణాసి విడుదల


సూపర్‌స్టార్ మహేశ్ బాబు ,దర్శకధీరుడు రాజమౌళి కలయికలో తెరకెక్కుతున్న భారీ ప్రాజెక్ట్ 'వారణాసి'పై ఇప్పటికే దేశవ్యాప్తంగా అంచనాలు భారీగా ఏర్పడ్డాయి. రెండు నెలల క్రితం హైదరాబాద్‌లో నిర్వహించిన గ్రాండ్ ఈవెంట్‌లో ఈ సినిమా టైటిల్‌ను అధికారికంగా ప్రకటించడంతో పాటు, విడుదల సంవత్సరాన్ని కూడా మేకర్స్ వెల్లడించారు. అయితే రాజమౌళి సినిమాలు అనుకున్న షెడ్యూల్‌కు కచ్చితంగా పూర్తవుతాయా అనే సందేహం ప్రేక్షకుల్లో కొత్తది కాదు. గత చిత్రాల అనుభవం నేపథ్యంలో, 'వారణాసి' నిజంగా 2027లో విడుదల అవుతుందా? అనే ప్రశ్నలు సోషల్ మీడియాలో గట్టిగానే వినిపించాయి. ఈ నేపథ్యంలో తాజాగా చిత్రబృందం మరోసారి స్పందించి, సినిమా 2027లోనే ప్రేక్షకుల ముందుకు వస్తుందని స్పష్టత ఇచ్చింది. ఈ ప్రకటనతో కొంతమంది అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తుండగా, మరికొందరు మాత్రం ఇంకా సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. ఉగాది లేదా శ్రీరామనవమి లాంటి పండుగ సీజన్‌లో సినిమా విడుదలయ్యే అవకాశముందని ఫ్యాన్స్ అంచనా వేస్తున్నారు. అయితే, ఇంకా ఏడాది మాత్రమే మిగిలి ఉండటంతో అంత భారీ ప్రాజెక్ట్‌ను ఆలోపు పూర్తి చేయగలరా అనే చర్చ కూడా జోరుగా సాగుతోంది. ఈ చిత్రంలో మహేశ్ బాబు సరసన గ్లోబల్ స్టార్ ప్రియాంక చోప్రా హీరోయిన్‌గా నటిస్తున్నారు. ఇది మహేశ్ కెరీర్‌లోనే కాకుండా, ప్రియాంకకు కూడా ఒక ప్రత్యేకమైన ఇండియన్ ప్రాజెక్ట్‌గా మారనుంది. విలన్ పాత్రలో మలయాళ నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ కనిపించనుండటం మరో హైలైట్. అంతేకాదు, సినిమాలో ఒక కీలక ఘట్టంలో మహేశ్ బాబు రాముడి పాత్రలో కనిపిస్తారని రాజమౌళి ఇప్పటికే వెల్లడించడంతో ఈ అంశంపై కూడా భారీ ఆసక్తి నెలకొంది. 'వారణాసి'ని టైమ్ ట్రావెల్ కాన్సెప్ట్‌తో, భారతీయ పురాణాలు, ఆధునిక సైన్స్‌ను మేళవిస్తూ రూపొందిస్తున్నారని సమాచారం. భారీ బ్జడెట్, అంతర్జాతీయ స్థాయి టెక్నికల్ టీమ్‌తో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నట్లు తెలుస్తోంది. అందుకే అభిమానులు 'రిలీజ్ ఆలస్యమైనా పర్వాలేదు, కానీ ఇది లైఫ్‌టైమ్ ఎక్స్‌పీరియన్స్ మూవీ కావాలి' అంటూ సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. మొత్తానికి, మేకర్స్ 2027 డేట్‌కు కట్టుబడి ఉన్నామని మరోసారి స్పష్టం చేసినప్పటికీ, ఈ సినిమా చుట్టూ ఉన్న క్యూరియాసిటీ మాత్రం రోజు రోజుకీ పెరుగుతూనే ఉంది. 'వారణాసి' ఎప్పుడు వచ్చినా, అది




భారతీయ సినిమాకు మరో మైలురాయిగా నిలుస్తుందనే నమ్మకం అభిమానుల్లో బలంగా ఉంది.

# పూరి స్లమ్ డాగ్ నుంచి.. విజయ్ ఫస్ట్ లుక్

**హైదరాబాద్ వెలుతురు బ్యూరో (ఉదయ్ కిరణ్) జనవరి 21 :** తమిళ నటుడు విజయ్ సేతుపతి దర్శకుడు పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో రూపుదిద్దుకుంటున్న పాన్ ఇండియా మూవీ స్లమ్ డాగ్ 33 టెంపుల్ రోడ్ చిత్రం షూటింగ్ పార్ట్ పూర్తయింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉంది.ఈ సినిమాలో కీలక పాత్ర పోషిస్తున్న 'దునియా' విజయ్ కుమార్ లుక్‌ను మంగళవారం విడుదల చేశారు. ఈ లుక్ పోస్టర్‌లో రఫ్ లుక్‌లో కనిపించారు విజయకుమార్. చిత్రంలో ఆయన పాత్ర చాలా విభిన్నంగా ఉంటుందని పూరి జగన్నాథ్ చెప్పారు.సినిమాలో సంయుక్త మీనన్ కథానాయికగా నటిస్తుండగా టబు మరో కీలక పాత్ర పోషి స్తున్నారు. 'అర్జున్రెడ్డి', 'యానిమల్' చిత్రాలకు సంగీతం సమకూర్చిన హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ సినిమాకు సంగీత దర్శకుడు. ఐదు భాషల్లో విడుదల కానున్నఈ చిత్రాన్ని పూరి జగన్నాథ్, చార్మి కౌర్, జేబీ నారాయణరావు నిర్మిస్తున్నారు.







# పవన్ ఉస్తాద్ కోసం చంద్రబోస్ పట్టు

## మేనరిజానికి తగ్గట్లుగా బ్యాక్ గ్రౌండ్ సాంగ్


పవన్ కల్యాణ్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న చిత్రం ఉస్తాద్ భగత్ సింగ్. హరీష్ శంకర్ డైరెక్ట్ చేస్తున్న ఈ మూవీలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. రాశీఖన్నా కీలక పాత్ర పోషిస్తోంఇ. టాలీవుడ్ టాప్ లీడింగ్ ప్రొడక్షన్ హౌజ్ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తోంది. ఈ మూవీ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన ఫస్ట్ సింగిల్ దేఖ్ లేంగే సాలా నెట్టింటిని షేక్ చేస్తుందని తెలిసిందే. తాజాగా మరో క్రేజీ అప్‌డేట్ అందించారు మేకర్స్. ప్రముఖ లిరిసిస్ట్ చంద్రబోస్ రాసిన బ్యాక్ గ్రౌండ్ సాంగ్ రెడీ అయింది. ఆస్కార్ అవార్డు విన్నర్ చంద్రబోస్ సెన్సేషనల్ లిరిక్స్‌తో పవన్ స్టార్ మేనరిజాన్ని మరోసారి చూపించబోతుంది. వేచి ఉండండి.. అంటూ చంద్రబోస్ రిలిక్స్ సిద్దం చేస్తున్న స్టిల్‌ను షేర్ చేశారు. ఇప్పుడీ స్టిల్ నెట్టింట వైరల్ అవుతూ మరో బ్లాక్ బస్టర్ సాంగ్ రెడీ అవుతుందని చెప్పకనే చెబుతోంది. దేవీ శ్రీ ప్రసాద్ కంపోజిషన్‌లో విశాల్ దడ్‌లానీ పాడిన రంపంపం రంపంపం స్టెప్పేస్తే భూకంపం.. దేఖ్‌లేంగే సాలా సాంగ్ అంటూ లాంగ్ గ్యాప్ తర్వాత పవన్ కల్యాణ్‌లోని స్టైలిష్ డ్యాన్స్‌ను మరోసారి సిల్వర్ స్క్రీన్‌పై చూపించబోతున్నట్టు విజువల్స్ క్లారిటీ ఇచ్చేశారు. ఇక భగత్.. భగత్ సింగ్ మహంకాళి పోలీస్‌స్టేషన్, పత్తర్ గంజ్, ఓల్డ్ సిటీ. ఈ సారి పర్ ఫార్మన్స్ బద్దలైపోద్ది.. అంటూ ఉస్తాద్ భగత్ సింగ్ గ్లింప్స్‌లో పవన్ కల్యాణ్ తనదైన స్టైల్‌లో డైలాగ్స్ చెబుతూ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాడు. గబ్బర్ సింగ్ లాంటి బ్లాక్ బస్టర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని మార్చి చివరి వారంలో లేదా ఏప్రిల్‌లో ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ఎ÷-లాన్ చేస్తుండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది.

# నవీన్ చంద్ర హనీ మూవీ

నవీన్ చంద్ర కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'హనీ'. ఈ సినిమాకు కరుణకుమార్ దర్శకత్వం వహిస్తున్నాడు. క్షుం ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై రవి పీట్ల, ప్రవీణ్ కుమార్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. టీజర్ చూస్తుంటే.. ఈ చిత్రం నిజ జీవిత సంఘటనల ఆధారంగా, సమాజంలోని మూఢనమ్మకాలు మరియు అంధ విశ్వాసాల నేపథ్యంలో రూపొందింది. సాధారణ హారర్ సినిమాలకు భిన్నంగా, కేవలం భయపెట్టడమే కాకుండా ఒక మార్మిక ప్రపంచాన్ని ఈ టీజర్‌లో ఆవిష్కరించారు. చీకటి, నిశ్శబ్దం, మర్మమైన శక్తుల కలయికతో దర్శకుడు కరుణ కుమార్ వెన్నులో వణుకు పుట్టించే విజువల్స్‌ను వెండితెరపైకి తీసుకొస్తున్నారు. ప్రధాన పాత్రలో నవీన్ చంద్ర నటన, దివ్య పి÷-లళై, దివి, రాజా రవీంద్రల గూఢమైన పాత్రలు సినిమాపై మరింత ఆసక్తిని కలిగిస్తున్నాయి. అజయ్ అరసాడ అందించిన నేపథ్య సంగీతం టీజర్‌కు ప్రధాన బలమని చెప్పవచ్చు. నాగేష్ బానెల్ సినిమాటోగ్రఫీ, మార్తాండ్ కె. వెంకటేష్ ఎడిటింగ్ ఈ చిత్రానికి సాంకేతిక హంగులను జోడించాయి. సైకలాజికల్ డెప్త్ మరియు సోషల్ రిలవెన్స్ ఉన్న ఈ 'హనీ' చిత్రం ఫిబ్రవరి 6న థియేటర్లలో ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది.


# షాహిద్, తృప్తి దిమ్రిల ఓ రోమియో

బాలీవుడ్ వెండితెరపై మరో క్రేజీ కాంబినేషన్ సందడి చేయబోతోంది. స్టార్ హీరో షాహిద్ కపూర్, సెన్సేషనల్ బ్యూటీ తృప్తి దిమ్రి జంటగా నటిస్తున్న భారీ యాక్షన్ రొమాంటిక్ డ్రామా 'ఓ రోమియో'. ఈ చిత్రం వాలెంటైన్స్ డే కానుకగా ఫిబ్రవరి 13న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. గతంలో 'కమినే', 'హైదర్', 'రంగూన్' వంటి క్లాసిక్ చిత్రాలను అందించిన టాలెంటెడ్ డైరెక్టర్ విశాల్ భరద్వాజ్ నాలుగోసారి షాహిద్ కపూర్‌తో జతకడుతుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ప్రముఖ నిర్మాత సాజిద్ నడియాద్వాలా ఈ సినిమాను నిర్మిస్తున్నాడు. సినిమా విడుదల తేదీ దగ్గరపడటంతో మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. తాజాగా విడుదలైన ఈ సినిమా ట్రైలర్ సినీ ప్రియులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ముంబై అండర్ వరల్డ్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే పవర్‌ఫుల్ క్రైమ్ అండ్ లవ్ స్టోరీగా ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ చూస్తే అర్థమవుతోంది. ముఖ్యంగా షాహిద్ కపూర్ మునుపెన్నడూ లేని విధంగా అత్యంత భయంకరమైన 'వైల్డ్' లుక్‌లో కనిపిస్తూ షాక్ ఇచ్చారు. ఒళ్లంతా టాటూలు, రక్తపు మరకలతో ఉన్న ఆయన లుక్ ప్రస్తుతం వైరల్‌గా మారింది. ఈ చిత్రంలో తృప్తి దిమ్రితో పాటు నానా పటేకర్, అవినాష్ తివారీ, విక్రాంత్ మస్సే, దిశా పటానీ వంటి హేమాహేమీలు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. మిల్కీ బ్యూటీ తమన్నా భాటియా ఒక ప్రత్యేక పాత్రలో మెరవనుండటం సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది




# డెకాయిట్‌లో ముగిసిన మృణాల్ యాత్ర

టాలీవుడ్‌లో కంటెంట్‌కు ప్రాధాన్యం ఇచ్చే హీరోగా మంచి గుర్తింపు తెచ్చుకున్న అడివి శేష్ ప్రస్తుతం తన కెరీర్‌లో మరో కీలక దశలో ఉన్నాడు. వరుసగా విభిన్న కథలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటూ వస్తున్న శేష్, ఇప్పుడు భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న తన తాజా చిత్రం 'డెకాయిట్' తో మరోసారి బజ్ క్రియేట్ చేస్తున్నాడు.ఈ సినిమాకు సంబంధించిన తాజా అప్‌డేట్ అభిమానుల్లో మరింత ఆసక్తిని రేపుతోంది. ఈ చిత్రంలో కథానాయికగా నటిస్తున్న మృణాల్ ఠాకూర్ తనకు సంబంధించిన షూటింగ్‌ను పూర్తిగా ముగించుకుంది. ఈ విషయాన్ని చిత్రబృందం అధికారికంగా ప్రకటిస్తూ, సెట్స్‌లో తీసిన కొన్ని ప్రత్యేక ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. టీమ్ మొత్తం కలిసి ఉన్న ఈ ఫోటోలు ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నాయి. అడివి శేష్, మృణాల్ ఠాకూర్ కాంబినేషన్ ఇప్పటికే ప్రేక్షకుల్లో మంచి క్యూరియాసిటీని క్రియేట్ చేసింది. ఇద్దరూ నటనలో మంచి అనుభవం ఉన్నవాళ్లే కావడంతో, ఈ సినిమాలో భావోద్వేగ సన్నివేశాలు బలంగా ఉండబోతున్నాయనే టాక్ వినిపిస్తోంది. ఇటీవలే ఈ హై వోల్టేజ్ డ్రామాకు సంబంధించిన కీలక షెడ్యూల్‌ను పూర్తి చేసినట్లు సమాచారం. మృణాల్ షూటింగ్ ముగియడంతో, ఇకపై సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మరింత వేగంగా సాగనున్నాయి.'సీతారామం' సినిమాతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరైన మృణాల్ ఠాకూర్, ఈ చిత్రంలో ఎలాంటి పాత్రలో కనిపించబోతుందన్నది ఆసక్తికరంగా మారింది. ఆమె పాత్ర కథలో కీలక మలుపులు తిప్పేలా ఉంటుందని చిత్ర వర్గాలు సూచిస్తున్నాయి. ఇదిలా ఉంటే, 'డెకాయిట్' రిలీజ్ డేట్‌పై కూడా మేకర్స్ స్పష్టత ఇచ్చారు. ఈ సినిమాను ఈ ఏడాది మార్చి 19న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయాలని నిర్ణయించారు. ఉగాది పండుగ సందర్భంగా థియేటర్లలోకి రానున్న ఈ చిత్రం, తెలుగు మరియు హిందీ భాషల్లో ఒకేసారి విడుదల కానుంది. పండుగ సీజన్ కావడంతో బాక్సాఫీస్ వద్ద భారీ ఓపెనింగ్స్ సాధిస్తుందనే అంచనాలు ఉన్నాయి. అడివి శేష్ ఎప్పటిలాగే ఈసారి కూడా కొత్త తరహా కథను ఎంచుకున్నాడు. 'డెకాయిట్' ఒక రొమాంటిక్ యాక్షన్ డ్రామాగా తెరకెక్కుతోంది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు మంచి స్పందన రావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. శేష్ లుక్, ప్రెజెంటేషన్ అన్నీ కొత్తగా ఉండటంతో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకంగా నిలుస్తోంది.ఈ చిత్రానికి షానీల్ డియో దర్శకత్వం వహిస్తుండగా, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నారు. అనురాగ్ కశ్యప్, కమలక్ష్మి భాస్కర్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించడం సినిమాకు అదనపు బలాన్ని ఇస్తోంది.




# సోషల్ మీడియా విమర్శలకు దూరం

## దురంధర్ మూవీపై సారా అర్జున్

ఇటీవల సంచలనం సృష్టించిన చిత్రం 'ధురంధర్' విజయం ఎంతటి హాట్ టాపిక్‌గా మారిందో.. ఇందులో ప్రధాన పాత్రలో నటించిన నటీనటుల మధ్య వయసు వ్యత్యాసం కూడా అంతే వైరల్ అయ్యింది. రణ్‌వీర్ సింగ్ , సారా అర్జున్ మధ్య 20 ఏళ్ల వయసు తేడా ఉండడంతో ఈ సినిమా టీజర్ వచ్చినప్పటినుంచే విమర్శలు మొదలయ్యాయి. తాజాగా దీనిపై సారా అర్జున్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. తాను ఇలాంటి విషయాలు పట్టించుకోను అని అన్నారు. ఇవన్నీ సోషల్ మీడియాలో వచ్చిన విమర్శలే కదా.. నేను సామాజిక మాధ్యమాల్లో పెద్దగా యాక్టివ్‌గా ఉండను. అందుకే అవి నా వరకు రాలేదు. అయినా.. ఒక విషయంపై ఎవరి అభిప్రాయాలు వారికి ఉంటాయి. 'మనం ప్రశాంతంగా ఉందాం.. పక్కవారిని ప్రశాంతంగా ఉండనిద్దాం' అనే సిద్దాంతాన్ని నేను నమ్ముతాను. పాటిస్తాను. నాకు 'ధురంధర్' కథ నచ్చింది. ఆ కథకు నేను న్యాయం చేస్తానని అనిపించింది. అందుకే ఓకే చేశా. బహుశా దీనిగురించి టీజర్ వచ్చినప్పుడే మాట్లాడుకున్నారు. నేను ఆ సమయంలో అసలు ఫోన్ చూడలేదు' అని చెప్పారు. 'నేను చదువుకున్న బోర్డింగ్ స్కూల్‌లో మాకు ఫోన్ లేదు. బయటకు వచ్చిన దగ్గర నుంచి వరుస సినిమాలతో బిజీగా ఉన్నా. అందుకే సోషల్ మీడియా అలవాటు కాలేదు. ఏదైనా పోస్ట్ చేయాలనుకున్నప్పుడు చేస్తానంతే. వినోదం కోసం ఇతర మార్గాలు ఎంచుకుంటా. విరామ సమయంలో ట్రిప్‌లకు వెళ్తుంటా. నేను ఒకేచోట ఎక్కువ రోజులు ఉండలేను' అని సారా అర్జున్ చెప్పారు. ఆదిత్య ధర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ధురంధర్' గతేడాది డిసెంబర్ 5న విడుదలై సంచలన విజయాన్ని సొంతం చేసుకుంది. ఇప్పటికీ థియేటర్‌లలో సందడి చేస్తోంది. ఇప్పటి వరకూ ప్రపంచవ్యాప్తంగా రూ.1,283 కోట్లు వసూలు చేసింది.

# మంగళగిరి ప్రాంతంలో గంజాయి ముఠా పట్టివేత

**- 15 మందిని అరెస్ట్ చేసినట్లు ఎస్పీ వెల్లడి**

**గుంటూరు,జనవరి21( వెలుతురు):**
మంగళగిరి గ్రామీణ పరిధిలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న గ్యాంగ్‌ను మంగళగిరి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు గుంటూరు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం మీడియాకు వివరాలు వెల్లడించారు. మంగళగిరి పట్టణ పరిధిలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయన్న రాబడిన సమాచారం మేరకు ప్రత్యేక దాడులు నిర్వహించామని, ఈ దాడుల్లో మొత్తం 15 మందిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో 7గురు గంజాయి విక్రయదారులు, మిగిలిన 8 మంది గంజాయి వినియోగదారులుగా గుర్తించినట్లు చెప్పారు. నిందితుల వద్ద నుంచి మొత్తం 4.2 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అరెస్ట్ అయిన వారిలో విజయవాడ, దుగ్గిరాల, మంగళగిరి, కాజా, తదితర ప్రాంతాలకు చెందిన వారు ఉన్నారని ఎస్పీ వెల్లడించారు. గంజాయిని విక్రయించడమే కాకుండా వినియోగించడమూ నేరమేనని ఎస్పీ వకుల్ జిందాల్ స్పష్టం చేశారు. గంజాయి కేసుల్లో ప్రతి ఒక్కరిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, తప్పనిసరిగా జైలు శిక్ష అనుభవించాల్సి ఉంటుందని హెచ్చరించారు. గత నాలుగు నెలల కాలంలోనే 220కు పైగా గంజాయి కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. గంజాయి మత్తు వల్ల యువత భవిష్యత్తు నాశనమవుతుందని పేర్కొంటూ, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గంజాయి విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ సూచించారు. ఎస్పీ తో పాటు మంగళగిరి గ్రామీణ సీఐ ఏవీ బ్రహ్మం, గ్రామీణ ఎసచవతీతీచ చిరుమామిళ్ల వెంకట్ పాల్గొన్నారు.

# బేగంపేట ఫ్లై ఓవర్‌పై కారు బోల్తా

**- నలుగురికి గాయాలు.. డ్రైవర్ పరార్**



**హైదరాబాద్,జనవరి21( వెలుతురు):**
హైదరాబాద్‌లోని బేగంపేట ఫ్లైఓవర్ పై కారు బోల్తా పడింది. మితిమీరిన వేగంతో వచ్చిన ఓ కారు అదుపుతప్పి రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టి బోల్తాపడింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలయ్యాయి. కారును నడిపిన డ్రైవర్ అక్కడి నుంచి పరారయ్యాడు. ప్రమాదం గురించి సమాచారం అందుకున్న ట్రాఫిక్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. రోడ్డుకు అడ్డంగా కారు బోల్తా పడటంతో భారీగా ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. కారును పక్కకు తీసి, ట్రాఫిక్‌ను పోలీసులు క్లియర్ చేశారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# కాలం కలసి వస్తే అన్నే సిఎం

**- డికే శివకుమార్ తమ్ముడు సురేశ్ వ్యాఖ్య**



**బెంగళూరు,జనవరి21( వెలుతురు):**
అధికారం శాశ్వతం కాదు, అంతకుమించి ఓపిక కూడా శాశ్వతమని చెప్పలేమని తలరాత రాసి ఉంటే మా అన్న డీకే శివకుమార్ సీఎం అవుతాడని మాజీ ఎంపీ డీకే సురేశ్ అన్నారు. సదాశివనగర్‌లోని నివాసం వద్ద ఆయన మీడియాతో మాట్లాడారు. సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని అగ్రనేత రాహుల్‌గాంధీ సూచించారన్నారు. ఎమ్మెల్యేలను దృష్టిలో ఉంచుకుని వేచిచూస్తున్నామన్నారు. రాజకీయాలే కాదు ఏ రంగంలోనైనా ఉన్నతస్థానం అంత సులువుగా దక్కదు. ముఖ్యమంత్రి పదవి మా అన్నకు అంత సులువుగా లభించనుందని చెప్పలేం. ఎన్నో ఏళ్లుగా రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. మా లక్ష్యం 2028 ఎన్నికలు అన్నారు. పార్టీ, ఎమ్మెల్యేలు, కార్యకర్తలను దృష్టిలో ఉంచుకుని ఓపికగా ఉన్నామన్నారు. పార్టీ అధ్యక్షుడిగా కొనసాగుతున్నందున క్రమశిక్షణ కాపాడాల్సిన అవసరం ఉందన్నారు. కేంద్రప్రభుత్వం ఉపాధి పథకంలో మార్పుల ద్వారా రైతు కూలీలకు అన్యాయం జరుగుతోందన్నారు. కేంద్రమంత్రి కుమారస్వామి రాష్ట్ర రాజకీయాలకు తిరిగి వస్తే స్వాగతమన్నారు. మేము జాతీయ రాజకీయాల్లోకి వెళ్లమని సూచించినవారం కాదని, అలా అని రాష్ట్ర రాజకీయాలకు రావాలని కోరమన్నారు. వారి పార్టీకి ఆయనే అధిపతి అని, ఎలాంటి నిర్ణయమైనా తీసుకుంటారన్నారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలకు ఇంకా రెండున్నరేళ్ల గడువు ఉందన్నారు. శాసనసభ సమావేశాలు ముగిశాక అధిష్ఠానం ఢిల్లీకి పిలించే అవకాశం ఉందన్నారు. అవకాశం ఎప్పుడు, ఎలా వస్తుందో చెప్పలేమంటూ సమావేశాన్ని ముగించారు.

# బోటి తండాలో విషాదం

**- అనారోగ్యంతో సర్పంచ్ కన్నుమూత**



**ఖమ్మం,జనవరి21( వెలుతురు):**
ఖమ్మం జిల్లా సింగరేణి (కారేపల్లి) మండల పరిధిలోని బోటితండా గ్రామ సర్పంచ్ భూక్య తులసీరామ్(45) కన్నుమూశారు. అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఆయన బుధవారం తెల్లవారుజామున తుది శ్వాస విడిచారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికలలో తులసీరామ్ బోటితండా సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన మరుసటి రోజే తులసీరామ్ అనారోగ్యానికి గురయ్యారు. దీంతో ఆయన్ను ఖమ్మం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతున్న సమయంలోనే తులసీరామ్ పరిస్థితి మరింత క్షీణించింది. దీంతో అక్కడి వైద్యుల సలహాతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. హైదరాబాద్‌లోని ఆస్పత్రిలోనే చికిత్స పొందుతూ తులసీరామ్ కన్నుమూశారు. తులసీరామ్‌కు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. సర్పంచ్ తులసీరామ్ మృతితో బోటితండాలో విషాద ఛాయలు అలుముకున్నాయి. తులసీరామ్ మృతి పట్ల మండలంలోని ఇతర సర్పంచ్‌లు, వివిధ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు.

# ఉమ్మడి జిల్లాలో మున్సిపల్ జోరు

**- మూడు పార్టీల్లోనూ పెరిగిన ఆశావహులు**
**- సమాచర సేకరణతో వడపోతలో పార్టీలు**




**నిజామాబాద్,జనవరి21( వెలుతురు):**
ఉమ్మడిజిల్లాలో మున్సిపల్ ఎన్నికల రాజకీయాలు వేడెక్కాయి. గెలుపే లక్ష్యంగా ప్రధాన పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. నిజామాబాద్ కార్పోరేషన్‌తో పాటు బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లో పట్టుకు ప్రయత్నాలు మొదలయ్యాయి. మూడు ప్రధాన పార్టీలు ఎవరికి వారు కసరత్తు మొదలు పెట్టారు. అయితే అన్ని పార్టీల్లోనూ ఆశావహులు ఎక్కువగానే ఉన్నారు. ఎవరికి వారు తమ ప్రయత్నాల్లో ఉన్నారు. అధఙకార కాంగ్రెస్ పార్టీలో పోటీ పెరగింది. మున్సిపల్ ఎన్నికలకు ఇన్‌ఛార్జ్‌గా మంత్రి ఉత్తమ్ నియామకం కావడంతో ఇప్పుడు నేతలంతా ఆయనను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నారు. ఈ మేరకు కొందరు నేతలు హైదరాబాద్‌కు కూడా క్యూ కట్టారని సమాచారం. అభ్యర్థుల ఎంపికలో జాగ్రత్తలు తీసుకుంటే విజయం సాధించవచ్చన్న అంచనాతో ముఖ్య నేతలు కసరత్తు చేస్తున్నారు. టికెట్ల కోసం ఆశావహులు పెద్ద సంఖ్యలో దరఖాస్తులు చేసుకోవడంతో రాజకీయ వాతావరణం మరింత వేడెక్కింది. నగర పాలక సంస్థ పరిధిలో 600లకు పైగా దరఖాస్తులు రాగా, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల నుంచి 400లకు పైగా అందాయి. ప్రతి డివిజన్, వార్డు నుంచి ముగ్గురు పేర్లను బీజేపీ హైకమాండ్‌కు పంపడానికి సర్వే చేపట్టారు. గెలిచే సీట్లను అంచనా వేస్తూ మజ్లిస్ అభ్యర్థులను రెడీ చేస్తున్నది. బీఆర్ఎస్ పట్టణ మీటింగ్‌లతో కేడర్‌లో కదలిక తేవడానికి ప్రయత్నిస్తున్నది. మాజీ మంత్రి వేముల ప్రశాంత రెడ్డి ప్రధానంగా పార్టీ కేడర్‌ను ఉత్సాహ పరుస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఒకటి రెండు రోజుల్లో విడుదలయ్యే సూచనల నేపథ్యంలో, జిల్లా కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు ఆశావహులు భారీగా దరఖాస్తులు సమర్పించారు. నగరంలోని 60 డివిజన్లు, బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లోని 86 వార్డుల్లో ప్రతి వార్డుకు పదికి మించి దరఖాస్తులు వచ్చాయి. ప్రతి డివిజన్, వార్డు నుంచి ముగ్గురు అభ్యర్థుల పేర్లను హైకమాండ్‌కు పంపనున్నారు. పార్లమెంట్ సెగ్మెంట్ ఇన్‌చార్జి మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తో చర్చించేందుకు జిల్లా కాంగ్రెస్ నేతలు హైదరాబాద్‌కు వెళ్లనున్నారు. నగర పాలక సంస్థపై దృష్టి సారించిన బీజేపీ ఆశావహుల నుంచి 500లకు పైగా అప్లికేషన్లు స్వీకరించింది. ఇన్‌చార్జిలుగా వచ్చిన ప్రభాకర్, కాంతారావు పక్రియను పర్యవేక్షించారు. ప్రతి డివిజన్‌కు ముగ్గురు అభ్యర్థులను సర్వే ద్వారా ఎంపిక చేసి స్టేట్ కమిటీకి పంపాలని నిర్ణయించారు. ఈ క్రమంలో ఏర్పాటు చేసిన కోర్ కమిటీలో ఎంపీ అర్వింద్, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు దినేశ్?ఉన్నారు. బోధన్, ఆర్మూర్, భీంగల్ మున్సిపాలిటీల్లోనూ ఇదే విధానాన్ని అమలు చేయనున్నారు. గత ఎన్నికల్లో నగర పాలక సంస్థలోని 60 డివిజన్లలో 16 డివిజన్లు గెలిచిన మజ్లిస్ ఈసారి 20 డివిజన్లలో విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. అభ్యర్థుల ఎంపిక పక్రియ పూర్తి చేసి అధిష్టాన ఆమోదానికి పంపింది. బోధన్ మున్సిపాలిటీలోని 38 వార్డుల్లో 16 స్థానాలను టార్గెట్‌గా పెట్టుకున్న మజ్లిస్, ఆర్మూర్, భీంగల్‌లో అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. పోటీ చేయని చోట్ల కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాలనే ఆలోచనలో ఉంది. మున్సిపల్ ఎన్నికలపై ఆసక్తి తగ్గిన కేడర్‌ను చైతన్యపర్చేందుకు బీఆర్ఎస్ నేతలు సమావేశాలు నిర్వహిస్తున్నారు. సోమవారం బోధన్‌లో, మంగళవారం నగరంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కేడర్‌లో కదలిక తీసుకురావడానికి ప్రయత్నించారు. బిజెపి ఎంపి ధర్మపురి అర్వింద్, ఇతర బిజెపి ఎమ్మెల్యేలు కూడా క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ చేపట్టారు. గెలుపు గుర్రాలను అన్వేషిస్తున్నారు. మొత్తంగా మూడు పార్టీలు పోటాపోటీగా కసరత్తు చేస్తున్నాయి.

# మావోయిస్టు అడ్డాలో పోలీసుల పాగా

**- కర్రెగుట్టలో వెలిసిన సిఆర్‌పిఎఫ్ క్యాంప్**

**ములుగు,జనవరి21( వెలుతురు):**
దశాబ్దాలుగా మావోయిస్టులకు సురక్షిత ప్రాంతంగా, వారి ఆయుధ కర్మాగారాలకు , ముఖ్య నాయకులకు షెల్టర్ జోన్‌గా ఉన్న ములుగు జిల్లా వెంకటాపురం మండలంలోని కర్రెగుట్ట అటవీ ప్రాంతం ఇప్పుడు పోలీసుల అధీనంలోకి వచ్చింది. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న మావోయిస్టు రహిత భారత్ లక్ష్యంలో భాగంగా, వెంకటాపురం మండలం పామునూరు గ్రామ పరిధిలోని కర్రెగుట్టలపై నూతనంగా ఎఫ్.ఓ.బి బేస్ క్యాంప్‌ను అధికారులు ప్రారంభించారు. సి.ఆర్.పి.ఎఫ్ 39వ బెటాలియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ బేస్ క్యాంప్‌ను సి.ఆర్.పి.ఎఫ్ ఐజీ త్రివిక్రమ్ అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇది దేశ భద్రతా చరిత్రలో ఒక గొప్ప రోజని అభివర్ణించారు. తెలంగాణ ప్రభుత్వ చొరవతో, మురుమూరు బేస్ క్యాంప్ ఏర్పాటు చేసిన కేవలం రెండు నెలల వ్యవధిలోనే దుర్భేద్యమైన కర్రెగుట్టలపై పట్టు సాధించి ఈ రెండో క్యాంప్‌ను ఏర్పాటు చేయడం విశేషమని ఆయన కొనియాడారు. ఈ బేస్ క్యాంప్ ఏర్పాటు వెనుక అధికారుల , ఇంజనీర్ల అలుపెరగని కృషి దాగి ఉంది. వాజేడు మండలం మొరుమూరు బేస్ క్యాంప్ నుండి కర్రెగుట్టల వరకు సుమారు




8.3 కిలోమీటర్ల మేర దట్టమైన అటవీ ప్రాంతంలో రహదారిని నిర్మించారు. భారీ యంత్రాలు, క్రైన్‌ల సహాయంతో గుట్టలపై విశాలవంతమైన రహదారిని నిర్మించడానికి అధికారులు సుమారు 50 రోజుల పాటు అహోరాత్రులు శ్రమించారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి కావడంతో ఇప్పుడు బలగాల రాకపోకలు సులభతరం కావడమే కాకుండా, మావోయిస్టుల కదలికలకు అడ్డుకట్ట పడింది. బేస్ క్యాంప్ ప్రారంభం అనంతరం ఐజీ విక్రమ్ పామునూరు గ్రామస్తులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రానున్న రోజుల్లో జెల్లా, డోలి, తడపాల మీదుగా మరిన్ని రహదారులు నిర్మించి బేస్ క్యాంప్‌లను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. మావోయిస్టుల ముఖ్య క్యాడర్ ఇప్పటికే లొంగిపోయారని, ప్రస్తుతం కొన్ని చిన్న పార్టీలు మాత్రమే మిగిలి ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. వారు కూడా తెలంగాణ పోలీసులు పిలుపునిచ్చిన 'పోరు కన్నా ఊరు మిన్న' కార్యక్రమం ద్వారా లొంగిపోయి, ప్రభుత్వం కల్పిస్తున్న పునరావాసాన్ని అందిపుచ్చుకుని జనజీవన స్రవంతిలో కలవాలని ఆయన పిలుపునిచ్చారు. కర్రెగుట్టల నుంచి పలు గ్రామాల దిశగా రహదారి పనులు చకచకా సాగుతుండటంతో స్థానిక గిరిజన గ్రామాల్లో హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. రవాణా సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ పథకాలు నేరుగా తమ దరికి చేరుతాయని గ్రామస్తులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పోలీసుల రాకతో భద్రతా భావం పెరిగిందని, కర్రెగుట్టలు ఇకపై మావోయిస్టుల స్థావరాలుగా కాకుండా అభివృద్ధికి కేంద్రాలుగా మారుతాయని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు.

# ఒకేరోజు ముగ్గురు రైతుల ఆత్మహత్య

**- తెలంగాణ దుర్భర పరిస్థితులకు నిదర్శనం**
**- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ బిఆర్ఎస్ నేత కెటిఆర్**
**- రైతులకు 25 లక్షల చొప్పన ఎక్స్‌గ్రేషియా డిమాండ్**



**హైదరాబాద్,జనవరి21( వెలుతురు):**
తెలంగాణలో ఒకే రోజు ముగ్గురు అన్నదాతలు ఆత్మహత్య చేసుకోవడం అత్యంత ఆందోళనకరమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సమైక్యరాష్ట్రంనాటి సంక్షోభ పరిస్థితులు తెలంగాణవ్యాప్తంగా నెలకొని ఉన్నాయనడానికి వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన ఈ ఘటనలే నిదర్శనమని అన్నారు. ఆదిలాబాద్, మెదక్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ముగ్గురు రైతుల నిండు ప్రాణాలను పొట్టన పెట్టుకున్న పాపం ముమ్మాటికీ ఈ చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదే అని మండిపడ్డారు. భూపాలపల్లిలో కోడెల సదానందం, మెదక్ లో దేవ్ సోత్ సర్వేశ్, ఆదిలాబాద్ లో జాదవ్ అంకుష్ కుటుంబాలకు ప్రభుత్వం వెంటనే 25 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ముగ్గురు రైతుల ఆత్మహత్యలకు అప్పులే ప్రధాన కారణం కావడం, రేవంత్ సర్కారు మోసాలను, అబద్ధపు హామీల పేరిట చేసిన తీరని ద్రోహాన్ని అడుగడుగునా ఎత్తిచూపుతోందని అన్నారు. రుణమాఫీ పేరిట చేసిన నయవంచనకు తోడు, పెట్టుబడి సాయానికి పాతరేయడం, చివరికి యూరియాను కూడా ఎగ్గొట్టి దిగుబడిని దెబ్బతీయడంతో కాంగ్రెస్ పాలనలో తెలంగాణ అన్నదాత పరిస్థితి అనాథలా మారిందని అన్నారు. కేవలం రెండేళ్ల కాలంలోనే దాదాపు 900 మంది రైతులు గుండెపగిలి బలవన్మరణాలకు పాల్పడినా ఈ సన్నాసి సర్కారుకు ఇప్పటికీ సోయి రాలేదని కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్లు ధైర్యంగా బతికిన రైతు కుటుంబాల్లో ఇవాళ మోగుతున్న ఈ మరణమృదంగానికి రేవంత్ సర్కారు భారీ మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. అన్నదాతలారా.. దయచేసి ధైర్యం కోల్పోకండి. మరో మూడేళ్లు ఓపిక పట్టండని సూచించారు. ఈ వ్యవసాయ వ్యతిరేక కాంగ్రెస్ పార్టీని, రైతు ద్రోహి రేవంత్ ను గద్దెదించుదామని.. మన తెలంగాణలో వ్యవసాయరంగానికి మళ్లీ మంచిరోజులు తెచ్చుకుందామని అన్నారు. వివరాల్లోకి వెళితే.. అప్పుల బాధతో ముగ్గురు రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విషాద ఘటనలు జయశంకర్ భూపాలపల్లి, మెదక్, ఆదిలాబాద్ జిల్లాల్లో చోటుచేసుకున్నాయి. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భూపాలపల్లి జిల్లా కాటారం గ్రామానికి చెందిన కోడెల సదానందం (42) పోతులవాయి శివారులో తనకున్న 4 ఎకరాల్లో పత్తి పంట సాగుచేశాడు. పెట్టుబడుల కోసం తెచ్చిన రూ.2 లక్షలకుపైగా అప్పు అలాగే ఉండిపోయింది. అప్పులు తీర్చేమార్గం లేక తీవ్ర మనోవేదనకు గురవుతున్నాడు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి ఇం ట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మంగళవారం స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. మృతుడికి భార్య రమ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్టు కాటారం ఎస్సై శ్రీనివాస్ తెలిపారు. మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం బతుకమ్మతండాకు చెందిన రైతు దేవ్‌సోత్ సర్వేశ్ (57) తనకున్న ఎకరం ఐదు గుంటల పొలంలో బోరు వేశాడు. ఇల్లు కట్టి, ఇద్దరు కుమారుల పెండ్లి చేయడానికి రూ.8 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పులు ఎక్కువయ్యే సరికి వాటిని ఎలా తీర్చాలో తెలియక మానసికంగా కుంగిపోయాడు. ఈ క్రమంలో ఈనెల 11న పెద్దకొడుకు అనిల్‌కు ఫోన్‌చేసి గడ్డిమందు తాగినట్టు చెప్పాడు. వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ దవాఖానకు, అక్కడ నుంచి హైదరాబాద్‌లోని గాం ధీ దవాఖానలో చేర్పించారు. చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఆదిలాబాద్ జిల్లా బేల మండలం పి ట్గావ్ గ్రామానికి చెందిన రైతు జాదవ్ అంకుష్ (33) తనకున్న మూడెకరాల్లో పత్తి, కంది సాగు చేశాడు. ఇందుకోసం అప్పులు తీసుకున్నాడు. అప్పులు ఎలా తీర్చాలో తెలియక మానసిక వేదనకు గు రైన అంకుష్ ఈనెల 18న పురుగుల మందు తాగాడు. కుటుంబ సభ్యులు ఆదిలాబాద్‌లోని రిమ్స్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతుండగా పరిస్థితి విషమించి మంగళవారం మధ్యాహ్నం మృతి చెందాడు.



Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com